సంచలన వార్తా పత్రిక

లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Fallow

www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

బుధవారం • 3 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 158 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



అత్యాచారం చేసి నగ్నంగా వదిలేశాడు

అసలే మూగది.. అందులోనూ గిరిజన మైనర్ బాలిక

దువ్వాడ సెజ్‌లో దురాగతం

- వివస్త్రని చేసి ఆమె దుస్తుల్ని దూరంగా విసిరేశాడు
- విశాఖలో నిర్భయ కేసు మించిన ఘటన
- దువ్వాడ సెజ్‌లో బదిర బాలికపై కాంట్రాక్ట్ డ్రైవర్ అత్యాచారం
- రూ.లక్ష చేతిలో పెట్టి నోరు మూయించారు
- పాతిక వేలు తీసుకుని సెక్యూరిటీ అధికారులు పండగ చేసుకున్నారు
- పోలీసుల అదుపులో నిందితుడు

ఆమె ఒక గిరిజన బాలిక. వయసు 17 సంవత్సరాలు. మాటలు రాని మూగపిల్ల. పొట్టగడవక కూలి పని కోసం అరకు నుంచి విశాఖ వచ్చింది. దువ్వాడ వీఎస్ఈజెడ్‌లో గార్డినింగ్ పనికి కాంట్రాక్టర్ దగ్గర పని కుదిరింది. అంతే నగరంలో కిరాతక కామాందుడికి బలైంది. నిర్భయ ఉదంతానికి మించిన తీరు లో ఈ ఘటన విశాఖలో చోటుచేసుకుంది. పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపులు కొనసాగుతున్నట్లు మరోసారి రుజువైంది.

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం క్రైం

మానమా? ప్రాణమా? అని ప్రశ్నిస్తే ఏ మహిళ అయినా మానమే ముఖ్యమంటుంది. అంత విలువైన మానానికి ఖరీదు కట్టారు కొందరు. ప్రబుద్దులు. అత్యాచారానికి గురైన మైనర్ బాలిక శీలాన్ని బేరం పెట్టి, అందులో నుంచి కొట్టేసిన కమిషనుతో మందు పార్టీ చేసుకున్నారు. కొద్ది రోజుల క్రితం సంచలనం సృష్టించిన డీఎస్పీ దాసరి రవిబాబు కేసు మిగతా 2లో ▶

ఎస్టీల్లో చేర్చాలని...



మత్స్యకార ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని కోరుతూ మంగళవారం చేపట్టిన 7వ రోజు రిలేనిరహార దీక్షకు వైసీపీ నేతలు మద్దతు తెలుపుతున్న దృశ్యం.. - న్యూస్ లీడర్ / విశాఖపట్నం

బ్రిటన్‌లో అగ్ని ప్రమాదం

బూడిదైన 1400 కార్లు



లండన్: బ్రిటన్‌లోని లివర్‌పూల్ నగరంలో బహుళ అంతస్తుల పార్కింగ్ భవంతిలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. చిన్నగా మొదలైన మంటలు తీవ్ర రూపం దాల్చడంలో అక్కడ నిలిపిన 1400 పైగా కార్లు బూడిదయ్యాయి. ప్రమాద స్థలికి పక్కనే ఉన్న లివర్‌పూల్ ఎకో ఎరినాలో అంతర్జాతీయ మిగతా 2లో ▶

దర్గాగా కబ్జా

ఆక్రమిత భూమిలో అక్రమ నిర్మాణం

హౌసింగ్ ఫర్ ఆల్ ముసుగులో దందా • లోకాయుక్తకు ఫిర్యాదు

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం


దీపముండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలన్న సామెతను కొంతమంది టిడిపి నాయకులు గాజువాకలో అక్షరాల అమలు చేస్తున్నారు. అధికారముండగానే అందినంత ప్రభుత్వ భూమిని కబ్జా చేయడంతో పాటు నాలుగు అక్రమ అంతస్థులు నిర్మించుకోవాలని చూస్తున్నారు. జివిఎంసి 61వ వార్డులో టిడిపి వార్డు అధ్యక్షుడే కబ్జాకు తెరలేపిన వైనం పార్టీ శ్రేణులను సయితం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వార్డు అధ్యక్షుని కబ్జా బాగోతాన్ని పార్టీ రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని వీరు నిర్ణయించారు. కాంగ్రెస్‌పార్టీ హాయాం 2013 లోనే కబ్జాకు తెరలేపినా సామాజిక కార్యకర్తలు అప్పటి ప్రభుత్వాధికారుల సహకారంతో అడ్డుకొన్నారు. కబ్జాకు ఇప్పుడు అధికారంలోఉన్న వారు సయితం చేయూతనందించడంతో తిరిగి అక్రమ నిర్మాణాన్ని తెరమీదకు తెచ్చారు. కబ్జాలను బహిరంగంగా ప్రోత్సహించడం పార్టీకి చేటు చేస్తుందని తెలిసినా కాసుల కక్కుర్తిలో కొంతమంది కబ్జాకు కొమ్ముకాయడం మిగతా 2లో ▶



సమర్థంగా పనిచేస్తే పురస్కారాలు

‘జన్మభూమి-మావూరు’లో సేవాభావంతో పాల్గొనాలి

ఐదో విడత నిర్వహణపై టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు



న్యూస్‌లీడర్ @ అమరావతి

“ఇదొక పవిత్ర యజ్ఞం, ప్రజాసేవా కార్యక్రమం.ఒకరికొకరు పోటీబడి మంచిని ప్రోత్సహించాలి.మానవతా కోణంలో పనిచేయాలి. మూడున్నరేళ్లలో అనేక సమస్యలు పరిష్కరించాం,చరిత్ర సృష్టించాం.అన్ని రంగాలలో ‘ప్రజలే ముందు(పీపుల్స్ ఫస్ట్)’ అనేది ఆచరించి చూపుతున్నాం.అందులోభాగంగానే జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని 4విడతలుగా నిర్వహించాం. ఐదో విడత జన్మభూమి-మావూరును కూడా ఇదే స్ఫూర్తితో విజయవంతం చేయాలి” అని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం తన నివాసం నుంచి 5వ విడత జన్మభూమి నిర్వహణపై అధికారులు, ప్రజాప్రతినిధులతో మిగతా 2లో ▶

1న పుట్టిన ఆడపిల్లకి ఉచిత విద్య!

బెంగళూరు: ఆడపిల్లలకు చదువు ఎంత ముఖ్యమో తెలియజేసేందుకు బీబీఎంపీ (బృహత్ బెంగళూరు మహానగర పాలిక) ఓ కొత్త ప్రతిపాదనను ప్రవేశపెట్టింది. నగరంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో డిసెంబర్ 31న అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత 5 నిమిషాలకు (జనవరి 1న తెల్లవారుజామున 00:05)పుట్టిన ప్రతి ఆడపిల్లకు డిగ్రీ వరకూ ఉచితంగా మిగతా 2లో ▶

జూన్ 2 నాటికి ఉమ్మడి హైకోర్టు విభజన

హైదరాబాద్: జూన్ 2వతేదీ నాటికి ఉమ్మడి హైకోర్టు విభజన జరగనుంది. అలాగే రాబోయే 6 నెలల్లో హైకోర్టు విభజన ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం హైకోర్టు విభజనకు కేంద్ర న్యాయశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి త్వరలో రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. అలాగే ఏపీలో హైకోర్టు ఏర్పాటుకు చర్యలు, కమిటీని నియమించనున్నారు.

బడి పంతులుకి బడిత పూజ

అడవివరంలో విద్యార్థినులపై ప్రధాన ఉపాధ్యాయుడు దురుసు ప్రవర్తన


చితక్కొట్టిన తల్లిదండ్రులు



న్యూస్‌లీడర్ @ సింహాచలం

అడవివరం జిల్లాపరిషద్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాద్యాయుడు ప్రభాకర్‌కు పాఠశాల ఆవరణలోనే దేహశుద్ధి జరిగింది. తమ పట్ల దురుసుగా ప్రవర్తించాడని నలుగురు విద్యార్థినులు తమ తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయడంతో వారు స్కూలుకు వచ్చి మాస్టారును చితక్కొట్టారు. వివరాలిలా ఉన్నాయి.అడవివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థినులు , శనివారం ఇంటర్వెల్ సమయంలో టాయిలెట్ల వద్దకు వెళ్లారు.ఐతే కాస్త ఆలస్యం మిగతా 2లో ▶

జగమేమాయ!



హ్యాపీన్యూ ఇయర్ తాగుడు కోసమే పుట్టినట్టుందిరా..!

ఖర రాజ క్షీర వైభవం

గాడిద పాలకు విపరీతమైన డిమాండ్

25మి.లీ. రూ.150

తెలంగాణ నుంచి విశాఖకు పాల విక్రయాలు

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

గంగి గోవు పాలు గరిటడైన చాలు-కడివిడైన నేమి ఖరము పాలు.. అనే సామెత గుర్తుండే ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ సామెతను తిరగరాయాల్సిన పరిస్థితి వచ్చింది. గరిటెడు కాదు కదా ఒక చెంచా గాడిద పాలు దొరికినా మహదానంద పడే రోజులొచ్చాయి. ఇంతకు మునుపు గాడిద పాల వినియోగం అనేది లేకపోయినా ,అవి సేవించడం వలన కలిగే ప్రయోజనాలు ప్రజలకు తెలియడంతో వాటి డిమాండ్ విపరీతంగా పెరిగిపోయింది. గాడిద పాలా ? అవి తాగచ్చా ? అంటూ నిన్నమొన్నటి వరకు ప్రశ్నలు సంధించిన వారెందరో తరచుగా ఇప్పుడు ఆ పాలు తాగుతున్నారు. దాంతో పాల విక్రయ రంగంలో గాడిదలు రారాజులైపోయాయి. వాటి పాలకు విపరీతమైన ధర పలుకుతోంది. 25 మిల్లీ లీటర్ల పాలు రూ. 150 వరకు పలుకుతున్నాయంటే ఎంత డిమాండ్ ఉందో అర్థమైపోతోంది. నగరంలో, సమీప ప్రాంతాల్లో గాడిదలను వాటి యజమానులు వీధుల్లో తిప్పుతూ పాలు అమ్ముతున్నారు. అనారోగ్యాలు రాకుండా కాపాడడంతో పాటుగా, రోగ నిరోధక శక్తిని కూడా అవి విపరీతంగా మిగతా 2లో ▶



సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | బుధవారం 3-1-2018

Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300



HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans (మీ ఆస్తి పై) అతి తక్కువ వడ్డీకి 5 రోజులలో లోను ఇవ్వబడును
SVL HOME LOANS
8886155155

కావలెను
ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ సిబ్బంది కావలెను.
90632 78347



అధిక ఆదాయం
ప్రముఖ MNC కంపెనీలో Part/ Full Time Insurance Advisor గా Join అయి రూ.30,000/- PM సంపాదించుకునే అవకాశం. Retd. Tax Consultant / House Wife / Teachers. Qlf: 10th / Inter. Age : 25 yrs above
8121088995, 8074819770

కావలెను
ఐస్‌క్రీం పార్లర్‌లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను.
94939 39341

PLOT FOR SALE
అచ్యుతాపురం, మదుతూరు కోస్టల్ విల్లాలో DTCP లే అవుట్ 208 గజాలు (34X55), సౌత్ ఫేసింగ్, మెయిన్ గేట్ ఎదురుగా గజం : 2500/-లకే అమ్మకం
81062 34555
94901 32225

అద్భుత అవకాశం
ప్రతి ఒక్కరికి 1000/- తో నెలకు 20వేలు సంపాదించుకునే అవకాశం
73829 15459
83416 76845


PLOT FOR SALE
అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గరలో 4 సెంట్లు, 5 సెంట్లు ఇళ్ల స్థలం (బిట్లు) అమ్మకంనకు గలవు.
81216 24309
80195 48399

PLOTS FOR SALE
కొత్తవలస జం॥కు 2కి॥మీ దూరంలో చ॥గ॥ 5500/-మాత్రమే. వుడా ప్లాట్స్ బ్యాంకు లోను సౌకర్యంతో కలవు. మరియు దేవారాపల్లి 100ft రోడ్డుకి, మునిరాం జం॥కి అతి చేరువులో 100చ॥గ॥ 2,30,000/- మాత్రమే.
9666948282, 9848606161

కావలెను
ప్రముఖ F.M.C.G కంపెనీ, డిస్ట్రిబ్యూషన్‌లో విశాఖ పరిధిలో పనిచేయుటకు సేల్స్ మెన్స్ కావలెను. అర్హత : డిగ్రీ
89190 45039

కావలెను
న్యూకాలనీలో గల బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు అసిస్టెంట్ కుక్ కమ్ హెల్పర్ కావలెను.
మంచి జీతం + భోజనం + వసతి కల్పించబడును
98484 26212

WANTED
For a Construction Company in Tagarapuvalasa
MARKETING OFFICERS (M/F)
Qualification : Preferably Graduation.
Salary+Incentives
98498 07807



PLOT FOR SALE
గ్రేటర్ విశాఖలో చాలా తక్కువ ధరకే...
VUDA PLOTS
ఇండివిడ్యువల్ హౌసెస్ డైరెక్ట్ కంపెనీ సేల్.
90007 92363
84669 15518

స్థలం అమ్మకమునకు కలదు
విశాఖపట్నం జిల్లా తగరపువలస నందు NRI హాస్పిటల్ కు సమీపంలో తూర్పు ఫేసింగ్, 60 అడుగుల రోడ్డుకు అనుకొని 253 గజముల స్థలం అన్ని రకముల నిర్మాణములకు అనువైనది అమ్మకమునకు కలదు.
NO BROKERS PLEASE
సంప్రదించవలసిన నెం.
96526 00999

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759

Harika కారం పొడులు
కరివేపాకు కారం, ఇడ్లీ కారం, కాకరకాయ కారం, అవిశల కారం, నల్లకారం, కూరకారం, వెల్లుల్లి కారం, మునగాకు కారం etc
Kasyap, Vijetha Super Marketsలలో లభించును.
INTERESTED BUSINESS PEOPLE PLEASE CONTACT
92465 35111

WANTED
Car Driver cum Salesman to work in Mobile Shop at Dabagardens. Age below 30 years.
73962 92668

WANTED
XEROX/NET OPERATOR
96032 02228

కావలెను
చత్తీస్ గఢ్ లో స్కూల్ టీచర్లు B.Ed వారు కావలెను. జీతం : 30 వేలు వరకు. వైజాగ్‌లో ఆఫీస్ అటెండర్లు, సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం : 15 వేలు వరకు.
73862 12169

A1 SPOKEN ENGLISH
మీరు ఖచ్చితంగా ఇంగ్లీషులో మాట్లాడగలరు.
Batches From 6 a.m to 8 p.m.
Near NH 5, Sankaramatam Road, VSP.
9652 339 338
8790 861 891

ప్రారంభ ఆఫర్
ఆదివారం మరియు బుధవారం స్పెషల్ బిర్యాని ధమాకా
చికెన్ ధమ్ బిర్యాని + చికెన్ ఫ్రై బిర్యాని రూ॥ 199/- మాత్రమే



మటన్ బిర్యాని + చికెన్ బిర్యాని + ప్రాన్ బిర్యాని రూ॥ 299/- మాత్రమే



eat me
Multi Cuisine Restaurant
Hotel Legend Grand, Ranga Street, Nr. Nellore Mess Dabagardens, VSP-20.
Ph : 0891-2561461

కావలెను
జగదాంబ సెంటర్‌లో గల ప్రముఖ లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. సిటీ లిమిట్స్ వారు మాత్రమే సంప్రదించవలెను.
9849156387

కావలెను
హోటల్/ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పనిచేయుటకు హెల్పర్స్ (స్త్రీ/పురుషులు) కావలెను.
జీతం: 3000/-+భోజనం+వసతి
7661919418,8247527348

ఉద్యోగ అవకాశాలు
క్రెడిట్ కార్డులు, ఏ విధమైన లోన్స్, వెహికల్ ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ పనులు, బ్యాంకుకు సంబంధించిన పనులు, ఆఫీసు నందు మరియు ఎల్ఐసీలోను పనిచేయుటకు పార్ట్ / ఫుల్‌టైం స్త్రీ / పురుషులు కావలెను. ఇది కన్సల్టెన్సీ కాదు.
81424 85443
89199 92357

FREE EDUCATION
100% Scholarships Available For Higher Education.
BBA, BCA, B.Sc(Ag), B.Arch, B.Pharma, B.Tech, M.Tech, MBA, MCA, Nursing, Hotel Management, LLB etc..
Call Admission GURU
88005 52772
81215 27999

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ హోమియో చికిత్స కొరకై సంప్రదించండి.
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

WANTED MARKETING TEAM
హెల్త్ డ్రింకింగ్ వాటర్‌ను విశాఖ సిటీ పరిధిలో మార్కెటింగ్ చేయుటకు స్త్రీలు /పురుషులు కావలెను.
62817 33536
92466 46665

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను
బీచ్ రోడ్డు, బిర్లా జంక్షన్ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను.
బయోడేటాతో సంప్రదించగలరు.
92466 40599

కావలెను
కంచరపాలెం బాడీస్పాలో పనిచేయుటకు థెరపిస్ట్స్ (F) కావలెను.
జీతం : 10,000/- నుండి 15,000/- వరకు.
96401 07340
79974 12657

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999

ఖర రాజ క్షీర వైభోగం

(మొదటి పేజీ తరువాయి)

పెంపొందిస్తాయని పరిశోధనలు చెప్పడంతో అందరూ అటే మొగ్గు చూపుతున్నారు. ఆవులతో పోలిస్తే గాడిదల నుంచి రోజువారి పాల దిగుబడి చాలా తక్కువగా ఉంటుంది. అవి కేవలం రోజుకు 25 మిల్లీ లీటర్లు మొదలుకుని 500 మిల్లీ లీటర్ల వరకు మాత్రమే ఇస్తుంటాయి. అందుకే వాటికి అంత డిమాండ్. చిన్న పిల్లలకు లోక్టోస్, ప్రొటీన్స్ వంటివి ఈ పాల ద్వారా అందుతాయట. తల్లిపాలకు బదులుగా వీటిని వినియోగించినా ఫర్లేదని చెబుతున్నారు. పైగా ఈ పాలు తాగే వారికి ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకవట. మంచిర్యాల తదితర ప్రాంతాల నుంచి విశాఖకు గాడిదలను తీసుకొచ్చి పాలను విక్రయిస్తున్నారు. ఏపీలోని పలు ప్రదేశాలతో పాటుగా తెలంగాణ నుంచి కూడా కొందరు వ్యాపారులు విశాఖ నగరానికి వచ్చి ఇక్కడ పాల విక్రయాలను పరిశీలిస్తున్నారు. అలాగే ఇక్కడ గాడిద పాల వ్యాపారం చేసుకునేందుకు ఉన్న అవకాశాలపై ఆరా తీస్తున్నారు. ఏమైనప్పటికీ గాడిద పాలకు విపరీతమైన డిమాండ్ నెలకొందనే చెప్పుకోవాలి. అలాగే ఒక గాడిదను పెంచుకుంటే ఉపాధికి ఢోకా లేదని ధీమా పడే పరిస్థితి ఉందనేది కూడా నిస్సందేహం.

బడి పంతులుకి బడిత పూజ

(మొదటి పేజీ తరువాయి)

జరగటంతో , ప్రదాన ఉపాధ్యాయుడు వారినిపిలిచి, మీరు ఎక్కాడికి వెళిపోయారు, ఎవడితో వెళిపోయారంటూ అడిగారని, దురుసుగా ప్రవర్తించారని వారితల్లి దండ్రులకు ఫిర్యాదుచేశారు, దాంతో వారు మంగళవారం ఉదయం స్కూలికి వొచి ప్రధాన ఉపాధ్యాయుడు ప్రభాకర్ని ప్రశ్నించి , దేహశుద్ధి చేసి వెళ్లిపోయారు. ఇటు ప్రధాన ఉపాద్యాడు , స్కూలు లో ఉన్న మిగత టీచర్ లు మాత్రం మహా అయితే దురుసుగా ప్రవర్తించి ఉంటారేమో గానీ అసభ్యంగా మాట్లాడి ఉండరని చెబుతున్నారు.విషయం తెలుసుకున్న గోపాలపట్నం పోలిస్ లు స్కూలు కి వెళ్లి వివరాలు తెలుసుకొని దర్యాప్తు చేస్తున్నారు .

ఉద్యోగ అవకాశాలు
మా కార్పొరేట్ ఆఫీసులో AGM & మేనేజర్‌గా పనిచేయుటకు స్త్రీ/ పురుషులు కావలెను. వారి వారి అర్హతలను బట్టి ప్యాకేజి.. రూ.10 - 12 లక్షలు ఇంటర్వ్యూలో నిర్ణయించబడును. రిటైర్డ్ / VRS / గృహిణులు / బిజినెస్ పర్సన్స్ మొదలగు వారు అర్హులు.
73308 11149

టైలర్స్ కావలెను
నైటీస్ కట్టుటకు అనుభవం గల టైలర్స్ మర్రిపాలెం ఏరియాలో పనిచేయుటకు కావలెను.
89789 18337

1న పుట్టిన ఆడపిల్లకి ఉచిత విద్య!

(మొదటి పేజీ తరువాయి)

చదువు చెప్పించనున్నట్లు ప్రకటించింది. బాలికకు కావాల్సిన చదువు ఖర్చులన్నీ తామే భరిస్తామని బీబీఎంపీ పేర్కొంది. అలా పుట్టిన ప్రతి ఆడపిల్లకు బ్యాంక్‌లో రూ.5లక్షలు డిపాజిట్ చేస్తామని దాని నుంచి వచ్చే వడ్డీతో చదివిస్తామని పేర్కొంది. ఈ అవకాశం బెంగళూరుకు చెందిన పుష్ప, గోపి దంపతులకు జన్మించిన బాలికకు దక్కింది. ఆడపిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి ఇలాంటి అవకాశాన్ని కల్పించిన బీబీఎంపీకి గోపి దంపతులు ధన్యవాదాలు తెలిపారు. 'ఆడపిల్లలు భారం అనుకునేవారికి ఈ ప్రతిపాదన ఓ కనువిప్పు కావాలి. అందుకే జనవరి 1న ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ కాన్పు ద్వారా పుట్టిన ఆడపిల్లలకు డిగ్రీ వరకు ఉచితంగా చదువు చెప్పించాలని నిర్ణయించాం' అని బెంగళూరు నగర మేయర్ ఆర్.సంపత్ రాజ్ తెలిపారు.

దర్జాగా కబ్జా

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలోని వారే వ్యతిరేకిస్తున్నారు. అధికారులపై రాజకీయ ఒత్తిడి తెచ్చి వార్డు అధ్యక్షుని ముసుగులో సాగిస్తున్న కబ్జాకాండకు పదిలక్షల రూపాయలు విలువైన ప్రభుత్వభూమి చేతులు మారిపోతుంది. ప్రభుత్వభూమిని పరిరక్షించాల్సిన రెవెన్యూ, ల్యాండ్ ప్రొటెక్షన్ విభాగం అధికారులకు అందుతున్న ఫిర్యాదులు బుట్టదాఖలవుతున్నాయి. దీంతో సామాజిక కార్యకర్తలు రాష్ట్ర లోకాయుక్తకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. బహిరంగంగా 61వ వార్డు టిడిపి అధ్యక్షుడు తన భార్య పేరుతో ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణంపై లీడర్ ప్రత్యేక కథనం. గాజువాక మండలం చినగంట్యాడ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 131లో 43.9ఎకరాల కొండపోరంబోకు భూమి ఉంది. ఈ భూమిలో కొంతమందికి ప్రభుత్వం నివేశనా స్థల పట్టాలు మంజూరు చేసింది. కణితి రోడ్డు నుంచి శ్రీనగర్ జాతీయ రహదారిని కలుపుతూ నిర్మించిన రోడ్డును ఆనుకొని ఉన్న విలువైన భూమిని రెవెన్యూ అధికారులు పరిరక్షిస్తూ వచ్చారు. అయితే గాజువాక జివిఎంసిలో విలీనం కావడంతో భూముల విలువ విపరీతంగా పెరిగిపోయింది. దీంతో కబ్జాదారుల కన్ను ప్రభుత్వ భూములపై పడింది. ప్రభుత్వ కొండపోరంబోకు భూమిలో మూడువైపులా రహదారిని ఆనుకొని ఉన్న 150గజాల స్థలంపై కన్నేసిన 61వ వార్డు అధ్యక్షుడు పప్పు శంకర్రావు తన భార్య పేరుతో పక్కనే ఉన్న సర్వేనెంబర్ 132/1లోని భూమిని కొనుగోలు చేసినట్టు (డాక్యుమెంట్ నెంబర్ 1841/2013తో పెదగంట్యాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 2013వ సంవత్సరం నవంబర్ నెల 11వ తేదీన 150చ.గ.స్థలాన్ని వాసపల్లి సన్యాసమ్మ వద్దిరాలనుంచి పప్పు నాగేశ్వరి పేరుతో కొనుగోలు చేశారు)డాక్యుమెంట్‌ను సిద్ధం చేశారు. ఈ డాక్యుమెంట్ సహాయంతో జివిఎంసికి ప్లాన్ అప్రూవల్ కోసం పప్పు నాగేశ్వరి పేరుతో 61వ వార్డు పరిధిలో 8770రూపాయలు చెల్లించి దరఖాస్తు చేశారు. అయితే ఈ దరఖాస్తును పరిశీలించిన టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రతిపాదిత భూమి ప్రభుత్వభూమిగా ఉన్నందున గాజువాక తహశీల్దార్ నుంచి నిరభ్యంతర పత్రం సమర్పించాల్సిందిగా కోరారు. అయితే ఎన్‌వోసి సమర్పించక పోవడంతో బిఎ నెంబర్11109/2015/ఎసిపి-5/జి3తో ప్లాన్ దరఖాస్తును తిరస్కరిస్తూ 2015వ సంవత్సరం మార్చినెల 20వ తేదీన ఎండార్స్‌మెంట్ అందజేశారు. అప్పటి నుంచి ఖాళీగా విడిచిపెట్టిన భూమిని అధికారముండగానే చేజిక్కించుకోవలన్న తలంపుతో కబ్జాకు తెరలేపారు. ఈ సారి హౌసింగ్ ఫర్ ఆల్ ప్రభుత్వ గృహనిర్మాణంలో దరఖాస్తు చేసి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ అక్రమ నిర్మాణాన్ని అధికారులు అడ్డుకోకుండా రాజకీయ ఒత్తిడి తెస్తున్నారు. దీంతో అధికారులు ప్రభుత్వభూమిలో అక్రమ నిర్మాణంపై ఎన్ని ఫిర్యాదులొచ్చినా పట్టించుకోవడం లేదు. అక్రమ నిర్మాణం అడ్డూ అపూ లేకుండా సాగిపోతుంది. ప్రభుత్వ గృహనిర్మాణ పథకంలో ఇళ్లు మంజూరు కావాలంటే దారిద్ర్యరేఖకు దిగువనుండి తెల్లరేషన్‌కార్డు కలిగిఉండాలన్న నిబంధనతో పాటు రాష్ట్రంలో ఎక్కడా గతంలో గృహం మంజూరు కాకపోవడంతో పాటు ప్రాపర్టీట్యాక్స్ ఉండకూడదన్న నిబంధన ఉంది. ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌నుంచి పాన్ నెంబర్ కలిగి ఉండటంతో పాటు 9లక్షలరూపాయలతో స్థలాన్ని కొనుగోలు చేసిన పప్పునాగేశ్వరికి ఏ విధంగా గృహాన్ని మంజూరు చేశారో అన్నది అధికారులే సెలవివ్వాలి.

లోకాయుక్తకు ఫిర్యాదు

గాజువాక జోన్ పరిధిలోని 61వ వార్డు శ్రీనగర్ ప్రాంతంలో జరుగుతున్న భూ కబ్జాపై రాష్ట్ర లోకాయుక్తకు ఫిర్యాదు చేయనున్నట్టు సామాజిక కార్యకర్త కెఎ దొర చెప్పారు. ఈ స్థలాన్ని కబ్జాకోరల నుంచి 2013వ సంవత్సరం నుంచా కాపాడుతూ వస్తున్నామన్నారు. అయితే అధికారపార్టీ అండతో సాగుతున్న కబ్జాను అడ్డుకొనేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్టు చెప్పారు. ఈ మేరకే రెవెన్యూ, జివిఎంసి అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. తమ ఫిర్యాదుపై అధికారులు స్పందించక పోవడంతో లోకాయుక్తను ఆశ్రయించనున్నట్టు చెప్పారు. గృహనిర్మాణ పథకంలో ఇళ్లు మంజూరు చేస్తే అర్హతలపై కోర్టులో ప్రశ్నిస్తామన్నారు.

ఈ విషయమై 61వ వార్డు టిడిపి వార్డు అధ్యక్షుడు పప్పు శంకర్రావును సంప్రదించగా ప్రభుత్వ భూమి ఉంటే క్రమబద్ధీకరించుకొంటామన్నారు. గృహనిర్మాణ పథకంలో ఇళ్లకు టౌన్‌ప్లానింగ్ అనుమతులు అవసరం లేదన్నారు.

సమర్థంగా పనిచేస్తే పురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)

టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. "రాష్ట్ర వ్యాప్తంగా 10రోజులపాటు 13వేల గ్రామాలు, 3వేల వార్డులలో జన్మభూమి సభలు జరపాలి.ప్రతి ఆర్టీజి సెంటర్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం. 175నోడల్ ఆఫీసర్లను నియమించాం. జన్మభూమిపై ప్రతిరోజూ టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తాను. సమర్థంగా పనిచేసిన ఉద్యోగులు, స్వచ్ఛంధ సభ్యులకు అవార్డులు ఇచ్చి సత్కరిస్తామ"ని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వార్డు, గ్రామ సభల్లో ముందుగా ప్రార్థన,సీఎం సందేశం,ప్రతిజ్ఞ,అజెండాపైచర్చ జరపాలని, ఫిర్యాదుల పరిష్కార నివేదిక చదివి వినిపించాలని, లబ్ధిదారులకు పింఛన్లు,ఇతర ప్రయోజనాలను పంపిణీ చేయాలని సూచించారు.ఉచిత ఆరోగ్య శిబిరాలు, పశువైద్య శిబిరాలు అన్నింటినీ వరుసగా నిర్వహించాలన్నారు. గ్రామీణ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను వేడుకగా పండుగ వాతావరణంలో జరపాలన్నారు.

బ్రిటన్‌లో అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

గుర్రాల ప్రదర్శన జరుగుతోంది. అగ్ని కీలకలు చెలరేగుతుండటంతో ప్రదర్శన కోసం గ్యారేజీలో ఉంచిన వందల గుర్రాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రదర్శనను వాయిదా వేశారు. ఆదివారం మొదలైన మంటలు సోమవారం ఉదయానికి తగ్గిపోయాయి. ఏడంతస్తుల పార్కింగ్ భవంతిలో అగ్నికి ఆహుతైన వాహనాల శిథిలాలు అలాగే కనిపిస్తున్నాయి.

ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. కార్లు దగ్ధం కావడంతో వాటి యజమానులకు అధికారులు అత్యవసర వసతి కల్పించారు. నిలిపిన కార్లలో ఉన్న రెండు శునకాలను రక్షించినట్టు అగ్నిమాపక దళ అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు ఆ రెండు జంతువులు మాత్రమే అక్కడ ఉన్నట్టు వారు అభిప్రాయపడుతున్నారు.

కావలెను
బార్ - రెస్టారెంట్ లో పనిచేయుటకు అనుభవం గల కుక్స్ కావలెను.
90599 64829
74167 92939

అత్యాచారం చేసి నగ్నంగా వదిలేశాడు

(మొదటి పేజీ తరువాయి)

మాదిరిగానే ఈ తాజా ఘటనను కూడా 'లీడర్' దిన పత్రికే వెలుగులోనికి తీసుకొచ్చింది. గత శనివారం సాయంత్రమే ఈ ఘోరం జరిగినప్పటికీ దానిని పూర్తిగా కప్పిపుచ్చేందుకు ప్రయత్నాలు జరిగాయి. అయితే విశ్వసనీయ సమాచారంతో 'లీడర్' విషయాన్ని ప్రపంచానికి తెలియజేసింది. తర్వాత పోలీసులు కూడా రంగంలోకి దిగి వివరాలు సేకరించారు. కానీ ఇంత వరకు ఎలాంటి ఫిర్యాదుల లేకపోవడంతో వారు ముందడుగు వేయలేదు. విషయం తీవ్రమైనది కావడం, ప్రపంచానికి తెలిసిపోవడంతో ఎవరూ ఫిర్యాదు ఇవ్వకపోయినా నగర పోలీస్ కమిషనర్ టి.యోగానంద్ ఆదేశాలు మేరకు కేసు దర్యాప్తు చేపట్టారు.

పోలీసుల విచారణలో అత్యంత హేయమైన, దారుణమైన నిజాలు బయటికొచ్చాయి. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే వీఎస్ఈజెడ్‌లోని హైదరాబాద్‌కు చెందిన ఒక పరిశ్రమలో కాంట్రాక్ట్ డ్రైవరుగా పని చేస్తున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన చింతాడ విశ్వనాథం అనే వ్యక్తి ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్టు పోలీసులు గ్రహించారు. అక్కడ తోట పనులు చేసేందుకు గాను అరకుకు చెందిన గిరిజన యువతి నిత్యం విధులకు హాజరవుతుంది. ఆ మాదిరిగానే విధులు ముగించుకుని వెళ్తున్న సమయంలో కామంతో కళ్లు మూసుకుపోయిన ఆ డ్రైవరు ఆమెను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఒక బస్సులో అత్యాచారం చేశాడు. అతడి కోరిక తీర్చడానికి నిరాకరిస్తోందనే కోపంతో ఆమెను బాగా చితకబాదాడు. అంతటితో ఆగకుండా శరీరంపై ఉన్న దుస్తులను పూర్తిగా విప్పేసి దూరంగా పారేశాడు. కోరిక తీర్చుకున్నాక కూడా ఆమెపై దాడికి దిగాడు. ఆ దాడిలో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఇకపోతే అత్యంత ఘోరమైన విషయం ఏమిటంటే అత్యాచారం తర్వాత ఆమె నగ్నంగా పరుగులు తీస్తూ దుస్తుల కోసం వెతుకులాడుకోవడం.. దుస్తులు దొరికాక వాటిని వేసుకుని ఆర్తనాదాలతో ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ ప్రత్యేక ఆర్థిక మండలిలో ఇంటర్నల్ సెక్యూరిటీ వ్యవస్థ ఉంటుంది. జరిగిన విషయం మొత్తం సెక్యూరిటీ అధికారులకు తెలిసింది. అయితే వారు ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి న్యాయం చేయాల్సింది పోయి ఆమె శీలాన్ని బేరం పెట్టేశారు. లక్ష 25వేల రూపాయలు ఇచ్చేందుకు ఆమెతో ఒప్పందం కుదుర్చి చివరకు లక్ష రూపాయలు చేతిలో పెట్టారు. ఇలా ఒక యువతి శీలానికి వెలకట్టడమే మహా పాపం కాగా ఆమెకు ఇచ్చిన దానిలో 25వేల రూపాయలు తిరిగి సెక్యూరిటీ అధికారులు తీసుకున్నారు. ఆ డబ్బుతో న్యూ ఇయర్ సందర్భంగా వాళ్లు మందు పార్టీ చేసుకున్నారు. డబ్బులు ఇచ్చేసిన తర్వాత ఆ బాలిక వెళ్లిపోయిందని అందరూ కాస్త ధీమా పడ్డారు. కానీ ఆ బాలిక వెళ్లలేదు. తర్వాత ఆమె సోదరుడు ఒకరు ఇక్కడకు రావడంతో మళ్లీ ఆ విషయంలో కదలికి వచ్చింది. తర్వాత పోలీసులు దృష్టి సారించి ఏం జరిగిందనేది తెలుసుకున్నారు. ఆమె బధిర యువతి కావడంతో వివరాలు సేకరించేందుకు పోలీసులు మరో ఇద్దరు బధిరుల సాయం తీసుకున్నారు. నిర్భయ ఘటనలో జరిగిన అకృత్యాలను తలదన్నే రీతిలో జరిగిన ఈ సంఘటన విశాఖ చరిత్రలో మాయని మచ్చగా ఉండిపోతుంది. ఈ కేసులో నిందితుడు గనుక తప్పించుకుంటే చట్టం చుట్టబదంలయిపోయినట్టే. పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి ఆ కామాంధుడిని బోనులో నిలబెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సీపీ ప్రత్యేక దృష్టి...

దువ్వాడలో బధిర యువతిపై అత్యాచారంపై పోలీసుల కమిషనర్ టి.యోగానంద్ ప్రత్యేక దృష్టి సారించారు. కేసు దర్యాప్తు బాధ్యతలను ఏసీపీ రామ్మోహన్‌కు అప్పగించారు. అధికారిక సెక్యూరిటీ అధికారులకు మూగదైన మైనర్ బాలికపై అత్యాచారం విషయం తెలిసినప్పటికే మౌనం వహించారు. రెండు రోజులుగా పోలీసులు అడుగుతున్నా సెక్యూరిటీ అధికారులుగాని, సంస్థ మేనేజర్‌గాని ఎటువంటి విషయం తెలియనివ్వలేదు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు సెక్యూరిటీ అధికారులు ఫిర్యాదు ఇవ్వకపోయినా సుమోటోగా కేసు దర్యాప్తు చేపట్టారు. దాంతో చాలా నిజాలు వెలుగు చూశాయి. అత్యాచారానికి పాల్పడిన నిందితుడుని దువ్వాడ పోలీసులు అదుపులో తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇంత ఘోరం జరిగినా సంస్థ యాజమాన్యంగాని, సెక్యూరిటీ అధికారులుగాని విషయం బయటకు రానివ్వకుండా పోలీసులకు సహకరించకుండా వ్యవహరించడం గమనార్హం.

ఫలించిన లీడర్ పరిశోధన...

మూగ బాలికపై అత్యాచారం కేసులో లీడర్ పత్రిక చేసిన పరిశోధన మంచి ఫలితాన్ని ఇచ్చింది. ఆ ఉదంతాన్ని వెలుగులోనికి తీసుకొచ్చాక పోలీసులు ముందుకు కదిలారు. బాలికకు జరిగిన అన్యాయం ఎస్ఈజెడ్ ప్రహరీ లోపలే భూస్థాపితమైపోకుండా ఆమెకు న్యాయం జరిగేలా చేయడానికి లీడర్ చేసిన కృషి ఫలితంగా ఇప్పుడు ఆ కేసు నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నాడు.

డిష్ టి.వి. వారి ఫెస్టివల్ ఆఫర్స్
డిష్ టి.వి వారి కొత్త కనెక్షన్ రూ॥ 1499/-లకే 1నెల॥ ఉచితం రూ॥ 2899/- లకే, 3నెల॥ ఉచితం తెలుగు చానల్స్ నెలకు రూ॥ 51/- రిచార్జ్ చేయవలెను.
వాయుపుత్ర ఏజెన్సీస్
అక్కయ్యపాలెం, విశాఖపట్నం
92474 72340
97035 04181

TO-LET
FIRST FLOOR FOR OFFICE / GODOWN
V.S.CHETTY(Ayya)
Siri Enclave, 46-18-7, Mandavari Street, Dondaparthi, VSP-16.
98484 61916

TO-LET
పూర్ణామార్కెట్ దగ్గర, మెయిన్ రోడ్ కి ఆనుకుని బ్యాంకు & ATMకి అనుకూలమైన షాప్స్ అద్దెకు కలవు.
FOR SALE
పూర్ణామార్కెట్ దగ్గర, మెయిన్ రోడ్ కి ఆనుకుని కమర్షియల్ షాపులు అమ్మకమునకు కలవు.
95731 00288
96526 28160

అనుభవం గల వెయిటర్స్, హెల్పర్స్, కెప్టెన్స్, క్లీనర్స్ కావలెను
Real DEEPAK PUNJABI DHABA A/C
హోటల్ మేఘాలయ ఎదురుగా, ఆశీల్‌మెట్ట, వైజాగ్.
93931 09246
0891-2743637



ప్రభు ఎల్ రోయ్ ఎ.సి. ఫంక్షన్ హాల్
ఫ్యూచర్ హోటల్ ప్రక్కన, అమరావతి రెసిడెన్స్
డైమండ్ పార్కు రోడ్డు, విశాఖ-16.
ఫోన్ : 98663 45299

స్టాఫ్ కావలెను
అక్కయ్యపాలెం నందు గల ప్రముఖ పార్లర్‌లో పనిచేయుటకు
- వంట మాస్టార్
- చపాతి, పరోట, పూరీ మాస్టర్
- వెజ్ కట్టర్
- స్టాల్ బాయ్స్ (స్త్రీ / పురుషులు)
- క్లీనర్స్ (స్త్రీ / పురుషులు)
- టీ మాస్టర్ కావలెను.

94405 55623
79951 51290

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ

3 నుంచి ప్రధాన ఓడ రేవుల క్రీడలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అఖిల భారత ప్రధాన ఓడరేవులు క్రీడలు ఈనెల 3నుంచి 5వ తేదీవరకు నగరంలో గల పోర్టు స్టేడియంలో చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించనున్నట్టు పోర్టు క్రీడాధికారి ఎం.ఏ.మా జిక్యాలు ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని అన్ని ఓడరేవుల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని పోర్టు చైర్మన్ ఎం.టి.కృష్ణబాబు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

జన్మభూమి-మా ఊరు ప్రారంభం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తోందని ఎమ్మెల్సీ ఎం.వి.వి. యస్.మూర్తి తెలిపారు. దక్షిణ నియోజకవర్గం 26వ వార్డు పరిధిలో గల ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, వారి అభివృద్ధే ధ్యేయంగా చేపడుతున్న జన్మభూమి కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్వర్యంలో ఓ పవిత్ర యజ్ఞంగా జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుతామన్నారు. నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో వున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. ఈ నెల 11వ తేదీ వరకు 10 రోజుల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు, వికలాంగులకు కొత్తగా ఫించన్లు అందజేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా అర్హులైన వారికి నూతనంగా రేషన్‌కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ విభాగాల సహకారంతో స్టాల్స్‌ను ఏర్పాటుచేయడం జరిగిందని చెప్పారు. స్టాల్స్‌ను ఏర్పాటుచేయడం ద్వారా ప్రజల సంక్షేమార్థం ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సులభంగా తెలుసుకోవచ్చునన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్వర్యంలో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళలు స్వతహాగా అభివృద్ధి చెందేందుకు రుణాలు మంజూరు చేస్తున్నామని, డ్వాక్రా రుణమాఫీ చేయడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా రైతులు సంక్షేమ కోసం అనేక పథకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంవీవీఎస్ మూర్తి, వాసుపల్లి గణేష్‌కుమార్,హరినారాయణన్, తదితరులు

పేద, వెనుకబడిన తరగతుల సంక్షేమ కోసం అనేక పథకాలను అందుబాటులోకి తెచ్చామ న్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు రూ.10 లక్షలు అందజేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం డయల్ యువర్ ఎమ్మెల్యే, ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులు, ఫించన్లు, మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, యూసీడీ పీడీ డి.శ్రీనివాసన్, జోన్-3 జోనల్ కమిషనర్ చక్రధర్, అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అందరి సమన్వయంతోనే

అభివృద్ధి సాధ్యం

సిఎస్ఐ చైర్మన్ ప్రబీర్ రాయ్ చౌదరి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రబీర్ రాయ్ చౌదరి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సిఎస్ఐ, మేధావులు, ప్రొఫెసర్లు, పరిశీలకులు అందరి సమన్వయం సలహాలు మేరకు ఇన్‌ఫర్మే షన్ టెక్నాలజీ, కంప్యూటర్ వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ చాప్టర్ ఆర్గనైజింగ్ ఛైర్మన్ ప్రబీర్ రాయ్ చౌదరి అన్నారు. మంగళవారం స్థానిక హోటల్లో సిఎస్ఐ అధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు 15 సంవత్సరాల్లో ఐటీ దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడాలంటే అందరి మధ్య సమన్వయం అవసరమన్నారు. సిఎస్ఐ అధ్వర్యంలో ప్రతి ఏడాది అవగాహన కోసం అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. దీనిలో భాగంగా జనవరి 5,6 తేదిల్లో గేట్‌వే హోటల్లో ఇంపెక్ట్ 2018 పేరిట కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రితో పాటు ప్రొఫెసర్ ఎస్. విశ్వనాథం, ఉప్పలపాటి శ్రీనివాస్‌రాజ్, దాసరి రామకృష్ణ, శాంతలకుమార్, బి.కె.మూర్తి, తదితర మేధావుల అంతా ఉపన్యసించి విద్యార్థులు అభివృద్ధికి అవగాహన కల్పిస్తారన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ గురించి పేపర్ ప్రెజెంటేషన్, ఐఓటి, మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి అన్ని విభాగాలు కోసం నిష్ణాతులైన వారిచే అవగాహన కల్పించడమే తమ లక్ష్యమన్నారు. ప్రొఫెసర్ పిఎస్. అవధాని మాట్లాడుతూ సిఎస్ఐ విశాఖ చాప్టర్ ఏ గ్రేడ్ చాప్టర్‌గా పేరొందిందన్నారు. ఈ చాప్టర్‌లో 600 మంది లైఫ్ మెంబర్స్‌గా వున్నారన్నారు. ఉత్తరాంధ్ర నాలుగు జిల్లాలుకు గాను 20 విద్యార్థి శాఖలు వున్నాయన్నారు. విద్యార్థులు అవగాహన కొరకు సిఎస్ఐ అధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. గత 50 సంవత్సరాలుగా ఐటీ అభివృద్ధి కోసం సిఎస్ఐ కృషి చేస్తుందన్నారు. జరగనున్న అవగాహన కార్యక్రమానికి విద్యార్థులందరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ట్రెజరర్ బలరాం, అర్గనైజింగ్ కొ ఛైర్మన్ కెవిఎస్ఎస్. రాజేశ్వరరావు, కన్వీనర్ అనిందియా పాల్, తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ పోటీలు

రఘు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహణ
ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు




ఏయూ, న్యూస్‌లీడర్: సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ నెల నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు రఘు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు. మంగళవారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన టోర్నీకి సంబంధించిన వివరాలు వెల్లడించారు. మొత్తం ఐదు రాష్ట్రాల నుంచి 98 క్రీడా బృందాలు ఈ పోటీలకు హాజరవుతాయన్నారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు రఘు ఇంజనీరింగ్ కళాశాలలో ఈ పోటీలను రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభి స్తారని చెప్పారు. నాకౌట్ విధానంలో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. టీంలను మొత్తం నాలుగు పూల్స్‌గా విభజించడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ స్కోరింగ్ విధానాన్ని ఈ టోర్నమెంట్‌కు అమలు జరుపుతున్నామన్నారు. దీనిని తొలిసారిగా ఇంటర్ యూనివర్సిటీ క్రీడాపోటీలకు అమలు చేయడం జరుగుతోందన్నారు. రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి రఘు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వలన విశాఖకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. విభిన్న రాష్ట్రాలకు మన నగర విశిష్టత, వసతులపై అవగాహన ఏర్పడుతుందన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాల యంతో కలసి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, ఏయూ క్రీడా విభాగ సంచాలకులు ఆచార్య ఎస్.విజయ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చేందుకు కృషిచేస్తాం

నిరసనకు ఎమ్మెల్యే వాసుపల్లి, వైసీపీ మద్దతు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చేందుకు తనవంతు కృషి చేస్తానని దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. మత్స్యకారల ఎస్టీ సాధన సమితి అధ్వర్యంలో జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి చేపట్టిన రిలేనిరహార దీక్ష మంగళవారం 7వ రోజుకు చేరుకుంది. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ వారికి సంఘీభావం తెలుపుతూ మద్దతు పలికారు. తను ఈ రోజు ఈపదవిలో వుండటానికి కారణం మత్స్యకారులేనని, వారికి ప్రభుత్వం ఇచ్చిన హామిని నేరవేర్చాలని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ విషయంపై మాట్లాడుతామని వెల్లడించారు. వెనుకబడిన వీరిని ఎస్టీల్లో చేర్చడం సమంజసమేనని, దానికి ప్రభుత్వం కట్టుబడి వుందని వెల్లడించారు. ప్రాణం వున్నంతవరకు మత్స్యకారలకు సేవ చేస్తానన్నారు. వారి నాయకుడిగా న్యాయం జరిగేవరకు వారితో పోరాటం చేస్తానని అన్నారు. సమస్యలు, డిమాండ్‌లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. అయితే సమస్యలు అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వం దృష్టికి రావడం లేదని, అధికారుల తీరుపై తీవ్ర అభ్యంతకరం వ్యక్తం చేశారు. వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్ మాట్లాడుతూ చేపల వేటపై ఆదారపడివున్న మత్స్యకారులను ఎస్టీ జాబితాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టో ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలన్నారు. వారిని ఓటు బ్యాంకు గా వాడుకుని అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికి హామీను నిల బెట్టుకోక పోగా మత్స్యకారుల సంక్షేమానికి తూట్లు పొడిదారని మండిపడ్డారు.



రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న వైసీపీ నేతలు

ఇప్ప టికైనా ఎస్టీలో చేర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకు వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు తైనాల విజయకు మార్, కోలా గరువులు, ససపల చంద్రమౌళీ, గరికిన గౌరి, సత్తిరామకృష్ణరెడ్డి, మత్స్యకార నాయకులు బుద్దా నీలకం ఠం, నాయకులు గంటా పాపారావు, కో ఆర్డినేటర్ మూగి శ్రీరామమూర్తి, డి. రామకృష్ణ, మూగి సూర్యనారాయణ, మూగి రాముడు, తిరుపతి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే సేవా గుణం అలవర్చుకోవాలి

ఆచార్య గాయత్రి దేవి



ఏయూ,న్యూస్‌లీడర్ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవలో ముందుండాలని ఆంధ్ర యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య గాయత్రి దేవి అన్నారు.యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో జాతీయ సేవా పథకము ద్వారా జిల్లా స్థాయిలో ప్రతిభగల వాలంటీర్లను ఎంపికచేసి జాతీయ స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమాన్ని ఏయూలోని టి.ఎల్.న్ సభా మందిరంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆచార్య గాయత్రి దేవి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ సేవా చేసే గుణాన్ని అలవర్చుకుని సమాజ సేవకు, వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడాలన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మక తను వెలికి తీయడానికి ఈ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.నేటి యువత అంతర్జాలంకే పరిమితం కాకుండా భవిష్యత్తుకు ప్రణాళికలు వేసి సమాజంలో ఉన్నతంగా రాణించి ఆదర్శంగా నిలవాలని సూచించారు.అనంతరం వర్సిటి జాతీయ సేవా పథకము సంచాలకులు ఆచార్య సంపత్ కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ సామాజిక సేవతోపాటు విద్యార్థులు వేడుకల్లో పాల్గొనడంతో ఆత్మస్థైర్యం చేకూరుతుందని పేర్కొన్నారు. విలువలు, బాధ్యతలు, న్యాయకత్వ లక్షణాలు పెంపొందు తాయనన్నారు. పోటీలలో ప్రతిభ కనబర్చిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటా రన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన న ృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకము వాలంటీర్లు, కళాశాల ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.



సింహాద్రి అప్పన్న హుండి మంగళవారం లెక్కింపు జరుగుతోంది ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉద్యోగులు, పలువురు అధికారులు పాల్గొన్నారు. న్యూస్‌లీడర్, సింహాచలం.

గ్రామసభల్లో రేషనుకార్డులు, పింఛన్ల పంపిణీ

ఎన్ .ఏ .డీ (న్యూస్ లీడర్)- సహ జిల్లా వ్యాప్తంగా మంగళ వా రం నుంచి జన్మభూమి - మా ఊరు అయిదో విడత కార్యక్రమలు మొదలయ్యాయి 925 పంచాయ తీలు, జీవీఎంసీ, అనకాపల్లి, యలమంచిలి, నర్సీపట్నం పురపా లక సంఘాల్లోని 190 వార్డుల్లో యంత్రాంగం గ్రామసభలను నిర్వ హించనుంది. ఈ మేరకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ కార్యాచరణ సిద్ధం చేశారు. గ్రామసభల్లో అనుసరిం చాల్సిన విధానాలు, నిర్వహణ తీరు పై ప్రభుత్వం జారీ చేసిన మార్గద ర్శకాలను యంత్రాంగం క్షేత్ర స్థాయికి చేరవేసింది. గత నాలుగు విడతల జన్మభూమి సభల్లో జిల్లా వ్యాప్తంగా యంత్రాంగానికి అందిన వినతులు 3,65,544. ఇందులో పరిష్కారమైనవి 3,63,667. పెం డింగులో ఉన్నవి 1877. అత్యధి కంగా గృహనిర్మాణశాఖ పరిధిలో 97198 వినతులందాయి. పౌరసర ఫరాల పరిధిలో 96వేలు, రెవెన్యూ పరిధిలో 82 వేలు, సెర్ప్ పరిధిలో 45 వేలు, పంచాయతీరాజ్ పరిధిలో 13 వేలు అందాయి. .స్థానిక జీవీఎంసీ 36,43 వార్డుల్లో జన్మభూమి-మా ఊరు కార్య క్రమం పశ్చిమ నియోజకవర్గము శాసనసభ్యుడు పి గణబాబు రామ మూర్తి పంతులు పేట పార్టీ పతాకాన్ని ఎగురవేసి లో ప్రారం భించారు .తదనం తరం అమ్మవారి ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు .అర్హులైన వారికి పట్టాల పంపిణీ చేసారు .

6 నుంచి యువతరంగ్

రెండు రోజుల పాటు నిర్వహణ
విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల సీఈవో కె.పవన్ కృష్ణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కళాశాల సిబ్బంది

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఇంజనీరింగ్ విద్యార్థుల్లోని ప్రజ్ఞ, పాటవాలను వెలికితీసేం దుకు యువతరంగ్ వేడుకను ఈ నెల 6,7 తేదీల్లో తమ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలల సీఈవో కొసరా పవన్ కృష్ణ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో మంగళ వారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన యువతరంగ్ పోస్టర్‌ను ఆవిష్కరించి, వివరాలను వెల్లడించారు. యువతరంగ్‌లో ఫిల్మ్‌మేకింగ్, డ్రామా, ఫోటోగ్రఫీ, సంగీతం, డ్యాన్స్, పెయింటింగ్, మైక్రో ఆర్ట్ వంటి వాటితో పాటు, పలు క్రీడాంశాల్లో పోటీలు జరుగుతా యన్నారు. వీటికి అన్ని కళాశాలల నుంచి విద్యార్థులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఐదు లక్షల రూపాయలకు పైగా విలువచేసే బహుమతులను అందిస్తామన్నారు. అదేవిధంగా 7వ తేదీన ఉదయం పూర్వ విద్యార్థుల సమావేశం జరుగుతుందని తెలిపారు. వ్యాపారం, విద్య, క్రీడలు, సామాజిక సేవా రంగాలు, రాజకీయ రంగాల్లో రాణిస్తున్న విజ్ఞాన్ పూర్వ విద్యార్థుల్లో అత్యుత్తమమైన వారికి ఈ సందర్భంగా అవార్డులిస్తామని చెప్పారు. దీనికి విడిగా లక్ష రూపాయల విలువైన బహుమతులు కేటాయించామని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే యువతరంగ్ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేందుకు దేశ సేవ, సమాజ సేవ చేస్తున్న వారికి, క్రీడల్లో రాణిస్తున్న ప్రముఖులను సత్కరిస్తామన్నారు. యువతరంగ్‌కు తెలుగు చిత్ర పరిశ్రమలోని ప్రముఖులతో పాటు, యువసింగర్స్ గీతా మాధురి, ధనుంజయ్, జానకీరావు, తదితరులు విచ్చేస్తా రన్నారు. యువతరంగ్‌కు సుమారు 25 వేల మంది విద్యార్థులు హాజరవుతారన్నారు.

7న శరీర సౌష్టవ పోటీలు



కరపత్రం విడుదల చేస్తున్న నిర్వాహకులు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: జనజగరణ సమితి, విశాఖ జిల్లా బాడీబిల్డర్స్ అసోసియేషన్ సంయుక్త అధ్వర్యంలో మిస్టర్ విశాఖ 2018 శరీర సౌష్టవ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహ కులు కె.గురునాథ్‌రావు, గేదెల స్వరూప్ తెలిపారు. విశాఖ పౌరగ్రం థాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామి వివేకనంద 155వ జయంతి సందర్భంగా ఈ నెల 7వ తేది ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి అనకాపల్లి రైల్వేస్టేషన్ రోడ్డు కోట్నివీధి, రామాలయం దరి జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింత సత్యనారాయణ, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు యస్. విష్ణు వర్ధన్ రెడ్డి,తో పాటు పలువురు ప్రముఖులు హాజరౌ వుతారని వెల్లడించారు. 50 కేజీల నుండి 75 కేజీల పైన 7 విభాగాల్లో బిల్డర్స్ పాల్గొంటారన్నారు. ప్రతి విభాగంలో 5 బహుమతులతో పాటు మూడు తరగతు లకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. ఆరోజు మధ్యాహ్నం 3.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు శరీర తూకములు చేసి విభాగాల్లో కేటా యిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9553115056, 9966860419 నెంబర్లును సంప్రదించాలని కోరారు. అనంతరం పోటీలకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో జనజాగరణ సమితి జిల్లా అధ్యక్షుడు జి. స్వరూప్, ఎస్ఏడీ జోనల్ ఇన్‌చార్జి రాజు, వన్‌టౌన్ జోనల్ ఇన్‌చార్జి అనుదీప్, కె. దామోదర్ గుప్తా, మహమ్మత్, మహేంద్రరెడ్డి, సాయికిరణ్ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలి

రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి యనమల

నక్కపల్లి, న్యూస్‌లీడర్: రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి యనమల రామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన నక్కపల్లిలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటిగా 53లక్షల రూపాయలతో నిర్మించిన ఐసీడీఎస్ కార్యాలయాన్ని ప్రాజెక్టు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడానికి చంద్రబాబునాయుడు సర్వే చేయించి రాబోయే రోజులలో కార్యక్రమాలను రూపొందించి పేదరికాన్ని నిర్మూలించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో గల రైతులకు రూ.24వేల కోట్ల రూపాయలతో రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిదేనని ఆయన తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన కొనియాడారు. ఒక ప్రక్క పోలవరం పనులు పూర్తవుతుంటే ప్రతిపక్ష పార్టీ వారు పాదయాత్ర చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వంగలపూడి అనిత, జిల్లా జాయింట్ కలెక్టర్ సృజన, ఆర్డీవో సూర్యారావు, నియోజకవర్గ పరిధిలో గల ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు, తహశీల్దార్‌లు, జిల్లా ఐసీడీఎస్ పీడీ చిన్నమ్ములదేవి, ఎంపీపీ లావణ్య, జెడ్పీటీసీ వెంకటరమణ, టీడీపీ నాయకులు కురందాసు నూకరాజు, దేవర సత్యనారాయణ, వై.వెంకటరమణ, వెలగా శ్రీనివాసరావు, కోఆప్షన్ మెంబర్ కొర్లయ్య, కె.కొండబాబు తదితరులు పాల్గొన్నారు.



ఆచరణ అవసరం

"మన్‌కీబాత్"లో ప్రధాని నరేంద్రమోడీ సుభాషితాలు కొనసాగుతూనే ఉన్నాయి. కానీ ఆచరణే అందుకు విరుద్ధంగా ఉండడం ఆందోళన కలిగిస్తున్నది. గత ఏడాది ఆఖరి 'మన్‌కీబాత్'లో ఆయన యువతను లక్ష్యంగా ఎంచుకున్నారు. 21వ శతాబ్దం ప్రారంభంలో జన్మించిన వారందరూ ఈ నూతన సంవత్సరంలో ఓటు హక్కును పొందబోతున్నారనీ.. వారే నవ భారత నిర్మాతలనీ కొనియాడారు. ఎన్నికల ప్రక్రియలో వారు ఎంత క్రియాశీలకంగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకు అంత బలం చేకూరుతుందన్నారు. ఈ దేశంలో ప్రజాస్వామ్య విలువల గురించి, దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడం గురించి ఆయన యువతకు గొప్ప సందేశమిచ్చారు. కానీ గడిచిన మూడున్నరేండ్లుగా ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేస్తూనే... అభివృద్ధి పథంలో యువతరం ఆశలను, ఆకాంక్షలను నిర్వీర్యం చేస్తూనే ఇప్పుడీ నీతులు వల్లించడం ఆయనకే చెల్లింది. కొత్తగా ఓటు హక్కు పొందబోయే ఈ సహస్రాబ్ది ఓటర్లతో కలిపి ఈ దేశంలో 18 నుండి 35 ఏండ్లలోపు ఓటర్లు 65శాతానికి పెరగనున్న నేపథ్యంలో ఈకొత్తతరం ఓట్లనన్నిటినీ గంపగుత్తగా ఒడిసిపట్టాలన్న తాపత్రయమే ఆయన ప్రసంగం నిండా కనిపిస్తోంది. ప్రధాని చెప్పినట్టు ఏదేశ నిర్మాణానికైనా యువతరమే కీలకం. కానీ మన దేశంలో యువత పరిస్థితేమిటి? అభివృద్ధిలో వారి పాత్ర ఏమిటి..? నిజానికి అపారమైన మానవ వనరులకు నిలయం మన దేశం. 130 కోట్లకు పైగా జనాభాతో చైనా తరువాత అత్యధిక జనాభా కలిగిన దేశంగా ప్రపంచంలో రెండవ స్థానంలో ఉన్నది. అయినప్పటికీ మానవ వనరులలో భారతదేశమే నెంబర్‌వన్...! ఎందుకంటే మన దేశ జనాభాలో 50శాతానికి పైగా యువజనులే..! ప్రపంచంలో మరేదేశానికి ఇంతటి యువసంపత్తి లేదంటే అతిశయోక్తి కాదు. కానీ విషాదమేమిటంటే మానవ వనరుల అభివృద్ధిలో మాత్రం ఈ దేశానిది అట్టడుగు స్థానం...!? "వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్" నివేదించిన గ్లోబల్ హ్యూమన్ క్యాపిటల్ ఇండెక్స్‌లో భారత్ 103వ స్థానంలో ఉంది. ప్రపంచ వ్యాపితంగా మానవ వనరులను అభివృద్ధి చేసుకుని, ఆ అభివృద్ధినే పెట్టుబడిగా ఉపయోగించుకోవడంలో వివిధదేశాల స్థితిగతులను తెలియజేస్తూ విడుదలైన ఈ సూచిలో భారత్‌కంటే వెనుకబడినవి పాకిస్థాన్, బంగ్లాదేశ్ మాత్రమే..! శ్రీలంక, నేపాల్ సైతం మనకంటే ముందుండడం గమనార్హం. తాను అందిస్తోన్న నైపుణ్యాభివృద్ధిని అందుకుని యువత అభివృద్ధిలోకి రావాలంటున్నారు ప్రధాని. అదే నిజమైతే ఈ దేశ యువతరంలో అత్యధికులు నైపుణ్యం అవసరం లేని ఉపాధిలోనే గడిపే దుస్థితి ఎందుకున్నదీ..? దశాబ్దాలుగా నిరుద్యోగం ఈ దేశం నెత్తిన కత్తిలా వేలాడుతూనే ఉన్నది. ఇప్పుడు మోడీ హయాంలో కొత్తగా ఉద్యోగ అవకాశాల కల్పన లేకపోగా ఉన్న ఉద్యోగాలు కూడా ఊడిపోతుండటంతో సమస్య మరింత తీవ్రమయింది. నేడు దేశంలో 30శాతానికి పైగా యువత ఉద్యోగం, ఉపాధి లేక కునారిల్లుతున్న స్థితికి కారకులెవరు..? ఒకవైపు చదువుకు తగిన ఉపాధిలేక, ఉపాధికి అవసరమైన చదువు అందక నిరుద్యోగం దిన దిన ప్రవర్థమానమవు తుంటే, మరోవైపు దేశంలో ప్రబలుతున్న అసహనం, అరాచకం, మతోన్మాదం, దిగజారుతున్న విలువలు యువతరం భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. "యువతరానికి అన్నివేళలా బంగారు భవిష్యత్తును మనం నిర్మించలేకపోవచ్చు. కానీ భవిష్యత్ లక్ష్యాలకు దీటుగా వారిని మనం సిద్ధం చెయ్యగలం" అంటారు ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్. ఆ తరహా దార్శనికతను ఏకోశానా కనపరచని మన ప్రధాని ప్రసంగాల్లో మాత్రం మాయచేస్తున్నారు. ఈ మూడున్నరేండ్ల మోడీ ఏలుబడిలో నిరుద్యోగంతో పాటు ఆకలి, పౌష్టికాహార లోపాలు అంతర్జాతీయ సగటును మించిపోయాయి. దేశంలో డిగ్రీలు అందుకున్న వారిలో 75శాతానికి ఉద్యోగ నైపుణ్యాలు లేవు. జనాభాలో సగానికి పైగా యువకులే ఉన్న ఈ దేశంలో చోటు చేసుకుంటున్న ఆత్మహత్యల్లో సగానికిపైగా 30ఏండ్ల లోపువారే అంటే అర్థమేమిటి..? నిరక్షరాస్యత, పేదరికం, ఆకలి, అనారోగ్యం, అసమానతలు ప్రపంచం ముందు దేశానికి తలవంపులు తెస్తున్నాయి. ఈ స్థితిని అధిగమించడానికి మోడీ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలేమిటీ..? జాతి పురోభివృద్ధిలో యువతకు భాగస్వామ్యం కల్పించి, వ్యవస్థలోని లోపాలను సరిచేసుకుని ఆకలినీ, అవినీతినీ జయించిన దేశాలనేకం ఉన్నాయి. కానీ అటువంటి ఆలోచనలు, ప్రయత్నాలే లేకుండా కేవలం ప్రసంగాల వలన ప్రయోజనమేమిటి? ప్రశ్నించే గొంతులను నొక్కేస్తూ ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడటంలోని మర్మమేమిటి..? ఇది యువత గుర్తించాలి. దేశాన్ని నిర్మించడానికి అవసరమైన రాజకీయ చైతన్యాన్ని అందిపుచ్చుకోవాలి. తమ భవిష్యత్తును, దేశ భవిష్యత్తును నిర్దేశించే చట్టసభల్లో భాగస్వామ్యం కోసం పోరాడాలి. ఈ దేశ సగటు భారతీయుడి వయసు 29 ఏండ్లు కాగా.. పార్లమెంట్ సభ్యుల సగటు వయసు 56 ఏండ్లు. దీనిని బట్టి మనదేశంలో రాజకీయాలకూ యువజనానికి మధ్య ఉన్న అగాధాన్ని అర్థం చేసుకోవచ్చు. ఈ అగాధాన్ని పూడ్చాలి. అందుకు యువత రాజకీయాల్లోకి రావాలి. తమను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే నేతలకు గుణపాఠం చెప్పాలి.

పారిశ్రామికరంగం ఎటు వెళ్తోంది..?




వర్తమాన 2017-18 సంవత్సర రెండవ త్రైమాసికంలో స్థూల జాతీయోత్పత్తి వృద్ధి రేటు పునరుత్తేజం చెందటానికి కారణం పారిశ్రామిక రంగంలో వృద్ధి మెరుగుపడటమే కారణమని చెబుతున్నారు. 2017-18 సంవత్సర మొదటి త్రైమాసికంలో 1.2 శాతానికి పడిపోయిన పారిశ్రామికరంగ వృద్ధి రేటు ఇదే ఏడాదిలోని రెండవ త్రైమాసికం కల్లా 7శాతానికి గంతు వేసింది. కాబట్టి నోట్ల రద్దు తరువాత కొంత కాలం పడిపోయిన పారిశ్రామిక వృద్ధి తిరిగి పట్టాలు ఎక్కినట్టు కనపడుతున్నది. అయితే 2011-12ను ఆధార సంవత్సరంగా చేసుకుని తయారుచేసిన స్థూల జాతీయోత్పత్తికి చెందిన తాజా డేటా భారత పారిశ్రామిక రంగానికి సంబంధించిన స్వల్ప, దీర్ఘ కాల ధోరణులను గందరగోళపరిచేదిగా ఉన్నది. 2015 సంవత్సరంలో స్థూల జాతీయోత్పత్తికి చెందిన నూతన డేటా సిరీస్ వచ్చిన దగ్గరి నుంచీ ఈ డేటాను సేకరించే పద్ధతి ఆమోదయోగ్యంగా లేదు. స్థూల జాతీయోత్పత్తిలో పారిశ్రామిక రంగం పాలును నిర్ధారించటానికి ఉపయోగించే జోడింపబడిన స్థూల విలువ(గ్రాస్ వాల్యూ యాడెడ్-జీవీఏ)ను మదింపుచేసే పద్ధతిలో తీసుకు వచ్చిన మార్పు వివాదాస్పదమైంది. పారిశ్రామికంగా ఉత్పత్తి చేయబడిన అదనపు స్థూల విలువ అంటే ఒక పరిశ్రమలో ఉత్పత్తికి సంబంధించిన స్థూల విలువ నుంచి అందులో వినియోగించబడిన ఇంటర్‌మీడియట్ ఇన్‌పుట్స్‌ను తీసివేయగా వచ్చేది. ఈ విలువను గతంలో ఉత్పత్తిచేసే సంస్థ స్థాయిలో లెక్కగట్టే వారు. అయితే గత విధానాన్ని మార్చి ప్రస్తుతం దీనిని ఫ్యాక్టరీ స్థాయిలో లెక్కగడుతున్నారు. జీవీఏ డేటాతో కనిపించే వృద్ధి రేటుకు, ఉత్పత్తి పరిమాణాన్ని కొలిచే పారిశ్రామిక ఉత్పత్తి సూచిక(ఇండెక్స్ ఆఫ్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్-ఐఐపీ) ఆధారంగా తేలే వృద్ధికీ చాలా తేడా ఉండటం వలన ఈ పద్ధతి అనుమానస్పదంగా కనపడుతున్నది. మొదటి పద్ధతితో పటిష్టమైన వృద్ధి రేటు ఉన్నట్టు కనపడుతుంటే, 2011-12 సంవత్సర ద్వితీయార్థం నుంచీ పూర్తి స్థాయిలో స్తబ్దత నెలకొన్నట్టు రెండవ పద్ధతి ప్రకారం అందుతున్న డేటా తెలియజేస్తున్నది. అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే స్థూల జాతీయోత్పత్తికి చెందిన డేటాను, పారిశ్రామిక ఉత్పత్తి సూచికకు సంబంధించిన డేటాను ఒకే సంస్థ అందిస్తున్నది. ఆ సంస్థ పేరు సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్(సీఎస్ఓ). ఈ మధ్యకాలంలో పారిశ్రామిక ఉత్పత్తి సూచికకు సంబంధించిన ఒక నూతన సిరీస్ ప్రవేశపెట్టారు. నూతన స్థూల జాతీయోత్పత్తి సిరీస్ లాగానే దీనికి కూడా 2011-12 సంవత్సరం ఆధార సంవత్సరంగా ఉన్నది(అంతకు ముందటి సిరీస్‌కు ఆధార సంవత్సరం 2004-05). 'ఆర్థిక వ్యవస్థలో జరుగుతున్న నిర్మాణాత్మక మార్పులను గ్రహించి సూచీల ప్రాతినిధ్యాన్నీ, నాణ్యతను మెరుగుపర్చటమే ఈ సవరణల లక్ష్యం' అని ప్రభుత్వం ప్రకటించింది. గత ఐఐపీ సిరీస్‌తో పోల్చినప్పుడు ఈ నూతన సిరీస్‌తో పారిశ్రామిక రంగానికి సంబంధించి మరింత పటిష్టమైన డేటా అందుతుందని ఎవరైనా ఆశిస్తారు. ఇది కొంత మేరకు జరిగినప్పటికీ పారిశ్రామిక ఉత్పత్తికి చెందిన జీవీఏ డేటాకు, ఐఐపీ డేటాకు మధ్య గల తేడా పరిష్కరించలేకపోయింది. 2011-12 సంవత్సరం తరువాత పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి రేటును ఈ సూచీలు విభిన్నంగా చూపుతున్నాయి.

2012-13 నుంచి 2017-18 దాకా పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి రేటును వివిధ సూచీలు విభిన్నంగా చూపటం మనకు కనిపిస్తుంది. వర్తమాన సంవత్సర మొదటి త్రైమాసికంలో కంటే రెండవ త్రైమాసికంలో పారిశ్రామిక వృద్ధి రేటు జీడీపీ డేటా సూచిస్తున్నంత పటిష్టంగా ఐఐపీ డేటా చూపడం లేదు. పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి రేటు పడిపోవటాన్ని మూడవ త్రైమాసికం మొదటి నెలలో కూడా గమనిస్తాం. ఇలా లేని వృద్ధి రేటును ఉన్నట్టుగా ప్రభుత్వం ప్రచారం కోసం వాడుకుంటున్నది. అయితే అందుబాటులోవున్న సమాచారం ప్రకారం భారత ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామికీకరణ ప్రక్రియ దీర్ఘకాలంగా దెబ్బతింటున్నదనే వాస్తవాన్ని ఈ ధోరణి మరుగు పరచటం చాలా తీవ్రమైన విషయం. వర్తమాన ధరలలో మొత్తం స్థూల జాతీయోత్పత్తిలో పారిశ్రామిక ఉత్పత్తి వాటా నిలకడగా తగ్గిపోతున్నట్టు ఈ నూతన జీడీపీ సిరీస్ కూడా తెలుపుతున్నది. దీనిని 2012-2013, 2013-2014, 2014-2015, 2015-2016, 2016-2017, 2017-2018 ప్రథమార్థాలకు చెందిన పాత ఐఐపీ సూచికల నేపథ్యం(2004-05 ఆధార సంవత్సరం)లో 1.3, -0.8, 2.3, 2.0 నూతన ఐఐపీ(2011-12 ఆధార సంవత్సరం), 4.8, 3.6, 3.8, 2.9, 4.3,2.0 జీవీఏ(నూతన జీడీపీ సిరీస్) 2011-12 ధరలు 5.5,5.0, 8.3, 10.8, 7.9, 4.0వద్ద పారిశ్రామిక ఉత్పత్తి సూచిక నూతన సిరీస్‌ను అనుసరించి 2012-13 నుంచి 2016-17 సంవత్సరాల మధ్య పారిశ్రామిక వృద్ధి రేటు ఏ ఏడాదిలోనూ 5శాతాన్ని చేరలేదు. మూడేండ్లపాటు అది 4శాతానికి లోపే ఉన్నది. అదే కాలానికి సంబంధించిన జీడీపీ సిరీస్‌ను బట్టి వృద్ధి రేటు ఏ ఏడాదిలోనూ వార్షికంగా 5శాతానికి తగ్గలేదు. అది ఒక ఏడాది దాదాపు 11శాతం సమీపానికి చేరింది! 2014-15 సంవత్సరంలో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధిని మరింతగా చూపటం కొట్టొచ్చినట్టు కనపడుతున్నది. ఈ ప్రభుత్వ పాలనలో జీడీపీ డేటాకు పారిశ్రామిక ఉత్పత్తి సూచీలకు చెందిన డేటాతో ఏమాత్రం సారూప్యత ఉండటం లేదు. ఈ కింది విషయం ఈ రెండింటి మధ్యగల తేడాను చక్కగా వివరిస్తుంది. జీడీపీ సిరీస్‌ను అనుసరించి 2013-14 సంవత్సరంతో పోల్చినప్పుడు 2016-17 సంవత్సర పారిశ్రామిక ఉత్పత్తి 30శాతం పెరిగింది. అయితే ఈ పెరుగుదల కనాకష్టంగా 11శాతం మాత్రమే ఉన్నదని ఐఐపీ డేటా తెలియజేస్తున్నది.

ఈ విధంగా నోట్ల రద్దు ప్రభావంచేత హేతుబద్ధంగా ఊహించగలిగే పారిశ్రామిక జీవీఏ వృద్ధిలో ఏర్పడిన ఒడిదుడుకులను ఐఐపీ డేటా నిలకడగా ప్రతిబింబిస్తున్నది. నిజానికి పారిశ్రామిక ఉత్పత్తిలో ఏర్పడిన ఒడిదుడుకులను అర్థశాస్త్ర పరంగా అర్థవంతంగా వివరించటం సాధ్యపడదు. కాబట్టి దీనితో భారత పారిశ్రామిక ఉత్పత్తి తీరుతెన్నులను వివరించటంలో జీడీపీ డేటా ఆధారపడదగిన సూచిక కాదని తెలుస్తున్నది. ఈవిధంగా మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జీడీపీ సిరీస్ డేటా జరగని పారిశ్రామిక జీవీఏ వృద్ధిని జరిగినట్టుగా సూచిస్తున్నది. అదే సమయంలో పారిశ్రామిక వృద్ధిపై నోట్ల రద్దు వాస్తవంలో చూపిన దుష్ప్రభావాన్ని అది దాచిపెడుతున్నది. ఏవిధం గా చూసినా స్థూల జాతీయోత్పత్తిలో పారిశ్రామిక ఉత్పత్తి వాటా 1990 దశకంలోనే అత్యున్నత స్థాయికి చేరింది. పారిశ్రామిక రంగంలో ఉత్పాదక సామర్థ్యాన్ని సృష్టించగలిగే లేక పెంచగలిగే పెట్టుబడులలో ప్రపంచ ఆర్థిక సంక్షోభం నుంచి ఒక దశాబ్ద కాలంగా స్తబ్దత ఏర్పడింది.

బుద్ధుడు సందేశాలు



ముసలితనం ఇంత బాధాకరమా?

నగరం వెలుపల గ్రామీణ ప్రాంతాన్నీ, చెట్లను, సెలయేరులను కూడా తిలకించాడు. ఒకచోట బాట ప్రక్కన నడ్డి వంగిపోయిన ముసలివాడు కనిపించాడు. ముడుతలు పడిన ముఖం. దు:ఖంతో వంగిన కనుబొమలు కలిగిన ఆ దీనుని చూచి సిద్ధార్థుడు సారథిని ఇలా అడిగాడు. ఎవరీతడు? అతని తల తెల్లగా ఉంది. కళ్ళు కాంతి విహీనంగా ఉన్నాయి. శరీరం శిథిలావస్థలో ఉంది. వణుకుతున్నాడు. కర్ర పుచ్చుకొని నడవలేక నడుస్తున్నాడు. ఏమిటీ సంగతి? చెన్నుడు నిజం చెప్పడానికి భయపడ్డాడు. అయ్యా! ఇవి ముసలితనం లక్షణాలు. ఇతడు ఒకప్పుడు పాలు త్రాగే పసి బిడ్డ. యౌవనోత్సాహంతో సంచరించిన యువకుడు. కాని ఇప్పుడు వయస్సు గతించగా, శక్తి సామర్థ్యాలు కోలుపోయి ఇలా అయ్యాడు. అని చెప్పాడు.

సారథి మాటలు విన్న సిద్ధార్థుడు కలత చెందాడు. ముసలితనం ఇంత బాధాకరమా అని నిట్టూర్పు విడిచాడు. ఈ శరీరం కొంత కాలానికి శిథిలమై పోతుందని తెలిశాక మనిషి శారీరక సౌఖ్యం ఎలా అనుభవించగలడు. ఎలా సంతోషంతో ఉండగలడు అని తనలోతాను అనుకొన్నాడు. అలా పోతుండగా దారిప్రక్క ఒక రోగి కనిపించాడు. అతని శరీరం వికృతంగా ఉంది. బాధతో మూలుగుతున్నాడు. ఊపిరాడక ఆయాసపడుతున్నాడు. సిద్ధార్థుడిది చూచి సారథిని అడిగాడు. ఇదేం మనిషి? ఇలా ఉన్నాడేమిటి. సారథి ఉన్న సంగతి చెప్పాడు. ఈ మనిషి ఒక రోగి, అతని శరీరంలోని మూల తత్వాల మధ్య సమతుల్యత చెదిరింది. రోగం పాలయ్యాడు. ఇలాంటి పరిస్థితి ఎవరికైనా తప్పదు. ధనవంతుడైనా, పేదవాడైనా, తెలివిగలవాడైనా, అజ్ఞాని అయినా, శరీరాలు ధరించిన ప్రాణులందరికీ ఈ అవస్థ తప్పదు.

సిద్ధార్థుని మనస్సు ఇంకా కలవర పడింది. ఇదేమి జీవితం, ఈ సుఖభోగాలు చివరికీ మిగిల్చేది దు:ఖమా? ఎందుకొచ్చిన సుఖాలివి? అని ఏవ్యాపడ్డాడు. చెన్నుడు రథాన్ని వేగంగా పోనిచ్చాడు. దుర్భర దృశ్యాలు నుంచి రాకుమారుని దృష్టి మరల్చాలని అతని ప్రయత్నం.

దిన ఫలాలు

బుధవారం -3-1-2018

మేషం: ముఖ్యమైన వారికి ఆర్థిక సాయం అందజేస్తారు. ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. జీవిత భాగస్వామితో కీలక విషయాలను చర్చిస్తారు.

వృషభం: స్పెక్యులేషన్ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. శారీక శ్రమతో అస్వస్థతకు గురవుతారు. వ్యక్తిగత వ్యవహారాల్లో ఇతరులు జోక్యం చేసుకుని ఇబ్బంది కలిగించే ఆస్కారం.

మిథునం: పర్యావరణ ప్రాజెక్టుల వల్ల లబ్ధి పొందుతారు. పిల్లలు మీ సంతోషానికి కారణమవుతారు. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తిచేస్తారు. చురుకుగా పాల్గొంటారు.

కర్కాటకం: ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. స్నేహితులను కలుసుకుంటారు. కుటుంబ పరిస్థితులు సంతోషానికి కారణమవుతాయి. వ్యక్తిగత విషయాలలో గోప్యత పాటించాలి.

సింహం: ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఖర్చులు పెరిగే ఆస్కారం ఉంది. ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

కన్య: పెట్టుబడుల విషయంలో నిర్ణయాలను వాయిదా వేసుకోవడం ఉత్తమం. చిరకాలంగా ఎదురుచూస్తోన్న ఫాంటసీ నెరవేరుతుంది. వ్యక్తిగత విషయాలలో గోప్యత పాటించాలి.

తుల: ఆదాయం మెరుగుపడుతుంది. సన్నిహితులతో విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది. ప్రయాణాల్లో విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. పోటీలలో విజయం సాధిస్తారు.

వృశ్చికం: వినోదం, విలాసాలకు అతిగా ఖర్చుచేస్తారు. బంధువుల నుంచి అందిన ఓ శుభవార్త సంతోషం కలిగిస్తుంది. వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచుకోడానికి ప్రయత్నిస్తారు.

ధనస్సు: సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ప్రేమికుల మధ్య విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది. జీవిత భాగస్వామి ఆరోగ్యం ఆందోళన.

మకరం: ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ప్రియమైన వారితో విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది. ఉదార స్వభావాన్ని కొందరు దుర్వినియోగం చేస్తారు.

కుంభం: స్పెక్యులేషన్, పెట్టుబడులకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేసుకోవడం ఉత్తమం. ఎదుటివారితో సంభాషించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి.

మీనం: రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు అనుకూలిస్తాయి. ప్రేమ వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. సన్నిహితులతో అభిప్రాయ భేదాలు తలెత్తే ఆస్కారం ఉంది.

ఆరోగ్యం



శీతాకాలంలో వేడి పాలలో బెల్లం కలిపి తాగితే?

ఆరోగ్యంగా ఉండటానికి చాలామంది ప్రతి రోజు పాలు తాగుతుంటారు. వట్టి పాలు తాగలేం కదా.. అందుకే అందులో కొద్దిగా చక్కెర కలుపుకొని తాగుతుంటారు. కానీ ఒకప్పుడు పల్లెల్లో ఎక్కువగా పాలు, టీ , కాఫీల్లో బెల్లాన్ని వాడేవారు. ఇప్పుడు మాత్రం పంచదార వేస్తున్నారు. కాని చక్కెరకు బదులు బెల్లం కలుపుకొని తాగటం వలన చాలా ఉపయోగాలు ఉన్నాయంటున్నారు వైద్య నిపుణులు. చలికాలంలో వేడివేడి పాలల్లో బెల్లం వేసుకుని తాగితే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

చలికాలం జీర్ణక్రియ నెమ్మదిగా వుంటుంది. అందుకే వేడివేడి పాలల్లో బెల్లం కలుపుకొని తాగడం వలన జీర్ణ క్రియ చాలా మెరుగుపడుతుంది. బెల్లం వలన పేగు సంబంధిత సమస్యలు కూడా నయమవుతాయి. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం, అజీర్ణం వంటి ఇబ్బందులు తొలగిపోతాయి.

చల్లదనానికి ఎన్నో లక్షల రకాల బ్యాక్టీరియాలు వృద్ధి చెందుతాయి. అవి శరీర రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తాయి. అందుకే దగ్గు, జలుబులు వస్తుంటాయి. ఎవరికైనా ఆస్తమా, సైనస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులుంటే చలికాలం తిరగబెడతాయి. ఆయా బ్యాక్టీరియాల పనిపట్టేందుకు, రెసిస్టెన్స్ ఇచ్చేందుకు వేడివేడి పాలల్లో బెల్లం కలుపుకుని తాగాలి.

పాలు ఆరోగ్యానికి చాలా మంచివి అలాగే బెల్లం కూడా చాలా మం చింది. పాలు, బెల్లం మిశ్రమం ఒక అద్భుతమైన ఔషధంగా పని చేస్తుంది. ఈ మిశ్రమంలో ఉండే పోషకాల వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలోని అనారోగ్యాన్ని తగ్గిస్తుంది.

చరిత్రలో జనవరి 3



1921 : ప్రముఖ భారతీయ సినిమా దర్శకుడు కథా రచయిత చేతన్ ఆనంద్ జననం.(మ. 1997)

1981 : ప్రముఖ భారతీయ సినిమా నేపథ్య గాయకుడు నరేష్ అయ్యర్ జననం.

1985: రవిశాస్త్రి ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు సాధించి ఈ ఘనత పొందిన తొలి భారతీయుడిగా రికార్డు సృష్టించాడు.

1999: ఐరోపా లోని 11 దేశాల్లో కార్పొరేట్లు, పెట్టుబడుల మార్కెట్లలో యూరోను ప్రవేశపెట్టారు.

2013 : ప్రముఖ వాయులీన విద్వాంసుడు ఎం.యస్. గోపాలకృష్ణ మరణం (జ. 1931).

1831 : ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రీ ఫులే జననం. సావిత్రిబాయి ఫూలే (3 జనవరి 1831- 10 మార్చి 1897) భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని మరియు రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ ఫులే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆమె ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిబాయి భర్తతో 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసారు. ఆమె మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3 న జన్మించింది. ఆమెది రైతుకుటుంబం. సావిత్రి బాయి కుటుంబానికి తెలంగాణ ప్రాంతంతో బంధుత్వం ఉంది. వీరి బంధువులు నిజామాబాద్ జిల్లా లో బోధన్ నాందేడ్ కొండల్‌వాడి ప్రాంతంలో , అదిలాబాద్ చుట్టుపక్కల ఉన్నరు. బోధన్ ప్రాంతపు మున్నూరుకాపులు వీరికి చుట్టాలు. సావిత్రి బాయి తన 9వ యేట 12 యేండ్ల జ్యోతిరావు ఫూలెను 1840లో వివాహమాడారు. ఆ దంపతులకు స్వంత పిల్లలు లేరు. కానీ ఆ జంట యశ్వంతరావు (బ్రాహ్మణ వితంతువు కుమారుడు) ను దత్తత తీసుకున్నారు."జ్యోతీరావు ఫూలె" ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్యవర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి,12 మే 1848న దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారు.

తిరుమల చరితామృతం

నివేదిక దాచి పరువు తీశారు

నాలుగు సంవత్సరాలు కార్య నిర్వహణాధికారిగా, ఎన్నో సందర్భాలలో ఎన్నో కమిటీలకు అధ్యక్షుడుగా, దేవస్థానాల సలహాదారుగా ఆరు సంవత్సరాలు, ధార్మిక సలహామండలి అధ్యక్షుడుగా 3 సంవత్సరాలు దేవస్థాన వ్యవహారాలతో సన్నిహిత సంబంధం నాకువుంది. ఆలయ పరిపాలనావ్యవస్థ చాలా కట్టుదిట్టమైనది. హుండీలో పడిన నిధులు, ఆభరణాలు, స్వామివారికి వినియోగించే నగలు, ఇతర విలువైన వస్తువులు అన్నీ సక్రమంగా దేవస్థానం వద్ద వున్నాయి. ఏదైనా పొరపాటు జరిగితే వ్యక్తి లోపం వలన (షరాఫు కాజేయడం, అర్చకుడు తాకట్టు పెట్టడం) జరిగినా, తనిఖీలలో విషయం బయటపడక తప్పదు. వారిపై చర్యలు తప్పవు.

న్యాయమూర్తి జగన్నాథరావుగారు ఇచ్చిన నివేదికలో - పాలనావ్యవస్థ కట్టుదిట్టంగా వుందనీ, అన్ని నగలూ, ఆభరణాలూ, ఇతరాలూ భద్రంగానే వున్నాయనీ, వ్యక్తులు దోషులు కావచ్చు కాని వ్యవస్థ పటిష్టమేననీ చెప్పినా, ఆ నివేదికను ఒక సంవత్సర కాలం పాటు గోప్యంగా వుంచి, ఆలయ ప్రతిష్టకు మచ్చ తెచ్చారు. కారణం ఆ రిపోర్టు కొందరికి నచ్చకపోవటమే..!

ఇదంతా జరుగుతున్నప్పుడు, నేను దేవస్థానాల సలహాదారుగా, ధార్మిక మండలి అధ్యక్షుడుగా వున్నారు. సీనియరు అధికారులతో, పాలకమండలి సభ్యులతో ఈ విషయాలు చర్చించే అవకాశం ఉండేది. న్యాయమూర్తి జగన్నాథరావు గారి నివేదిక బయటపెట్టాలని ప్రభుత్వానికి నేను చేసిన విన్నపాలు పట్టించుకొన్నవారు లేరు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జగన్నాథరావు గారిచ్చిన నివేదిక సరిగా వాడలేని దౌర్భాగ్యస్థితి అది. బయట రోజు రోజుకి విపరీతమవుతున్న విమర్శలు..

దిగజారుతున్న దేవస్థానాల పరపతి..సామాన్య యాత్రికులలో పెరుగుతున్న అనుమానభూతాలు..!!

ఏదో ఒకటి చేసి, నిజాలు భక్తులకు తెలిపే ప్రక్రియ మొదలుపెట్టి, ఆలయప్రతిష్ఠ, ఆలయంపై భక్తులకు వుండాల్సిన నమ్మకం పునరుద్ధరించాల్సిన అవసరంపై నేను జస్టిస్ జగన్నాథరావుగారితో, మా ధార్మిక సలహామండలి



సభ్యులు శ్రీ పాత్తూరి వేంకటేశ్వరరావుగారితో చర్చించడం జరిగింది. ఆలయ పాలనావిధానంపై భక్తుల విశ్వాసాన్ని పునరుద్ధరించే నమ్మకమైన ప్రక్రియ మొదలుపెట్టాలి.

ఆలోచించి, సమాజంలో పేరు ప్రఖ్యాతులు గల వివిధ రంగాలలో నిష్ణాతులైన భక్తులను ఒక కమిటీగా ఏర్పాటు చేసి, ఆలయంలోని ఆభరణాలను, రికార్డులు, హుండీ పరకామణి విధానాలు, వాడుకలో ఉన్న నియమ నిబంధనలు క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలు ప్రజలముందుకు తెచ్చి, బయట జరుగుతున్న దుష్ప్రచారానికి అడ్డుకట్ట వేయాలన్నదే ఈ ప్రక్రియ ధ్యేయం. కార్యనిర్వహణాధికారి, పాలకమండలితో చర్చించి విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి (మన రాష్ట్రంవాడు కాదు) వాధ్వా గారి అధ్యక్షతన ఒక కమిటీని నియమించడం జరిగింది. అందులో ఒక పూర్వ కార్యనిర్వహణాధికారి విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీ వేంకటపతిరాజు, ఒక విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్.ప్రభాకరరావు, ఒక ప్రఖ్యాత పాత్రికేయుడు శ్రీ పొత్తూరి వేంకటేశ్వరరావు వున్నారు. ఈ కమిటీకి నన్ను సమన్వయకర్తగా నియమించారు. మేమందరం న్యాయమూర్తి జగన్నాథరావుగారిని సంప్రదించాం. స్వామివారి ఆలయంలో నిత్యఅలంకారానికి, విశేష అలంకారాలకు వాడే నగలు, భద్రతా అరలలోని నగలు పరిశీలించడం, వాటిని వాడిన ప్పుడు భద్రపరచినప్పుడు, భద్రతా అరలో నుండి తీసిన ప్పుడు, మళ్లీ పెట్టేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకొం టారు? ఎవరెవరు దీనికి బాధ్యులు? మరమ్మత్తులు ఎలా చేస్తారు? తరుగులు, విరుగులు ఎలా నిర్ధారిస్తారు? హుండీ లో వచ్చిన అన్ని వస్తువులు వెండి/బంగారం, ఇతరాలు ఎలా లెక్క కడతారు?ఎలా భద్రపరుస్తారు. ఎలా వేలం వేస్తారు? ఇప్పుడు అనుసరిస్తున్న విధానాలు సరిపోతాయా? కొత్తగా ఏమైనా చేయాలా? ఏయే నగల రక్షణకు ఎవరు బాధ్యులు? వీటి రక్షణకు ఎటువంటి భద్రతాఏర్పాట్లు వున్నాయి? రికార్డులు ఎలా తయారు చేస్తున్నారు? వచ్చిన ఆభరణాలు, నగలకి ఎలా విలువ కడతారు? కొన్నింటిని వేలం వేసేటట్లయితే, పారదర్శకత వుందా? ఇంకా కట్టుదిట్టం చేయాలంటే ఏం మార్పులు చేయాలి? ఇలాంటి అంశాలపై మా కమిటీ కూలంకషంగా అధ్యయనం చేపట్టింది. ఈ వాధ్వా కమిటీ సమావేశాలు, వివిధ కార్యాలయా లకు వెళ్లి చేస్తున్న తనిఖీలు, పరిశీలించిన విషయాలు వివరాలు సమన్వయం చేయడం అన్నీ ఎప్పటికప్పుడు మీడి యా ద్వారా ప్రజలకు సమాచారం అందేటట్లు కమిటీ సమ న్వయకర్తగా నేను చేశాను. దీని ఉద్దేశ్యం భక్తులలో,ప్రజల లో, మీడియాలో ఉత్సుకత పెరగాలనీ, అన్ని విషయాలపై కూలంకషంగా పారదర్శకతతో పరిశీలన జరుగుతోందనీ, నిజాలు తప్పక బయటకు వస్తాయనీ ప్రజలకు తెలియాలి.

డైరీ అందజేసిన యూటీఎఫ్ ప్రతినిధులు

శ్రీకాకుళం/సీతంపేట, న్యూస్‌లీడర్: సోమవారం ఐటి డీఏ పిఒ కు యూటీఎఫ్ ప్రతినిధులు ఆరిక భాస్కర్ రావు,కృష్ణారావు,జయప్రకాష్ డైరీ అందజేశారు. ఉ పాధ్యాయులు సమస్యలు గూర్చి పోరాటం చేస్తున్న యుటిఫ్ నాయకులకుపీ ఓ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఉత్సాహంతో పనిచేయాలని తెలిపారు. మా సమస్యలు గూర్చి సహకారం అందించినందుకు దన్యావాదాలు నాయకులు తెలిపారు.

ముస్లింల భారీ కుట్ర



బీజేపీ ఎమ్మెల్యే బన్వరీలాల్ విద్వేషపూరిత వ్యాఖ్యలు.. దుమారం వ్యాఖ్యల్ని ఉపసంహరించుకోబోనని స్పష్టీకరణ.. స్పందించని అధిష్ఠానం

జైపూర్ :

దేశంలో ముస్లిం జనాభా పెరుగుదలపై బీజేపీ శాసనసభ్యుడొకరు విద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారు. ఒక్కొక్కరూ 12-13 మంది పిల్లల్ని కంటోన్న ముస్లింలు.. 2030లోగా దేశాన్ని ఆక్రమించుకుంటారని, ఇది వారు రచించిన భారీ కుట్ర అని అని ఆరోపించారు. రాజస్థాన్‌లోని అల్వార్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే బన్వరీలాల్ సింఘాల్ ఈ మాటలు అన్నారు. కాగా, విద్వేష వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చినా, ఆయన మాత్రం వెనక్కితగ్గబోనన్నారు.

ఉప ఎన్నిక వేళ బీజేపీ విద్వేషం : రాజస్థాన్‌లోని అల్వార్ లోక్‌సభ స్థానానికి జనవరి 29న ఉప ఎన్నిక జరగనుంది. స్థానిక ఎమ్మెల్యే అయిన బన్వరీలాల్ పార్టీ తరఫున ప్రచారం నిర్వహిస్తున్నారు. తన ఫేస్ బుక్ ఖాతాలో బన్వరీ ఇలా రాసుకొచ్చారు.. "హిందువులు కట్టే పన్నులతో ముస్లింలు లబ్ధిపొందుతున్నారు. పెద్ద కుట్ర పన్నే వాళ్లు ఒక్కొక్కరూ 12-13 మంది పిల్లల్ని కంటూ జనాభాను పెంచుకుంటున్నారు. అలా 2030లోగా భారత్‌ను కైవసం చేసుకుంటారు. అప్పుడు హిందువులు ద్వితీయ శ్రేణి పౌరులుగా బతకాల్సిఉంటుంది. రాష్ట్రపతి మొదలు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు.. అన్ని పదవుల్లో ముస్లింలే ఉంటారు"

దుమారం.. : బన్వరీలాల్ విద్వేషవ్యాఖ్యలపై పెనుదుమారం రేగింది. మతవిభేధాల్ని రెచ్చగొడుతున్నారని, తక్షణమే వ్యాఖ్యల్ని ఉపసంహరించుకోవాలని నెటిజన్లు కోరారు. కానీ ఆయన మాత్రం తన వ్యాఖ్యల్ని సమర్థించుకున్నారు.

ముస్లిం జనాభా పెరుగుదలకు సంబంధించిన ఓ వీడియోను చూసిన తర్వాతే తానీ వ్యాఖ్యలు చేశానని చెప్పుకొచ్చారు. బన్వరీలాల్ వ్యవహారంపై బీజేపీ అదిష్ఠానం ప్రస్తుతానికి మౌనంగా ఉండిపోయింది.

ఏటీఎంకు వెళ్తే ఇక బాదుడే



న్యూఢిల్లీ :

సామాన్య ప్రజలపై మరో భారం పడబోతుంది. ఏటీఎం ఆపరేటర్లు, ముఖ్యంగా ప్రైవేట్ బ్యాంకులు ఏటీఎం లావాదేవీల ఇంటర్-బ్యాంకు ఛార్జీలను పెంచాలని నిర్ణయిస్తున్నాయి. ఓ వైపు డిమానిటైజేషన్, మరోవైపు నిర్వహణ వ్యయాలు పెరుగడంతో, ఈ మేరకు నిర్ణయం తీసుకోబోతున్నట్లు పేర్కొన్నాయి. ప్రైవేట్, ప్రభుత్వ బ్యాంకులతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇప్పటికే ఈ విషయంపై వేరువేరుగా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో దీనిపై చర్చించినట్లు తెలిసింది. ఇంటర్ బ్యాంక్ ఛార్జీని ఓ బ్యాంకు కస్టమర్ వేరే బ్యాంకు ఏటీఎంలను వాడుకున్నందుకు ఆ బ్యాంకుకు విధిస్తారు. దీంతో చిన్న ఏటీఎం నెట్‌వర్క్ కలిగి ఉన్న బ్యాంకులకు భారంగా మారుతోంది. వ్యయాల భారం పెరిగిపోతుంది. దీంతో బ్యాంకులు వ్యయాల్లో కొంత భాగాన్ని వినియోగదారులకు తరలించాలని ప్లాన్ చేస్తున్నాయి. ప్రైవేట్ రంగ బ్యాంకులు ఇంటర్-బ్యాంకు ఫీజులను పెంచాలని కోరుతుండగా.. కొన్ని ప్రభుత్వ



రంగ బ్యాంకులు మాత్రం దీన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికే తమ ఛార్జీలు ఎక్కువగా ఉన్నాయని, ఒకవేళ ఇంకా వీటిని పెంచితే, తమ కట్టుబాట్లను కోల్పోతామని పేర్కొంటున్నాయి. ఫీజుల పెంపుకు మరో కారణం, ఏటీఎం కంపెనీలు ప్రస్తుతం ఒత్తిడిలో కొనసాగుతుండటం అని కూడా తెలుస్తోంది. డిమానిటైజేషన్ తర్వాత డిజిటల్ లావాదేవీలు పెరిగి, ఏటీఎం వాడకం భారీగా తగ్గిపోయింది. దీంతో ఏటీఎం కంపెనీలు ఒత్తిడిలో పడిపోయాయి.

బాగా పెరిగిన డీజిల్ ధరలు



న్యూఢిల్లీ :

దేశరాజధానిలో డీజిల్ ధరలు సరికొత్త రికార్డు స్థాయిలోకి ఎగి శాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో, దేశంలో పెట్రోల్, డీజిల్, కిరోసిన్, ఇంధన ధరలు భారీగా పైకి పెరుగుతున్నట్టు తెలిసింది. ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలు ఢిల్లీలో లీటరు డీజిల్‌ను రూ.59.70కు విక్రయించినట్టు తెలిసింది. ఇప్పటివరకు ఇదే అత్యధిక స్థాయి. కోల్‌కత్తా, చెన్నైలో కూడా డీజిల్ ధరలు 2014 సెప్టెంబర్ నాటి గరిష్ఠ స్థాయిలను నమోదుచేస్తున్నాయి. ముంబైలో కూడా డీజిల్ ధరలు 2017 మార్చి నాటి స్థాయిలను నమోదుచేస్తున్నట్టు తెలిసింది.

అదేవిధంగా ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కత్తా, మిగతా నగరాల్లో పెట్రోల్ ధరలు కూడా 2017 అక్టోబర్ 3 నాటి అత్య ధిక ధరలు పలుకుతున్నట్టు వెల్లడైంది. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతుండటంతో, కస్టమర్లకు కాస్త ఉపశమనం కల్పించడానికి పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రభుత్వం అక్టోబర్ నెలలోనే ఎక్సైజ్ డ్యూటీని రూ.2 తగ్గించింది. అదే నెలలో వంటగ్యాస్‌పై నెలవారీ పెంపుదల చేపడుతున్న ధరల నిర్ణయాన్ని కూడా ప్రభుత్వం ఉపసంహరించుకుంది. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలు ఇంధన ధరలను రోజువారీ సమీక్ష చేపడుతున్న సంగతి తెలిసిందే. రోజువారీ సమీక్ష చేపట్టినప్పటి నుంచి అంతర్జాతీయంగా ధరలు పెరగడమే తప్ప తగ్గడం కనిపించలేదు. దీంతో దేశీయంగా కూడా పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరుగుతున్నాయి.

రాష్ట్రపతి నిలయం సందర్శనకు అవకాశం

ఈనెల 15 వరకు సామాన్య ప్రజలకు అనుమతి



బొల్లారం:

బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలోకి మంగళవారం నుంచి సామాన్య ప్రజలను అనుమతించనున్నారు. ఈ నెల 15 వరకు రాష్ట్రపతి నిలయాన్ని ప్రజలు సందర్శించేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు సందర్శించేందుకు అవకాశముంటుంది. అయితే సాయంత్రం 4 గంటల నుంచి ప్రవేశ అనుమతిని నిలిపివేస్తారు. రాష్ట్రపతి నిలయం చరిత్ర, ఉద్యాన వనాల వివరాలు, ఇప్పటి వరకు ఇక్కడ విడిది చేసిన రాష్ట్రపతుల వివరాలు, భవనాల నిర్మాణం, ప్రత్యేకతలు తదితర ఆసక్తికర అంశాలను వివరించేందుకు ప్రత్యేక గైడ్‌లను సైతం ఈ ఏడాది నియమించనున్నారు. నిలయం సందర్శనను తీపి గుర్తుగా మార్చుకోవడానికి సందర్శకులు కెమెరాలతో ఛాయాచిత్రాలు తీసుకోవడానికి అనుమతి ఉంటుంది. వృద్ధులు, దివ్యాంగులకు మాత్రమే వాహనాల ద్వారా నిలయంలోకి ప్రవేశం ఉంటుంది. మిగతా వారందరూ నిలయం ముందు ఉన్న మైదానంలో వాహనాలు నిలిపాల్సి ఉంటుంది. క్యాంటీన్ సదుపాయం కూడా ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి నిలయం సందర్శనకు అనుమతి ఇచ్చే సంప్రదాయనికి 2011లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ శ్రీకారం చుట్టారు.

హైదరాబాద్‌లో వరల్డ్ ఐటీ కాంగ్రెస్

హైదరాబాద్:

అంతర్జాతీయ సదస్సులు, సమావేశాలకు కేరాఫ్ అడ్ర స్‌గా నిలుస్తున్న హైదరాబాద్ మరో ప్రతిష్ఠాత్మక అంతర్జా తీయ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనున్నది. వచ్చే నెల 19 నుంచి 21 వరకు మూడు రోజులపాటు వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (డబ్ల్యూసీఐటీ) సదస్సును హైదరాబాద్ హెచ్ఐసీసీలో నిర్వహించనున్నారు. యాంప్లిఫై డిజిటల్-డిస్ట్ర ద కోర్ అనే థీమ్‌తో ఈ సదస్సు సాగనుంది. వరల్డ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ సర్వీసెస్ అలయెన్స్, భారతదేశానికి చెందిన ఐటీ, ఐటీ అనుబంధ సంస్థల వేదికైన నాస్కాం సంయుక్తంగా ఈ సదస్సు నిర్వహిస్తుండగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామిగా వ్యవహరిస్తున్నది. ఈ సదస్సులో 80 ప్రధాన దేశాలకు చెందిన 2,500 మంది ప్రతినిధులతోపాటు, కేంద్రమంత్రులు పాల్గొననున్నారు.

'సారస్'కు మళ్లీ రెక్కలు..!



బెంగళూరు:

ఇన్నాళ్లు మూలనపడిన ప్రయాణికుల విమానం సారస్‌కు మళ్లీ రెక్కలు వచ్చాయి. రెండు, మూడు వారాల్లో దీన్ని 25నిముషాల పాటు గగనయానం చేయించేందుకు బెంగళూరులోని జాతీయ వైమానిక ప్రయోగశాల (ఎన్.ఎ.ఎల్.) శాస్త్రవేత్తలు సన్నాహాలు చేస్తున్నారు. మొత్తం 14మంది కూర్చొనే సామర్థ్యాన్ని కలిగిన చిరు విమానం(నమూనా)- సారస్ సత్తాను నింగిలో పరీక్షిస్తున్నపుడు ఎనిమిదేళ్ల కిందట కూలిపోవటంతో ముగ్గురు పైలెట్లు కన్నుమూశారు. తదనంతర పరిణామాల్లో సారస్ తయారీకి తెరదించారు.

కేసీఆర్‌తో పవన్ భేటీ



హైదరాబాద్ :

జనసేన అధినేత, సినీ నటుడు పవన్ కల్యాణ్ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌తో భేటీ అయ్యారు. తొలిసారిగా ప్రగతి భవన్‌కు వచ్చిన పవన్ కల్యాణ్ కెసిఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా పవన్, కెసిఆర్ సుమారు అర గంట పాటు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రాజకీయ పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి పవన్ కల్యాణ్ రాష్ట్ర విభజనపై ఏదో ఒక సందర్భం లో తన అభిప్రాయాలు వ్యక్తం చేస్తూనే వస్తున్నారు. వివిధ వేదికలపై కలిసినా వారు ప్రత్యేకంగా భేటీ కావడం ఇదే తొలిసారి. వచ్చే సాధారణ ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో పోటీ చేస్తానని పవన్ ప్రకటించడం, కెసిఆర్‌తో భేటీ కావడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే మర్యాద పూర్వకంగానే పవన్ కెసిఆర్‌ను కలిశారని జనసేన పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర రాజకీయాలకు సంబంధించిన పలు అంశాలు వీరు చర్చించారని తెలిసింది. ఇటీవల రాష్ట్రపతి పర్యటన సందర్భంగా గవర్నర్ ఇచ్చిన విందులో వీరు కలిసి ముచ్చటించుకున్నారు. ఆ సమయంలోనే పవన్‌ను కెసిఆర్ ప్రగతి భవన్‌కు రావాలని ఆహ్వానించినట్లు తెలిసింది.

రాజధానిని కమ్మేసిన కాలుష్యం

బాణాసంచా కాల్చడంతో మరింత పెరిగిన పైనం



న్యూఢిల్లీ:

కొత్త సంవత్సరం వేళ దేశ రాజధానిలో వాయు కాలుష్యం మరోసారి పెరిగిపోయింది. పొగమంచుతో పాటు కొత్త ఏడాది సందర్భంగా బాణాసంచా కాల్చడం తో ఢిల్లీలో కాలుష్య స్థాయి 400 పాయింట్లుగా నమో దైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు తెలిపింది. సోమవారం 6 గంటల వరకు గాలిలో కాలుష్య కారకాలైన పీఎం 2.5 రేణువులు 311గా, పీఎం10 రేణువులు 471.5గా నమోదైనట్లు వెల్లడించింది. పొగమంచు ప్రభావంతో ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం 550 విమానాలు ఆలస్యం కాగా, 23 విమానాలు రద్దయ్యాయి. మరోవైపు కొత్త ఏడాది సందర్భంగా ఇండియాగేట్ వద్దకు ప్రజలు తరలిరావడంతో మధ్య సెక్రటేరియట్ మెట్రో స్టేషన్ వద్ద భారీ రద్దీ నెలకొంది. దీంతో ప్రజల్ని అదుపు చేసేందుకు పలు మార్గాలను మూసేశారు. దాదాపు 2.25 లక్షల మంది ప్రజలు సోమవారం సాయంత్రం నాటికి ఇండియా గేట్‌ను సందర్శించినట్లు పోలీసులు తెలిపారు. పొగమంచు కారణంగా మంగళవారం 20 విమానాలు ఆలస్యం కాగా, ఆరు విమాన సర్వీసులు రద్దయ్యాయి. 64 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. 24 రైళ్లను రీషెడ్యూల్ చేయగా, 21 రైళ్ల సర్వీసులు రద్దు చేశారు.

ఈ ఏడాది ఐటీలో 2 లక్షల నియామకాలు



ఆర్థిక సేవలు, మొబైల్ తయారీ, అంకురాల్లో భేష్ మానవ వనరుల నియామక సంస్థల అంచనా

ఢిల్లీ:

నూతన నియామకాల పరంగా సమాచార సాంకేతిక (ఐటీ) రంగం 2017లో నిరాశపరచినా, కొత్త ఏడాదిలో పరిస్థితులు మెరుగవుతాయని మానవ వనరుల నియామక సంస్థలు అంచనా వేస్తున్నాయి. దేశీయ ఐటీ రంగం ఈ ఏడాది 2 లక్షల మందికి కొత్తగా ఉపాధి కల్పిస్తుందని టీమ్‌లీజ్ సర్వీసెస్ అంచనా వేస్తోంది. కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం పెరగడం ఇందుకు ప్రధాన కారణమని తెలిపింది. అయితే తమ ఉద్యోగం కాపాడుకోవాలంటే నూతన నైపుణ్యాలను అభ్యసించడం కొన్ని రంగాల ఉద్యోగులకు తప్పనిసరని వివరించింది. కొన్ని రంగాల్లో మాత్రం యాంత్రీకరణ (ఆటోమేషన్) సాంకేతికతల వల్ల ఉద్యోగాలు తగ్గుతాయని పేర్కొంది. మొబైల్ తయారీ, ఆర్థిక సేవల సాంకేతికత, అంకురాల్లో అవకాశాలు బాగుంటాయని వివరించింది. ఆర్థిక సేవల రంగం మెరుగుపడటం, డిజిటల్ వ్యాపారాలు పెరగడం, డిజిటలీకరణ-యాంత్రీకరణలో పెట్టుబడులు పెరగడం వంటివి వ్యాపారాభివృద్ధికి సహకరిస్తాయని టీమ్‌లీజ్ సర్వీసెస్ ఐటీ నియామకాల విభాగం జనరల్ మేనేజర్ అల్కాధింగ్రా పేర్కొన్నారు. ఈ ఏడాది కొత్తగా ఉద్యోగాలిచ్చే సంస్థలు 20 శాతం పెరుగుతాయని, ఫలితంగా 1.8-2.0 లక్షల ఉద్యోగాలు రావచ్చని అంచనా వేశారు. డిజిటలీకరణ కోసం డిజిటల్ సాంకేతికతలో నైపుణ్యం ఉన్న 50 శాతం మంది అదనంగా అవసరమని పేర్కొన్నారు. 2030 నాటికి అంతర్జాతీయంగా కృత్రిమమేధ ఒక్కటే 23 లక్షల ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు.

మానవత్వం చాటుకున్న రైల్వే డ్రైవర్



పెద్దపల్లి, న్యూస్‌టుడే:

ఆత్మహత్య చేసుకునేందుకు రైలు పట్టాలపై పడుకున్న వ్యక్తిని కాపాడేందుకు రైలు చోదకుడు సూపర్‌ఫాస్ట్ రైలును ఆపి మానవత్వాన్ని చాటుకున్న ఉదంతమిది. ఈ అరుదైన ఘటనకు పెద్దపల్లి జిల్లా వేదికైంది. మానకొండూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన ఎరుకల సత్యరవీందర్‌గౌడ్‌కు పదహారేళ్ల కిందట శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామానికి చెందిన శోభారాణితో వివాహమైంది. కుటుంబంలో కలతల కారణంగా దంపతులు పదిహేనేళ్లుగా వేర్వేరుగా ఉంటున్నారు. ఇటీవల ఆస్తి పంపకాల విషయంలోనూ గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో జీవితంపై విరక్తి పెంచుకున్న ఆయన ఆత్మహత్య చేసుకోవాలన్న నిర్ణయానికొచ్చాడు. సోమవారం చివరిసారిగా భార్యను చూసేందుకు కూనారం వెళ్లాడు. ఆమె లేకపోవడంతో.. కుమారుణ్ని కలిశాడు. తర్వాత గొల్లపల్లి రైల్వేగేటు సమీపంలో పట్టాలపై పడుకున్నాడు. కాజీపేట నుంచి బల్లార్షా వైపు వెళుతున్న కేరళ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ దూరం నుంచి గమనించి సమీపంలో రైలు ఆపాడు. బాధితుణ్ని అటుగా వెళ్తున్న స్థానికులకు అప్పగించాడు. కదులుతున్న రైలు కింద పడేందుకు మరోసారి యత్నించిన సత్యరవీందర్‌గౌడ్‌ను స్థానికులు అడ్డుకుని బంధువులకు అప్పగించారు.

వినియోగదారుల హక్కుల

'జనం' ప్రత్యేక సంచిక విడుదల



విజయవాడ :

వినియోగదారుల రక్షణ చట్టం, తీర్పులు, ఉత్తర్వులపై 'జనం' మాస పత్రిక జాతీయ వినియోగదారుల దినోత్సవ ప్రత్యేక సంచికను తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ధరలు పర్యవేక్షణ, వినియోగదారుల వ్యవహారాలు, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర నీటిపారుదల, జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విడుదల చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పుల్లారావు మాట్లాడుతూ విషయ పరిజ్ఞానం ఉంటే ఎవరిమీదా ఆధారపడకుండానే సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. ఆన్‌లైన్ వినియోగదారులు వినియోగదారుల చట్టం పరిధిలోకి వస్తారు. వస్తువులను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసి మోసపోయిన బాధితులు 'వినియోగదారుల ఫోరంను ఆశ్రయించి న్యాయం, నష్టపరిహారం పొందవచ్చన్నారు. ఇందుకోసం వినియోగదారుల సంఘాలు విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పత్రిక మేనేజింగ్ ఎడిటర్ కాండ్రేగుల వెంకటరమణ, రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ జె.ఆర్.పుష్పరాజు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, జిల్లా పరిషత్ ఛైర్మన్ గద్దే అనురాధ, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ జి.రవిబాబు, పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.రామ్‌గోపాల్, కృష్ణా జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ విజయ క్రిష్ణన్, వినియోగదారుల ఫోరాల అధ్యక్షులు, ఫుడ్ కమిషన్ సభ్యులు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

దర్బారులో తగ్గిన అర్జీలు



శ్రీకాకుళం/సీతంపేట, న్యూస్‌లీడర్:

సీతంపేట ఐటిడిఎ శంకరన్ సమావేశమందిరంలో పీవో ఎల్.శివశంకర్ ఆధ్వర్యంలో దర్బార్ నిర్వహించారు.నూతన సంవత్సరం కావడముతో పీవో కేకు కట్ చేసి సిబ్బందికు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం గిరిజనులు పివోకు అర్జిలు తీసుకున్నారు. పెదరామకు చెందిన కె.మాధానమోహను వైద్య ఖర్చులు గూర్చి , పనుకువలసకు చెందిన జి.లక్ష్మీకాంతం ఇల్లు మంజూరు గూర్చి భుర్జిగూడకు చెందిన వెంకటరావు ఆర్థికసహాయం గురించి, బెన్నాడుగూడకు చెందిన ఎస్.రంగయ్య లోను గురించి దర్బారులో దరఖాస్తు చేసుకున్నారు.కొత్త సంవత్సరం కావడముతో గ్రీవెన్సుకు గిరిజనులు తక్కువగా హాజరయ్యారు ఈ కార్యక్రమములో ఏవో ఆనందరావు,ఎపిడీ లక్ష్మి, రావనమ్మ, పీఏవో భవాని శంకర్ పాల్గున్నారు.

ఇంగ్లీష్ టీచర్ కావలెను

విజయనగరం జిల్లా ఎస్పీ జి. పాలరాజు, ఐ.పి.ఎస్.,



విజయనగరం, న్యూస్‌లీడర్:

విజయనగరం జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కంటోన్మెంటులో నడపడుతున్న శార్వాణీ పోలీస్ సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేసేందుకు ఆసక్తిగల అభ్యర్థులకు ఈ నెల 5వ తేదీన మౌఖిక పరీక్ష నిర్వహించనున్నట్లుగా జిల్లా ఎస్పీ జి. పాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు డిగ్రీ గాని పోస్టుగ్రాడ్యుషన్ ఉత్తీర్ణులై, ఆంగ్ల పరిజ్ఞానం కలిగి, ఆంగ్లంలో 7వ తరగతి వరకు విద్యార్థులకు పాఠాలను బోధించగలిగే నైపుణ్యం ఉండాలన్నారు. బి.ఈడీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ప్రాధాన్యత కల్పించబడుతుందన్నారు. ఆసక్తికలిగిన అభ్యర్థులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో 5వ తేదీ ఉదయం 10.30 గం॥లకు మౌఖిక పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కావున, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతలు తెలిపే ఒరిజినల్ ధృవపత్రాలను, ఒక జత జెరాక్స్ కాపీలను తీసుకొని నేరుగా మౌఖిక పరీక్షకు హాజరుకావచ్చును జిల్లా ఎస్పీ జి. పాలరాజు తెలిపారు.

పీఎఫ్ జమ చేయని ఆర్టీసీ

16 నెలలుగా రూ.400 కోట్లు బాకీ సమన్లు పంపిన భవిష్యనిధి అధికారులు

హైదరాబాద్: కార్మికుల భవిష్యనిధి ఖాతాల్లో జమ చేయాల్సిన సొమ్మును ఆర్టీసీ తన ఖజానాలో వేసుకుంది. 16 నెలల సొమ్ము రూ.400.67 కోట్లను సంస్థ అవసరాలకు వినియోగించుకుంది. పీఎఫ్ అధికారులు సమన్లు జారీ చేయడంతో ఈ వ్యవహారం వెలుగుచూసింది. తెలంగాణలోని సుమారు 54 వేల మంది ఆర్టీసీ కార్మికుల నుంచి ఆర్టీసీ ప్రతి నెలా పీఎఫ్ వసూలు చేస్తుంది. దీనికి మరో అంత మొత్తాన్ని యాజమాన్యం కలపాలి. యాజమాన్య వాటాలో 8.33 శాతాన్ని కార్మికుల పింఛను పథకానికి చెల్లిస్తారు. మిగిలిన సొమ్మును కార్మికుల వాటాకు కలిపి పీఎఫ్‌కు జమ చేయాలి. ఈ మొత్తాన్ని ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేసి దానిలో జమ చేసే వెసులుబాటును పీఎఫ్ శాఖ ఆర్టీసీకి ఇచ్చింది. అయితే పింఛను పథకం సొమ్మును చెల్లిస్తున్నా.. మిగిలిన మొత్తాన్ని ట్రస్ట్ ఖాతాల్లో జమ చేయకుండా సంస్థ అవసరాల కోసం వాడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పీకల్లోతు అప్పుల్లో ఉన్నప్పుడు మొదలైన ఈ పద్ధతి ఇటీవల కాలంలో ఆర్థికంగా ఆర్టీసీ కుదుటపడుతున్నా కొనసాగుతుండడం గమనార్హం. ట్రస్ట్‌లో సొమ్ము జమ కావటం లేదని గుర్తించిన పీఎఫ్ అధికారులు లేఖలు రాసినా ఆర్టీసీ పట్టనట్లుగానే వ్యవహరిస్తోంది.

సమన్లతో హడావుడి: 2016 సెప్టెంబరు నుంచి ఇప్పటి వరకు జమ చేయాల్సిన రూ.400.67 కోట్లు ట్రస్ట్ ఖాతాలో జమ కాలేదని గుర్తించిన పీఎఫ్ శాఖ ఆర్టీసీకి సమన్లు జారీ చేసింది. కార్మికుల హాజరుపట్టీ, నగదు పుస్తకాలతో వ్యక్తిగతంగా హాజరుకావాలని పేర్కొంది. 16 నెలలుగా పీఎఫ్ చెల్లించకపోవటం ఆర్టీసీ దివాళాకోరుతనానికి నిదర్శనమని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు విమర్శించారు.

ఏపీఎస్ఈబీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఏపీఎస్ఈబీ ఇంజనీరింగ్ అసోసియేషన్ 2018 నూతన డైరీ, క్యాలెండర్‌ను ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ హెచ్.వై.దొర ఆయన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ సెక్రటరీ జి.సత్యనారాయణ, ఆర్గనైజేషన్ సెక్రటరీ బి.కె.నాయుడు, వైజాగ్ బ్రాంచి సెక్రటరీ బి.సింహాచలం నాయుడు, విశాఖ జిల్లా సెక్రటరీ పూడి హరి, జనరల్ సెక్రటరీ సుమ కళ్యాణి, టీవీ.సూర్య ప్రకాష్, ఏఈలు, డీఈలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి ప్రాధాన్యత

పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు



బాధితురాలికి చెక్కు, ఉత్తర్వులు అందజేస్తున్న గణబాబు

ఎన్ఏడీ,న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 40 వార్డు మహారాణి వీధిలో నివాసం ఉంటున్న కీశెట్టి రాజు హత్యకు గురి కావడంతో అయన భార్య స్వర్ణకుమారికి రూ.80వేలు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుదు గోపాలపట్నం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గణబాబు చెక్కు, ఉత్తర్వులను బాధితులకు అందజేశారు .కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ధృడ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ సహాయాన్ని అందచేశామని ఎమ్మెల్యే తెలిపారు .ఆరోగ్యమే మహాభాగ్య మని ఆరోగ్యవంతమైన సమాజంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. శారీ రకంగా మానసంకంగా ఆరోగ్యం ఉంటేనే ఉల్లాసంగా ఉత్సాహంగా జీవించగలమని ఎమ్మెల్యే అన్నారు .ఈకార్యక్రమంలో కార్యక్రమంలో వార్డు టిడీపీ వార్డు కార్యదర్శి సరం జ్ఞానేశ్,జన్మభూమి కమిటీ సభ్యులు, పాల్గొన్నారు

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి



ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తికి శుభాకాంక్షలు అగనంపూడి చెబుతున్న టీఎస్‌టీయూసీ నేతలు

అగనంపూడి, న్యూస్‌లీడర్ : తెలుగదేశం ప్రభుత్వ ప్రజలకు ఇచ్చిన హామీలు అంకిత భావతంతో పనిచేస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. అగనంపూడి ప్రాంత టీఎస్‌టీయూసీ నాయకులు కరణం సత్యారావు, బలిరెడ్డి సత్యనారాయణ, దొక్క రమేష్ సురేష్‌కుమార్ ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు అగనంపూడి ప్రాంతానికి ఆర్ఈసీఎస్ చైర్మన్ పదవి కల్పించాలని, లంకెలపాలెం వ్యవసాయ సహకార సంఘం సభ్యులకు రైతురుణాలు మాఫీ చేయాలని, శనివాడ నిర్వాసితులకు ఇళ్లు, అగనంపూడి టోల్‌ప్లాజ్ తరలించడానికి సహకరించాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తు పేదవారి సంక్షేమంగా టీడీపీ ప్రభుత్వం అంశాల వారిగా కృషిచేస్తుందని అన్నారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

డ్వాక్రా ఉత్పత్తులకు మంచి ఆదరణ లభిస్తుంది



సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నృత్యాలు చేస్తున్న యువత

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానం వేదికగా నిర్వహిస్తున్న అఖిల భారత డ్వాక్రా బజార్ వైవిధ్య ఉత్పత్తుల విశిష్ట వేదికగా నిలుస్తోంది. సరస్ డ్వాక్రాబజార్‌లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అద్యంతం అలరించాయి. ప్రతీ సంవత్సరం ఏయూ వేదికగా నిర్వహిస్తున్న అఖిల భారత డ్వాక్రా బజార్ విజయవంతం అవుతోందని నిర్వాహకులన్నారు. రానున్న రెండు రోజుల్లో మరింత విక్రయాలు జరుగుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. స్వయం సహాయ బృందాలు తయారు చేసిన ఉత్పత్తులకు విశాఖ వాసుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. విశాఖ ప్రజల సహృదయతకు ఇది నిదర్శనమన్నారు. స్వయం సహాయ బృందాల సభ్యులు తయారు చేస్తున్న ఉత్పత్తులు ,కళాకారులు నైపుణ్యాలను నిదర్శనంగా నిలుస్తున్నాయి. దేశం నలుమూలల నుంచి 350 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు దీనిలో పాల్గొన్నారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 300కుపైగా స్టాల్స్‌లో జనవరి 3వ తేదీ వరకు వస్త్ర, హస్తకళ, ఆహార ఉత్పత్తుల ప్రదర్శన విక్రయాలు జరుపుతాయని భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు

ఈ ఏడాది కాంగ్రెస్‌కు అన్నీ శుభపరిణామాలే

ద్రోణంరాజు శ్రీనివాసరావు



ద్రోణంరాజు శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు చెబుతున్న బెహరాభాస్కరరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ కాంగ్రెస్‌కి 2018లో అన్నీ శుభపరిణామాలేనని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ద్రోణంరాజు స్వగృహంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు, మహిళా అధ్యక్షురాలు పేడాద రమణి కుమారి ఆయన చేత కేక్ కట్ చేయించి సాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు మాట్లాడుతూ గత ఏడాది చివర రాహులగాంధీ ఏఐసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి పార్టీ పటిష్ఠతకు దృష్టిసారించారని తద్వారా పార్టీకి ఈ సంవత్సరం శుభకరంగా ఉంటుందని అన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడి వలె పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలిపినవారిలో అఖిల భారత యువజన కాంగ్రెస్ ఎన్నికల అధికారి వేగి వెంకటేష్, నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంపర సత్తిబాబు, లీగల్‌సెల్ నాయకుడు పజ్జిపర్తి శ్రీనివాసరావు, బీసీ సెల్ చైర్మన్ కొణతాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు జగ్గపల్లి అప్పలరాజు, తోట దుర్గారావు, గొంపా గోవిందరాజు, బండారు శ్రీనివాసరావు, ముప్పిడి గౌరీప్రసాద్, మాజీ కార్పొరేటర్లు నగర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

పీఆర్ఎస్ఐలో నూతన సంవత్సర వేడుకలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ అఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్ నూతన సంవత్సర వేడుకలు విశాఖయాడ్స్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చాప్టర్ అధ్యక్షులు ప్రొఫెసర్ ఉ.వి.ఆర్. మూర్తి పాల్గొన్నారు.పీఆర్ఎస్ఐ దక్షిణ భారత ఉపాధ్యక్షులు యు.ఎస్.శర్మ కేట్ కట్ చేసారు. ఈ సందర్భంగా ఇటీవల విశాఖలో నిర్వహించిన 39వ జాతీయ పౌర సంబంధాల సదస్సు నిర్వహణ విజయవంతం చేసిన సొసైటీ కార్యవర్గాన్ని పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో చాప్టర్ కార్యదర్శి పీఎల్‌కే.మూర్తి, విజయప్రసాద్, విక్రమ్‌కుమార్,ఏ.గోవిందరావు, పి.గోవిందరావు పాల్గొన్నారు.

తుంగ్లాంలో జన్మభూమి- మాఊరు

గాజువాక: న్యూస్‌లీడర్ రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ పథకాలు నేరుగా ఉందించేందుకు ప్రవేశపెట్టిన కార్యక్రమమే జన్మభూమి- మాఊరు అని స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం 59వ వార్డు తుంగ్లాంలో 5 వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జెడ్పీ ఆర్ సోమన్నారాయణ అధ్యక్షతన ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాదారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల జన్మభూమి- మాఊరు కార్యక్రమమని ఆయన తెలిపారు. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చేసే క్రమంలో ప్రజలను భాగసామ్యం చేసే కార్యక్రమం జన్మభూమి అని తెలిపారు. ప్రభుత్వ పథకాలు లబ్దిదారులకు అందించాల్సిన భాద్యత అటు అధికారులు, ప్రజా ప్రతినిదులమైన తమపై ఉందని తెలిపారు. నేటి నుండి 12వ తేదీ వరకూ గాజువాకలో ఉన్న అన్నివార్డుల్లో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జన్మభూమి కార్యక్రమాలు పండుగలా నేడు ప్రారంభమైయ్యాయని తెలిపారు. అన్నిశాఖల అధికారులూ సభలో ఉంటారని వారి ద్వారా ప్రజలకున్న సమస్యలు సరిస్కారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కార్యక్రమం ప్రత్యేక అధికారి డి సకలా రెడ్డి, గాజువాక తాహశీల్దార్ వేణుగోపాల్, ఎయంహెచ్ఓ జయరాం, కాకి గోవిందరెడ్డి, వివిధ శాఖల అధికారులు, వార్డు ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.



జన్మభూమి కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా

షిప్ యార్డ్ సీఎండీని కలిసిన విశ్రాంత ఉద్యోగులు



మల్కాపురం, న్యూస్‌లీడర్ నూతన సంవత్సరం 2018 ని పుస్కరించుకొని షిప్ యార్డ్ విశ్రాంతి ఉద్యోగులు మల్కాపురం 48 వార్డు వెంకన్నపురం నందు సీఐటీయూ ఆఫీస్ లో అత్యయ సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఐటీయూ డివిజన్ అధ్యక్షుదు హుసేన్ అధ్యక్షత వహించారు విశ్రాంతి ఉద్యోగులు ఒక్కరికి ఒక్కరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు మన బకాయిలు సమస్యలు మీద చర్చించారు .అనంతరం షిప్ యార్డ్ సీఎండీ కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.తనుకు రావలసన బకాయిలు గూర్చి అడిగ్గా 15 రోజులో ఈ విషయంపై వివరణ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి సత్యానందం. తాతారావు , కె.నూకరాజు ప్ , కె.వెంకటే శ్వరరావు పి. ఎల్లారావు అధిక సంఖ్యలో షిప్ యార్డ్ విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు

గాజువాక,న్యూస్‌లీడర్ పేదప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుఖాణాల ద్వారా అందిస్తున్న సరుకులు సక్రమంగా అందించాలని రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఎల్‌బి వెంకటరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం పెదగంట్యాడ మండలం గొడ్డివాని పాలెంలో ఉన్న పలు రేషన్ దుఖాణాలను తనిఖీ చేసారు. కమీషన్ సభ్యుల వెంట సర్కిల్-3 ఏఎస్ఓ భీంశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టంగా రేషన్ దుఖాణాలను అమలు చేస్తుందని, సరుకు సక్రమంగా ఉండాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దుఖాణాల్లో తనిఖీలు జరుగుతున్నాయని తెలిపారు.

సంత్ నిరంకారీ మిషన్‌లో నూతన సంవత్సర వేడుకలు

అక్కయ్యపాలెం, న్యూస్‌లీడర్ : అక్కయ్యపాలెంలో సంత్ నిరంకారీ మిషన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీరిపూరి ప్రేమ్‌జీ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ గడచిన సంవత్సరం అంతా మంచిగా జరిగిందని అలాగే ఈ సంవత్సరం కూడా మంచే జరగాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేసారు. ఈ కార్యక్రమంలో పీవీరావు, రత్నాకర్, సత్యనారాయణరాజు, గద్దిపల్లి రాము, ఎ.గణేష్, రుషికొండ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి చంద్రన్న బాండ్లు పంపిణీ



బీమా బాండ్లు అందజేస్తున్న జాకీరుద్దీన్

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ : స్థానిక జీవీఎంసీ 40వ వార్డులో ఇంటింటికి ప్రధానమంత్రి, చంద్రన్న బాండ్ల పంపిణీ కార్యక్రమం జ్యోతి నగర్ వార్డు కార్యాలయంలో మంగళవారం జరిగింది .వార్డు తెలుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రానా ప్రతాపనగర్ ,మహారాణి వీధి జ్యోతినగర్ తదితర ప్రాంతాల వారికీ ఈ బాండ్లు పంపిణి చేసారు.బడుగు , బలహీన వర్గాలకు అనుకూలంగా ఈ బాండ్లు బీమా ఎంతో అవసరమని ఈ కార్యక్రములో పాల్గొన్న టీడీపీ వార్డు అధ్యక్షుడు డా " ఎం .డి జాకీరుద్దీన్ అన్నారు .వార్డులో 4534 మందికి ఈ బాండ్లు మంజూరయ్యాయని అన్నారు .ఈ కార్యక్రములో వార్డ్ బీజేపీ అధ్యక్షుడు కాళ్ళ అదిబాబు , కొలుసు సత్యారా వు , బాను , సిఓ జగదీశ్వరి స్థానిక మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు

జన్మభూమిని జయప్రదం చేయాలి

గోపాలపట్నం, న్యూస్‌లీడర్ : జన్మభూమి, మాఊరు కార్యక్రమాలు ప్రతి రోజు పశ్చిమ నియోజక వర్గంలో వున్న వార్డుల్లో 2గంటల నుంచి 4గంటల వరకు జరుగుతాయని ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నగర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బాలసుబ్రమణ్యం జన్మభూమి – మాఊరు కార్యక్రమాల వివరాలను వివరించారు.

ప్రతి ఒక్కరు విషయ పరిజ్ఞానం పెంచుకోవాలి



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

ఆరిలోవ, న్యూస్‌లీడర్ : స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్, ఆరిలోవలో నూతన సంవత్సర ఆహ్వాన వేడుకలు అత్యంత ఉత్సాహంగా, ఉల్లాసంగా జరిగాయి. ఆటపాటలతో, నృత్యలతో, శిక్షణ పొందుతున్న యువతీ యువకులు సందడి చేశారు. ఈ సందరరేగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇన్‌చార్జి సి.వి.ఎస్.దాసు మాట్లాడుతూ శిక్షణ పూర్తిచేసుకుని, తగిన ఉద్యోగాలు పొంది అసలైన జీవితంలోకి అడుగిడే 2018 సంవత్సరాన్ని ప్రతి ఒక్కరికి తప్పక గుర్తుంచుకోవాలని, ఇకపై బతుకుబాట పూలదారి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు విషయ పరిజ్ఞానం పెంచుకుని క్రమశిక్షణ సమయ పాలన పాటిస్తే విజయం తప్పక వరిస్తుందని అన్నారు. విద్యార్థులు కూడా ఆ దిశగా అడుగులు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జయప్రకాష్, సల్మ, రవి, నవాజ్ 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



అనాథలకు ఆహారం అందిస్తున్న దృశ్యం

గాజువాక, న్యూస్‌లీడర్ సమాజంలో నిరాదరణకు గురౌతున్న వారికి చేయూతనిచ్చే కార్యక్రమాన్ని చేపట్టి వారిని అన్నివిదాలా ఆదుకోవాలని ఉక్కు ఉద్యోగి 54వ వార్డు తెదెపా ప్రచార కార్యదర్శి నల్లమోతు లోకేష్ తెలిపారు.

ఉక్కు ఉద్యోగుల ఉదారత

కార్యక్రమంలో బాగంగా మంగళవారం శీలానగర్‌లో గల అనాధ ఆశ్రమంలో నివాసం ఉంటున్న చిన్నారులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మద్యాహ్న బోజనం ఏర్పాటుతో పాటుగా వారికి కావలసిన అవసరాలకు చెందిన వస్తువులు అందించారు. అనాధాశ్రమాల్లో చదువుతున్న పిల్లలను ఉన్నత చదువులు చదివించే కార్యక్రమాలు ప్రతీ ఒక్కరూ తీసుకోవలసిన ఆవస్యకత ఉందని తెలిపారు. సమాజంలో పేదలు ఉండటం సహజమని, అనాదులు ఉండకుండా వారిని ఉన్నత స్థానంలో చేర్చే ప్రక్రియను నేతలు భుజాన వేసుకోవాలని తెలిపారు. రానున్న రోజుల్లో తాము మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి శ్రీనివాసరావు,యర్రా మధులత, తదితరులు పాల్గొన్నారు.

వైజాగ్ ఫిలిం సొసైటీ ఉచిత సినిమా ప్రదర్శనలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈనెల 6న ఆస్కార్ నామినేషన్‌లలో చోటు దక్కించుకున్న హిందీ చిత్రం న్యూటన్‌ను ద్వారకానగర్‌లో గల పౌర గ్రంథాలయంలో ప్రదర్శించనున్నట్టు వైజాగ్ ఫిలిం సొసైటీ గౌరవ కార్యదర్శి నరవ ప్రకాష్‌రావు ఒక ప్రకనటలో తెలిపారు. అలాగే ప్రముఖ గాయకుదు సైగల్ 71వ వర్ధంతిని పురస్కరించుకుని నెల 20వ తేదీన షాజహాన్ సినిమా, 27వ తేదీన రేలంగి, ఎస్.వి.రంగారావుపై రూపొందించిన డాక్యుమెంటరీ చిత్రాల ప్రదర్శించ నున్నట్టు ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9052954800 నెంబర్‌కు సంప్రదించాల్సిందిగా కోరారు.



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల మరియు మానిసిక వికలాంగులకు పళ్ళు పంచి పెట్టిన శ్రీ వెలగపూడి రామకృష? బాబు గారు. ఈ కార్యక్ర.మంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు
– న్యూస్‌లీడర్, విశాఖపట్నం

చంద్రన్న బీమా అందజేత



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ : జీఎంసీ 40వ వార్డులో మర్రిపాలెం శ్రీహర్షనగర్ నివాసం ఉంటున్న మొహమ్మద్ హుస్సైన్ (47) ఇటీవల అనారోగ్యముతో మృతి చెందారు .ఈ మేరకు ప్రభుత్వం నుండి మంజూరైన బీమా సహాయం 5వేల రూపాయలకు బీమా మిత్ర సభ్యురాలు పద్మజ అంధ చేసారు . అదే విధంగా ఇటీవలి పరశురాములు (65) ప్రమాదశాత్తు మరణించడంతో అయన భార్య నారాయణమ్మకు రూ.5000లు అందచేశారు .ఈ సందర్భముగా కార్యక్రములో పాల్గొన్న వార్డ్ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ఎండీ జాకీరుద్దీన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రమాద బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఎల్లప్పుడు ముఖ్యమంత్రి బీమా అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో కొలుసు సత్యారావు, బాను , సిఓ జగదీ శ్వరి స్థానిక మహిళలు కార్యకర్తలు జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

40వ వార్డులో పింఛన్ల పంపిణీ

ఎన్ .ఏ .డీ (న్యూస్ లీడర్)–స్థానిక జీవీఎంసీ 40 వార్డ్ జ్యోతినగర్ డా " జాకీరుద్దీన్ పెన్షన్లు అందచేశారు . ముఖ్యంగా మహారాణి వీధి రాణా ప్రతాప్ నగర్ తదితర ప్రాంతాల వారికి ఈ పెన్షన్లు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు వర్గాల వర్గాలకు తెలుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటదని తెలిపారు .కొలుసు సత్యారావు , బాను , సిఓ జగదీశ్వరి స్థానిక మహిళలు కార్యకర్తలు పాల్గున్నారు .



బీమా బాండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

డివైఎఫ్ఐ క్యాలండర్ ఆవిష్కరణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య గ్రేటర్ విశాఖ నగర కమిటీ క్యాలండర్ ప్రారంభించింది ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు యుఎస్ఎన్ రాజు కొత్త సంవత్సరంలో యువకుల సమస్యలు పరిష్కారం కావాలని కోరుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నూతన సంవత్సరంలో అమలు చేయాలని కోరారు. దేశ అభివృద్ధికి యువత ముందుకు రావాలని, సమస్యల పరిష్కారం కోసం జరిగే ఉద్యమాలలో యువత కలసి రావాలని, భవిష్యత్‌లో ఉమ్మడి కార్యచరణతో ముందుకు వెలతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు జి.ప్రియాంక,కె.పృధ్వి పాల్గొన్నారు.

మోదీ దూకుడుతో పాక్‌కు దడ



ఇస్లామాబాద్: అంతర్జాతీయ దౌత్య సంబంధాలను కొనసాగించడంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ విజయం సాధించారని పాకిస్తాన్ మాజీ సైనిక పాలకుడు జనరల్ పర్వేజ్ ముషారఫ్ అభిప్రాయపడ్డారు. మోదీ దౌత్యనీతి తమ దేశానికి శాపంగా మారిందని ముషారఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ అనుసరించిన విధానాలు.. పాక్‌ను అంతర్జాతీయ స్థాయిలో దోషిగా నిలబెట్టాయని అన్నారు.

పాకిస్తాన్ న్యూస్ ఛానల్ ఇచ్చిన ఇంటర్వ్యూలో ముషారఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అందులో భాగంగా ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. అంతర్జాతీయ దౌత్య విధానాలు అవలంభించడంలో మోదీతో తమ నేతలు పోటపడలేకపోయారని అన్నారు. ప్రస్తుతం పాక్ ప్రభుత్వం నిష్క్రియా పరమైన దౌత్య విధానాలను అనుసరిస్తోందన్నారు. ప్రణాళిక లేని దౌత్య విధానాల వల్ల అంతర్జాతీయ ప్రపంచం నుంచి పాకిస్తాన్ దూరం జరిగిందని అన్నారు.

'పాకిస్తాన్‌కు అంతర్జాతీయ స్థాయిలో గౌరవం ఉందా? మన దౌత్య విధానం భారత ప్రధాని నరేంద్ర మోదీ కన్నా దూకుడుగా ఉందా? నరేంద్ర మోదీ అంతర్జాతీయంగాక్త మన దేశాన్ని ఏకాకి చేయడం నిజం కాదా? ఇప్పటివరకూ కులభూషన్ జాదవ్‌ను గూఢచారిగా భారత్ గుర్తించలేదు..

అటువంటి పరిస్థితుల్లో పాకిస్తాన్ మాత్రం లష్కరే తోయిబాను ఉగ్రసంస్థగా ఎందుకు గుర్తించింద'ని ముషారఫ్ ప్రశ్నించారు. నరేంద్ర మోదీ అనుసరిస్తున్న దూకుడుతో కూడి న దౌత్య విధానాలను పాకిస్తాన్ పాలకులు అనుసరించలేకపోవడం వల్ల నేడు పరిస్థితుల్లో మార్పులు వచ్చాయన్నారు.

థాయ్‌లాండ్‌లో భారత్-పాక్ రహస్య భేటీ




ఇస్లామాబాద్: దాయాది దేశం పాకిస్థాన్‌తో భారత్ రహస్యంగా చర్చలు జరిపిందా అంటే అవుననే అంటున్నాయి పాక్ వర్గాలు. ఇరు దేశాల జాతీయ భద్రతా సలహాదారులు థాయ్‌లాండ్‌లో రహస్యంగా భేటీ అయ్యారని పాక్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి సోమవారం వెల్లడించారు. ఈ మేరకు డాన్ వార్తా పత్రిక ఓ కథనంలో పేర్కొంది.'డిసెంబరు 27న పాకిస్థాన్ జాతీయ భద్రతా సలహాదారు రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ నజీర్ ఖాన్ జానువా, భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ థాయ్‌లాండ్‌లో సమావేశమయ్యారు. ఆ భేటీ బాగా జరిగింది. ధోబాల్ చాలా స్నేహపూర్వకంగా, సానుకూలంగా మాట్లాడారు' అని పేరు చెప్పడానికి నిరాకరించని సదరు అధికారి వెల్లడించారు. ఈ సమావేశం చాలా ఉపయుక్తంగా ఉందని.. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలను బలోపేతం చేస్తోందని సదరు అధికారి అన్నారు.కుల్‌భూషణ్ జాదవ్, అతడి కుటుంబసభ్యుల భేటీ విషయమై ఇటీవల ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఈ రహస్య భేటీ వార్త సంచలనం రేకెత్తిస్తోంది. అయితే దీనిపై భారత అధికారుల నుంచి ఇంకా స్పందన రాలేదు.

అమెరికా రుణం కోసం పాక్ కొత్త నాటకం

లాహోర్: ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవడం లేదంటూ ఇప్పటికే పాకిస్థాన్‌పై అమెరికా గుర్రుగా ఉంది. ఈ నేపథ్యంలోనే పాక్‌కు యూఎస్ నుంచి వచ్చే 25 5 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయా న్ని నిలిపివేసే యోచనలో ఉంది. దీంతో మేలుకున్న పాక్ కంటి తుడుపు చర్యలు చేసేందుకు ప్రయ త్నిస్తున్నట్లు సమాచారం. ముం బయి పేలుళ్ల ప్రధాన సూత్రధారి, అంతర్జాతీయ ఉగ్రవాది హాఫీజ్ సయీద్ ఆస్తులను జప్తు చేసేం దుకు రహస్యంగా ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు సమాచారం. పాక్ ప్రభుత్వానికి చెందిన ముగ్గురు అధికారుల సమక్షంలో ఈ ప్రణాళిక రహస్యం రూపు దిద్దుకుంటున్నట్లు ఓ ఉన్నతాధికారి తెలిపారు. సయీద్‌కు ఉగ్రవాద సంస్థ జమాత్-ఉల్-దవా (జేయూ డీ), ఫలాఫ్-ఈ-ఇన్సా నియత్ ఫౌండేషన్(ఎఫ్ఐ ఎఫ్)కు చెందిన ఆస్తుల ను స్వాధీనం చేసుకోవాలని పాక్ అధికారులు యోచిస్తు న్నారట.

అంతా జడ్జీలే అయితే ప్రేక్షకులు ఎవరు?



పద్మావతి రిలీజ్ కాబోతోంది! ఎప్పుడు అనేది తర్వాత. ఇప్పుడైతే సెన్సార్‌బోర్డు ఓకే చేసింది. యు.ఎ. సర్టిఫికెట్ ఇచ్చేసింది. పెద్దలు చూడొచ్చు. పిల్లలూ చూడొచ్చు. మరి ఇప్పటి వరకు గొడవ గొడవ చేసినవాళ్లు చూడొద్దా? చూడొచ్చు. వాళ్ల కోసమే బోర్డు కొన్ని సీన్స్‌ని కట్ చేయిస్తోంది. కొన్ని అంటే ఓ 26. పేరును కూడా మార్చాలట! 'పద్మావత్' అని! అంతేకాదు, సినిమా స్టార్ట్ అయ్యే ముందు, మధ్యలో కొన్ని సీన్లు వచ్చినచోట 'డిస్‌క్లెయిమర్' పెట్టమంది. అంటే.. ఇవి మా బుద్ధికి పుట్టినవి కావు. అక్కణ్ణుంచి, ఇక్కణ్ణుంచి తీసుకున్నవి మాత్రమే అని.ఇవన్నీ చేశాక, మళ్లీ సెన్సార్ టీమ్ అంతా ఒకసారి కలిసి సినిమాను చూస్తుందట. ఆ తర్వాత మాత్రమే భన్సాలీని పిలిచి, 'ఇదిగో బాబూ.. సర్టిఫికెట్. ఇక నీ సినిమా ఆడించుకో' అని చెప్తుందట. భన్సాలీ ఇవన్నీ చేస్తాడా? లేక లీగల్‌గా ఫైట్ చేసి తన 'పద్మావతి'ని చెక్కుచెదరకుండా ప్రదర్శించుకుంటాడా? అదేం తెలియడం లేదు. నిర్మాతలు కూడా కారాలు మిరియాలు నూరుతున్నారు. రిలీజ్‌కు ఓకే చెప్పి, కొన్ని షరతులు పెట్టిన సెన్సార్‌బోర్డు రోజుకో న్యాయ నిర్ణేతల టీమ్‌ని రప్పించి 'పద్మావతి' షో వేస్తోంది. అందరూ న్యాయ నిర్ణేతలే అయితే సినిమా చూసేదెవరు అని ప్రొడ్యూజర్లు పొగిలి పొగిలి దుఃఖిస్తున్నారు

కోర్టులోనే కుప్పకూలింది



స్పోర్ట్స్ : వెనిజులా క్రీడాకారిణి గార్బైన్ ముగురుజా అనూహ్య పరిణామాల నడుమ బ్రిస్బేన్ ఇంటర్నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించారు. తీవ్ర వేడిమిని తట్టుకోలేక మ్యాచ్ మధ్యలోనే ఆమె కోర్టులో కుప్పకూలిపోయారు.మంగళవారం సెర్బియా క్రీడాకారిణి అలెక్సాండ్రా క్రునిక్ తో రెండో రౌండ్ లో గార్బైన్ తలపడింది. మ్యాచ్ మధ్యలో వేడిమి తట్టుకోలేక ఆమె అస్వస్థకు గురయ్యారు. అయితే ఆమెకు చికిత్స అందజేయగా.. మళ్లీ మ్యాచ్ కొనసాగింది. తర్వాత 2-1 తో సెట్స్ గెలుచుకున్న గార్బైన్.. మూడో సెట్ హోరాహోరీగా జరుగుతున్న సమయంలో మళ్లీ కుప్పకూలిపోయింది. ఈసారి కోలుకునే అవకాశాలు కనిపించకపోవటంతో ఆమె ఓటమిని అంగీకరించింది. దీంతో క్రునిక్‌ను విజేతగా ప్రకటించారు. క్వార్టర్ ఫైనల్ లో క్రునిక్ సొరానా కిర్‌స్టియా లేక అనస్తాసిజా సెవాస్తోవాలో ఎవరో ఒకరితో తలపడనుంది.ఇక ప్రపంచ ర్యాంక్ 2 క్రీడాకారిణి అయిన ముగురుజా టోర్నీ నుంచి నిష్క్రమించటంతో.. నంబర్-1 ర్యాంకు సాధించాలన్న ఆమె కల క్లిష్టతరంగా మారింది. త్వరలో ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీ ఉన్న నేపథ్యంలో.. రిస్క్ చేసే ఉద్దేశం లేకనే వైదొలగినట్లు ముగురుజా ప్రకటించారు. కాగా, జనవరి 15 నుంచి ఆస్ట్రేలియన్ ఓపెన్ ప్రారంభం కానుంది.

'గజల్' శ్రీనివాస్‌పై లైంగిక వేధింపుల కేసు



హైదరాబాద్ : యువతిపై లైంగిక వేధింపుల కేసులో ప్రముఖ గజల్ కళాకారుడు 'గజల్' శ్రీనివాస్‌ను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. కొంతకాలంగా శ్రీనివాస్ లైంగికంగా, మానసికంగా వేధిస్తున్నాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుమేరకు చర్యలకు ఉపక్రమించినట్లు పోలీసులు తెలిపారు. లైంగిక వేధింపులు ఎదుర్కొన్న బాధితులు ఆలయవాణి అనే వెబ్ రేడియోలో జాకీగా పని చేస్తున్నారు. ఈ వెబ్ రేడియో.. గజల్ శ్రీనివాస్‌దే కావడం గమనార్హం. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు.. ప్రాథమిక దర్యాప్తు జరిపిన వెంటనే శ్రీనివాస్‌ను అరెస్టు చేశారు.

బంగ్లాదేశ్ క్రికెటర్‌పై
ఆరు నెలల నిషేధం

అభిమానిపై దాడితో భవిష్యత్ ప్రశ్నార్థకం! ఫిర్యాదు చేసిన రిఫరీపైనా నోరు పారేసుకున్న వైనం



ఫీల్డ్ అంపైర్ అనుమతి తీసుకుని మరీ స్టాండ్స్‌లోకి వెళ్లి అభిమానిపై దాడి చేసిన బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ షబ్బీర్ రహ్మాన్ భారీ మూల్యం చెల్లించుకున్నాడు. అతడి చర్యను తీవ్రంగా పరిగణించిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. షబ్బీర్ జాతీయ జట్టు కాంట్రాక్టును రద్దు చేయడంతోపాటు రూ.2 లక్షల బంగ్లాదేశీ టాకాల జరిమానా విధించింది. ఆరు నెలలపాటు దేశవాళీ మ్యాచ్‌లు ఆడకుండా నిషేధం విధించింది. అంతేకాదు.. మరోసారి క్రమశిక్షణ చర్యలు ఉల్లంఘిస్తే జీవితకాల వేటు తప్పదని హెచ్చరికలు జారీ చేసింది. ఫలితంగా అతడి క్రికెట్ కెరియర్ ప్రశ్నార్థకంగా మారింది.

డిసెంబరు 21న రాజ్‌షాహిలో జరిగిన మ్యాచ్‌లో తన స్నేహితుడితో కలిసి వచ్చిన అభిమానిపై స్టేడియంలో షబ్బీర్ చేయిచేసుకున్నాడు. బ్యాటింగ్ చేస్తున్న షబ్బీర్ ఫీల్డ్ అంపైర్ అనుమతితో మైదానాన్ని వీడి మరీ అతడిపై దాడి చేశాడు. తనను ఏదో అన్నట్టు భావించిన షబ్బీర్ స్టాండ్స్‌లోకి వెళ్లి మరీ అతడిపై చేయి చేసుకున్నాడు. దీనిని ప్రత్యక్షంగా గమనించిన రిఫరీ బీసీబీకి ఫిర్యాదు చేశాడు. దీంతో రిఫరీపైనా అతడు నోరు పారేసుకున్నాడు.

సోమవారం భేటీ అయిన క్రమశిక్షణ సంఘం తీవ్ర చర్యలకు సిఫారసు చేస్తూ నిర్ణయం తీసుకుంది. మ్యాచ్ రిఫరీ రిపోర్టు ఆధారంగానే ఈ చర్యలు తీసుకున్నట్లు బీసీబీ అధ్యక్షుడు నజ్ముల్ హసన్ తెలిపారు. గతంలోనూ అతడు పలుమార్లు క్రమశిక్షణను ఉల్లంఘించాడని పేర్కొన్న ఆయన షబ్బీర్ వైఖరిలో మార్పు రాకుంటే జీవిత కాల నిషేధం తప్పదని హెచ్చరించారు. కాగా, చేసిన తప్పుకు షబ్బీర్ పశ్చాత్తాపం వ్యక్తం చేసినప్పటికీ బీసీబీ అధికారులను ఒప్పించడంలో విఫలమయ్యాడు.

సముద్రంలో బల పడుతున్న చైనా

సరికొత్త నిఘా వ్యవస్థ, నెట్ వర్క్ అభివృద్ధిసబ్ మెరైన్‌లకు మద్దతుగా ఉండటమే లక్ష్యం

నౌకల గురించి మరింత కచ్చితమైన సమాచారం హిందూ మహాసముద్రంతో పాటు, దక్షిణ



చైనా సముద్ర అంతర్భాగాల్లో బలపడటమే లక్ష్యంగా చైనా, సరికొత్త నిఘా వ్యవస్థ, నెట్ వర్క్‌లను అభివృద్ధి చేస్తోంది. చైనా మీడియా కథనాల ప్రకారం, సబ్ మెరైన్ లకు మద్దతుగా నిలిచేలా మారీటైమ్ సిల్క్ రోడ్ ను చైనా నిర్మిస్తోందని తెలుస్తోంది. నీటి అంతర్భాగంలో పర్యావరణ పరిరక్షణ, ముఖ్యంగా నీటి ఉష్ణోగ్రత, లవణాలు తదితరాలను పరిశీలించేందుకు ఈ వ్యవస్థను నిర్మిస్తున్నట్టు చెప్పినప్పటికీ, లక్షిత నౌకలను మరిత కచ్చితత్వంతో టార్గెట్ చేసేలా నావిగేషన్, పొజిషనింగ్ వ్యవస్థను బలోపేతం చేసుకుందని తెలుస్తోంది. సౌత్ చైనా సీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనాలజీ, చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టారని, ఈ ప్రాజెక్టుతో మహా సముద్రాల విషయంలో అమెరికాను సవాల్ చేసే స్థాయికి చైనా చేరుకోనుందని 'సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' పేర్కొంది.

చైనా తన లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఇప్పటికీ సుదూరంగానే ఉన్నట్టు భావించాలని వ్యాఖ్యానించింది. ఆకాశంలో ఉండే శాటిలైట్లు, నీటిలోపల నిలిపే గ్లైడర్స్ డేటాను విశ్లేషించి, నీటిపై ఉండే నౌకలు తదితరాల గురించిన సమాచారాన్ని అందిస్తుంటాయని ఓషనాలజీ ఇన్స్టిట్యూట్ తన నివేదికలో పేర్కొంది.

బౌలింగ్ కోచ్‌గా ఆశిశ్ నెహ్రా

బెంగళూరు: కొద్ది నెలల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు ప్రకటించి కామెంటేటర్‌గా స్థిరపడిన టీమిండియా మాజీ ఆటగాడు ఆశిష్ నెహ్రా త్వరలో బౌలింగ్ కోచ్ అవతారమెత్తనున్నాడు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అగ్రిమెంట్లు అన్ని పూర్తయ్యాయి. ఇక బాధ్యతలు స్వీకరించడమే తరువాయి. ఇంతకీ నెహ్రా ఏ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్నాడనేగా మీ అనుమానం.ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఈ ఏడాది సీజన్ కోసం ఆశిష్ నెహ్రాను బౌలింగ్ కోచ్‌గా ఎన్నుకుంది. అలాగే మెంటార్‌గానూ అతడు బాధ్యతలు



నిర్వహించనున్నాడు. ఐపీఎల్‌లో నెహ్రా చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ డేర్‌డెవిల్స్, ముంబయి ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడిన సంగతి తెలిసిందే.దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు గ్యారీ కిర్‌స్టన్‌కు ఆర్‌సీబీ బ్యాటింగ్ మెంటార్, కోచ్ బాధ్యతలను అప్పగించారు. ప్రస్తుతం గ్యారీ బిగ్‌బాష్ లీగ్‌లో హోబర్ట్ హరికేన్స్ జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. గత మూడు ఐపీఎల్ సీజన్లలో గ్యారీ ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కు కోచ్‌గా ఉన్న సంగతి తెలిసిందే. ఆర్‌సీబీకి డానియల్ వెటోరీ ప్రధాన కోచ్‌గానే కొనసాగనున్నాడు. జనవరి 27, 28న ఈ ఏడాది ఐపీఎల్ ఆటగాళ్ల వేలం బెంగళూరులో జరగనుంది. ఈ వేలం కోసం అభిమానులు పెద్ద సంఖ్యలో ఎదురుచూస్తున్నారు.

గాడిదలు కావాలంటున్న చైనా



బీజింగ్ : ఇతర దేశాలకు తమ వస్తువులను ఎగుమతి చేస్తూ తమదైన ముద్ర వేసుకున్న చైనాకు.. ఓ విషయంలో మాత్రం తీవ్ర కొరత ఏర్పడింది. అదేంటో కాదండోయ్.. గాడిద చర్మం. అవును గత కొన్నేళ్లుగా చైనాలో గాడిదల సంఖ్య విపరీతంగా తగ్గిందంటా.! దీంతో దిద్దుబాటు చర్యలు ప్రారంభించిన చైనా ప్రభుత్వం ఇతర దేశాల్లోని తోలు విక్రయదారులను ఆకర్షించే పనిలో పడింది. దీనిలో భాగంగానే గాడిదల దిగుమతులపై విధించే సుంకాన్ని ఏకంగా 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించింది. ప్రస్తుతం చైనాలో గాడిద తోలుకు మంచి గిరాకీ ఉండటంతో భారీ రేటు పలుకుతోంది. ఒక్కో గాడిద తోలు మన కరెన్సీలో సుమారు రూ.30వేలు పలుకుతోంది. దీనికి కారణం గాడిద చర్మాన్ని కాచి తీసిన జిగురు పదార్థం జెలిటిన్‌కు ఫుల్ డిమాండ్ ఉండటమే. దీన్ని చర్మ సౌందర్యాన్ని పెంచే సంప్రదాయ ఔషధాల్లో వాడుతారు. అంతేకాకుండా గాడిద మాంసాన్ని చైనీయులు ఇష్టంగా తింటారు. దీంతో చైనాలో గాడిదల సంఖ్య తగ్గుముఖం పట్టింది. చైనా దెబ్బకు తమ దేశాల్లోని గాడిదలు తగ్గుతాయని పక్క దేశాలు గొల్లుమంటున్నాయి.

కోహ్లీ సేనకు కోచ్‌గా మిథాలీ రాజ్!



ముంబయి: అదేంటీ మిథాలీ రాజ్ భారత మహిళల క్రికెట్ జట్టు సారథి కదా. ఇప్పుడు కోహ్లీ సేనకు కోచ్ ఏంటి అని అనుకుంటున్నారా! ఏమీ లేదండీ బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుక్ ఖాన్ తాజాగా మిథాలీ రాజ్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. ఈ నేపథ్యంలో మిథాలీని భారత పురుషుల జట్టు ప్రధాన కోచ్‌గా చూడాలనుకుంటున్నాం అని అన్నాడు. ఇంతకీ ఈ ప్రశ్నకు మిథాలీ ఏమని సమాధానం ఇచ్చి ఉంటుంది. ఇంకెందుకు ఆలస్యం చదివేయండి.తాజాగా షారుక్ ఖాన్-మిథాలీ రాజ్ స్టార్ ప్లస్‌లో ఓ కార్యక్రమం కోసం బుల్లితెరను పంచుకున్నారు. ఈ నేపథ్యంలో షారుక్ అడిగిన కొన్ని ప్రశ్నలకు మిథాలీ బదులిచ్చారు. 'మైదానంలో తాము ఆడుతున్నంతసేపు.. మన జట్టు ట్రోఫీతో తిరిగి వస్తుందని ప్రతి ఒక్కరూ భావిస్తుంటారు. అందుకే క్రీజులో ఉన్నంతసేపు ఆటపైనే దృష్టి అంతా. మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికే చూస్తాం' అని మిథాలీ ఓ ప్రశ్నకు బదులు ఇచ్చింది. అనంతరం షారుక్.. మిథాలీని టీమిండియా పురుషుల జట్టు ప్రధాన కోచ్‌గా చూడాలనుకుంటున్నాం అని అనగా.. 'నేను ఎప్పుడూ నా బెస్ట్ ఇవ్వాలనే కోరుకుంటాను' అని బదులిచ్చింది.



ఏ హాల్లో ఏ సినిమా

వీ మ్యాక్స్-1		ఒక్క క్షణం
వీ మ్యాక్స్-2		జవాన్
వీ మ్యాక్స్-3		2 కంట్రీస్
లీలామహల్	(2562480)	ప్రాజెక్ట్
శ్రీకన్య	(2720709)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీరామ		2 కంట్రీస్
మెలోడి	(2565994)	హలో
సంగం	(2747150)	హలో
శరత్	(2747151)	-----
జగదాంబ	(2564796)	మిడిల్ క్లాస్ అబ్బాయి
రమాదేవి	(2564796)	FERDINAND
శారద	(2564796)	మిడిల్ క్లాస్ అబ్బాయి
జ్యోతి	(2788788)	2 కంట్రీస్
కిన్నెర	(6525600)	ఒక్క క్షణం

కామేశ్వరి	(6525600)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీకాంతి	(6641030)	ఇది మా ప్రేమకథ
శ్రీ వెంకటేశ్వర	(2565566)	గృహం
వెంకటేశ్వర	(2565566)	హలో
గోకుల్	(2562482)	మిడిల్ క్లాస్ అబ్బాయి
పరమేశ్వరి	(2558186)	ప్రాజెక్ట్
ఊర్వశి	(6060999)	హలో
శ్రీలక్ష్మీనరసింహ	(104ఏరియా)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీలక్ష్మీనరసింహ(మిని)	(104ఏరియా)	ఒక్క క్షణం
సుకన్య (గోపాలపట్నం)	(2520994)	హలో
సౌజన్య (గోపాలపట్నం)	(2520994)	హలో
నరసింహ	(2520974)	ఒక్క క్షణం
శ్రీ నరసింహ	(2520974)	2 కంట్రీస్
శంకర		మిడిల్ క్లాస్ అబ్బాయి
సత్యం		ఒక్క క్షణం
మౌర్య		ఇఈ
దుర్గా (మధురవాడ)	(2529966)	సప్తగిరి ఎల్ఎల్‌బి
తాతా	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి
సప్తగిరి	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి

గాజువాక ఏరియా

కన్య		జవాన్
శ్రీకన్య స్క్రీన్	(2517976)	2 కంట్రీస్
శ్రీకన్య హెవెన్		మిడిల్ క్లాస్ అబ్బాయి
మినీ మోహిని		10
మోహిని(70 ఎంఎం)	(2517575)	సప్తగిరి ఎల్ఎల్‌బి
మోహిని(35ఎంఎం)	(2517575)	ప్రేమిక
లక్ష్మి	(2517034)	ఒక్క క్షణం
లక్ష్మీకాంత్	(2517034)	ఆక్సిజన్
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం)	(2587445)	2 కంట్రీస్
అరుణ (పెదగంట్యాడ)		ఒక్క క్షణం
లిఖిత (శ్రీహరిపురం)		మిడిల్ క్లాస్ అబ్బాయి
విశేష్		ఒక్క క్షణం
బాలాజీ డ్రైవిన్ (షీలానగర్)		మిడిల్ క్లాస్ అబ్బాయి
బాలాజీ స్క్రీన్ 2		మిడిల్ క్లాస్ అబ్బాయి
బాలాజీ స్క్రీన్ 3		హలో

అనకాపల్లి

షిర్డిసాయి	(324333)	సీత
పర్తిసాయి	(324333)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీసత్య	(222335)	నెపోలియన్
రాజా		ఒక్క క్షణం
సత్యనారాయణ		హలో
సత్యనారాయణ స్క్రీన్ 2		మళ్ళీరావా..
వెంకటేశ్వర (రామకృష్ణ)		ప్రాజెక్ట్
రామచంద్ర		2 కంట్రీస్

పాక్‌కు ద్రవిడ్ లాంటి క్రికెటర్ కావాలట !



కరాచీ: భారత్-ఏ, అండర్-19 కోచ్ రాహుల్ ద్రవిడ్ తరహాలో పాక్ యువ జట్టుకూ అందరూ గౌరవించే కోచ్ కావాలని పాకిస్థాన్ మాజీ క్రికె టర్, వ్యాఖ్యాత రమీజ్ రాజా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)కి సూచించారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారానే జట్లకు భవిష్యత్తు ఉంటుం దని పేర్కొన్నారు.'రాహుల్ ద్రవిడ్ మాదిరిగా మాజీ టెస్ట్ ఆటగాడు, అత్యంత గౌరవ ప్రదమైన వ్యక్తిని పాక్ జూనియర్ జట్టుకు కోచ్‌గా పీసీబీ నియ మించాలి' అని పాక్ అండర్-19 జట్టు ప్రపంచకప్‌కు సన్నద్ధం అవుతున్న తరుణంలో రమీజ్ రాజా సూచించారు. ప్రతిభ వున్న ఆటగాళ్లను గుర్తించి వారిని మెరికల్లా మలవడం కన్నా గెలవడం అంత ముఖ్యమేమీ కాదన్నారు.యువకులకు ఆదర్శంగా నిలిచిన రాహుల్ ద్రవిడ్ మార్గదర్శనంలో భారత్ ప్రయోజనం పొందుతోందని రాజా అన్నారు. అతనిలాంటి కోచ్ వుంటే యువకులు మంచి క్రీడాకారులుగా, ఉన్నత వ్యక్తులుగా రూపొందుతారని పేర్కొన్నారు. 'పాక్ సైతం ఇలాగే ఆలోచించాలి. ఎందుకంటే అండర్-16, అండర్-19 స్థాయుల్లో ప్రతిభావంతులను గుర్తించడమే భవిష్యత్తులో కీలకమైన పెట్టుబడి' అని తెలిపారు.

షారూక్ ఖాన్ 'జీరో'

న్యూ ఇయర్ సందర్భంగా అభిమానులకు అదిరిపోయే గిఫ్ట్ అందించాడు షారూక్. తన కొత్త సినిమా టైటిల్ ఎనౌన్స్ చేయడంతో పాటు ఫస్ట్ లుక్ వీడియోను కూడా విడుదల చేశాడు. ఆ వీడియో చూసిన జనాలు నిజంగానే షాక్ అయ్యా రు. ఆనంద్ ఎల్.రాయ్ దర్శకత్వంలో షారూక్ ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకు జీరో అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ టైటిల్ తో పాటు షారూక్ లుక్ ను కూడా విడుదల చేశారు. మరుగుజ్జు పాత్రలో షారూక్ చించేశాడు. పరుగెత్తుకుంటూ వచ్చి స్టెప్పులేసి అందర్నీ షాక్ కు గురిచేశాడు. షారూక్ పోషిస్తున్న ఈ పాత్రను ప్రతి ఒక్కరు



మెచ్చుకుంటున్నారు. తన నెక్స్ట్ సినిమాలో పాత్ర అందర్నీ షాక్ కు గురిచేస్తుందని షారూక్ ఇప్పటికే ప్రకటించాడు. అంత కాదు, అడ్వాన్స్ టెక్నాలజీ ఆధారంగా తన క్యారెక్టర్ ను రూపొం దించినట్టు తెలిపాడు. తాజాగా రిలీజ్ అయిన వీడియో చూస్తే ఆ రెండు విషయాలు నిజమే అని ఒప్పుకోవాలి. తన సొంత నిర్మాణ సంస్థపై భారీ బడ్జెట్ తో షారూక్ నిర్మిస్తున్న సినిమా ఇది. అనుష్క శర్మ, కత్రినా కైఫ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సినిమా స్టోరీపై యూనిట్ లో ఎవరూ నోరు మెదపడం లేదు.

ఫోటోగ్రాఫర్‌గా సుమంత్

టాలీవుడ్‌లో అక్కినేని హీరోస్ మంచి హిట్స్ అందుకుంటున్నా వారి సపోర్ట్‌తో వచ్చిన వారి కుటుంబ సభ్యులలోని కుర్ర హీరోలు మాత్రం అంతగా హిట్స్ అందుకోవడం లేదు. నాగార్జున తరువాత ఇండస్ట్రీకి పరిచయం అయిన మేనల్లుడు సుమంత్ మొదట్లో కొంచెం డిఫెరెంట్‌గా ట్రై చేసి నట నతో ఆకట్టుకోవడమే కాకుండా మంచి విజయాలను కూడా అందుకున్నాడు. కానీ ఆ తరువాత కొన్నేళ్లకే పెద్దగా హిట్స్ అందుకోలేదు. ఆ మధ్య మాస్ లుక్ లో ట్రై చేసి కొన్ని పరాజయాలను చూశాడు. అయితే కాలానికి తగ్గట్టుగా మారాలని ఈ హీరో డిసైడ్ అయ్యాడు. అందుకే రీసెంట్ గా మళ్లీ రావా అనే రొమాంటిక్ లవ్ స్టోరీని తెరకెక్కించి మంచి టాక్ ను సొంతం చేసుకున్నాడు. ఏ సెంటర్లలో ఆ సినిమా మంచి కలెక్షన్స్ ని రాబట్టింది. స్వీట్ మెలోడీ



డ్రామాగా తెరకె క్కడంతో ఓ వర్గం యువతకి బాగా నచ్చింది. ముఖ్యంగా ఆ సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయిన హిందీ టీవీ సిరియాల్ యాక్టర్ ఆకాంక్ష సింగ్ అందరిని ఆకట్టుకుంది. అయితే మళ్లీ రావా సినిమా ఇచ్చిన హిట్ తో మళ్లీ అదే ఉపు ను కంటిన్యూ చేయాలని సు మంత్ ఆలోచిస్తున్నాడు. అం దుకే ఒక స్పెషల్ మూవీని ఒకే చేసినట్లు తెలుస్తోంది. అందులో మనోడు న్యూస్ ఫోటోగ్రాఫర్‌గా కనిపించబోతున్నాడట. మంచి థ్రిల్లర్ కథాంశంతో ఆ సినిమా తెరకెక్కనుందని తెలుస్తోంది. అంతే కాకుండా కొంచెం భారీగానే సినిమాను నిర్మించాలని సుమంత్ అనుకుంటున్నాడాట. మరి ఆ సినిమా ఎంతవరకు క్లిక్ అవుతుందో చూడాలి.

సుధీర్ బాబు న్యూ ప్రొడక్షన్స్

హీరో సుధీర్ బాబు న్యూ ఇయర్ లో తన ప్లాన్స్ వివరించాడు. 2017లో తనకు మద్దతుగా నిలిచిన అభిమానులకు థ్యాంక్స్ చెబుతూనే.. 2018లో క్రేజీ ప్రాజెక్టులతో రాబోతున్నానని ప్రకటించాడు. కొత్త సంవత్సరంలో కూడా తనపై ప్రేమను కురిపించాలని కోరుకున్నాడు. "జాతీయ అవార్డు గెలుచుకున్న ఇద్దరు దర్శకులతో 2018లో పనిచేయబోతున్నాను. వాళ్లే ఇంద్రగంటి మోహనకృష్ణ, ప్రవీణ్ సత్తారు. వీళ్లిద్దరితో పాటు ఇంద్రసేన, ఆర్ఎస్ నాయుడు అనే మరో ఇద్దరు కొత్త దర్శకులతో కూడా పనిచేయబోతున్నాను. అంతేకాదు.. సుధీర్ బాబు ప్రొడక్షన్స్ పేరిట కొత్త ఏడాదిలో ఓ కొత్త బ్యానర్ స్థాపించబోతున్నాను." అని ప్రకటించాడు సుధీర్ బాబు. ఇకపై బయట బ్యానర్లలో సినిమాలు చేస్తూనే.. కొత్త దర్శకులతో లో-బడ్జెట్ లో తనే నిర్మాతగా-హీరోగా సినిమాలు చేయాలని సుధీర్ బాబు ఫిక్స్ అయ్యాడు. ఇద్దరు కొత్త దర్శకుల్లో ఒకరిని



తన సొంత బ్యానర్ పై పరిచయం చేయబోతున్నాడు. 2017లో తనను ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పాడు సుధీర్ బాబు.

ఆ ఏడాదిలో శమంతకమణి సినిమా తనకు వెరీ స్పెషల్ అని చెప్పిన సుధీర్ బాబు.. ఆ సినిమాలో తన నటనకు మంచి గుర్తింపు వచ్చిందని, ఆ సినిమాను మరిచిపోలేనని ప్రకటించాడు.

ఎంగేజ్మెంట్‌తో దశ తిరిగింది



చాలాసార్లు మనం చూసేది వినేది ఏంటంటే.. పెళ్ళయిన హీరోయిన్లకు పెద్దగా క్రేజ్ ఉండదు. వారికి నిజంగా క్రేజ్ ఉండదా అంటే.. మనోళ్లు క్యాస్టింగ్ చేయకపోవడం వలనే క్రేజ్ పడిపోతుందని కొందరి ఉవాచ. ఏదేమైనా కూడా టాలీవుడ్ మాత్రం పెళ్ళయిపోయిన హీరోయిన్లను అస్సలు పట్టించుకోదు. కాని ఇప్పుడు ట్రెండ్ మారుతున్న వేళ.. కొందరు హీరోయిన్లు కొత్త రాతను రాస్తున్నారు. అందరూ ఆ మాట చెప్పగానే సమంత గురించి అనుకుంటారేమో కాని.. కాదండోయ్. నిజానికి ఇప్పుడు ఒక కన్నడ బ్యూటి గురించి మనం చెప్పుకోవాలి. ఆమె పేరు రష్మిక మందన్నా. అమ్మడు కన్నడలో కిరాక్ పార్టీ సినిమాతో ఫేమస్ అయ్యింది. అంతే కాదు.. ఆ సినిమా నటుడు ప్రొడ్యూసర్ రైటర్ అయిన రక్షిత్ శెట్టి ప్రేమలో పడి.. అతగాడితో ఎంగేజ్మెంట్ కూడా చేసుకుంది. కాని విషయం ఏంటంటే.. ఎంగేజ్మెంట్ అయ్యాక అమ్మడు వరుసగా తెగ సినిమాలను సైన్ చేస్తోంది. అది కూడా హ్యాపెనింగ్ హీరోలతో అటు కన్నడలో ఇటు తెలుగులో చేసేస్తోంది. తెలుగులో చూసుకుంటే.. అమ్మడు నాగ శౌర్య ఛలో.. విజయ్ దేవరకొండ- పరశురామ్ సినిమా.. అలాగే దిల్ రాజు ప్రొడక్షన్లో వస్తున్న రామ్ కొత్త సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే మొన్ననే కన్నడలో పవర్ స్టార్ పునీల్ రాజ్ కుమార్ పక్కన అంజనీపుత్ర సినిమా చేశాక.. ఇప్పుడు కొత్త ఆఫర్లు కూడా తెగ వస్తున్నాయట. ఆ సినిమాలో కాస్త గ్లామరసం కూడా దారబోసింది రష్మిక. సో ఎంగేజ్మెంట్ అయ్యాకనే ఇన్నేసి సినిమాలు చేయడం ఇప్పుడు టాలీవుడ్ లో అలాగే మొత్తం సౌత్ లోనే పెద్ద టాపిక్ అయ్యింది.

రెహ్మాన్ మాకొద్దు

ఏ ఆర్ రెహమాన్ అంటే ఒకప్పుడు అద్భుతమైన పాటలు. పది కాలాల పాటు వినపడే పాటలు. రోజా, అమృత ఇలా చాలా చాలా. కానీ ఇప్పుడు రెహమాన్ పాట అంటే నోటికి పట్టదు. జనాల్లోకి వెళ్లదు. ఇటీవల కాలంలో రెహమాన్ ఆల్బమ్ లు ఏమీ కామన్ ఆడియన్స్ కు కిలో మీటర్ల



దూరంలో ఆగిపోతున్నాయి. అయినా ఇంకా భారీ సినిమా అంటే రెహమాన్ మీద దృష్టి వుంటుంది. తెలుగులో సైరా సినిమా అదృష్టం కొద్దీ రెహమాన్ సంగీతం నుంచి తృటిలో తప్పించు కుంది. ఇప్పుడు తమిళనాట మరో సినిమా విషయంలో ఇదే హడా వుడి జరుగుతోంది. తమిళ్ సూపర్ స్టార్ విజయ్ తో ఇంటలెక్చ్యువల్ డైరక్టర్ మురుగదాస్ ఓ సినిమా చేయబోతున్నారు. దానికి మ్యూజిక్ డైరక్టర్ గా రెహమాన్ ను తీసుకుంటున్నారు. దీనిపై అప్పుడే సోషల్ నెట్ వర్క్ లో గడబిడ ప్రారం భమైపోయింది. రెహమాన్ వద్దు బాబూ అంటూ ప్రచారం ప్రారంభమైపోయింది. రెహమాన్ వద్దు, అనిరుధ్ ముద్దు అనే టైపులో విజయ్ ఫ్యాన్స్ నో లేదా అనిరుధ్ ఫ్యాన్స్ నో ట్వీట్ లు, పోస్టులు చేస్తున్నారు. మరి మురుగదాస్ ఈ మాట ఆలకిస్తారా? నా మాటే నాది, నా సినిమా, నా ఇష్టం అంటారా? చూడాలి.

మెగా సాయానికి పొట్టి థ్యాంక్స్



సినిమాల్లో హీరోల కెరీర్ సుదీర్ఘంగానే కొనసాగుతుంది కానీ.. క్యారె క్టర్ ఆర్టిస్టులకు.. చిన్నా చితకా పాత్రలు చేసుకునే వారికి కెరీర్ నిలుపు కోవడం చాలా క్లిష్టమైన విషయం. అనేక చిత్రాలలో నటించిన పొట్టి వీరయ్య పరిస్థితి ఇప్పుడు ఇలాగే ఉంది. ఒకవైపు అవకాశాలు రాకపోవడం.. ఈయనను ఆర్థిక సమస్యలు కూడా చుట్టుముట్టాయి. పొట్టి వీరయ్య పరిస్థితి తెలుసుకున్న చిరంజీవి.. ఆయనకు తన వంతుగా సాయం అందేలా చేశారు. మా అసోసియేషన్ తరపు నుంచి 2 లక్షల రూపాయల సాయాన్ని అందచేశారు మెగాస్టార్. పొట్టి వీరయ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలోనే మెగాస్టార్ అందించిన సాయం.. పొట్టి వీరయ్య కుటుంబానికి చేరింది.అత్యవసర పరిస్థితిలో ఆదుకున్న మెగాస్టార్ కు కృతజ్ఞతలు తెలిపేందుకు.. చిరంజీవి నివాసానికి వెళ్లారు పొట్టి వీరయ్య. చిరుతో కాసేపు కబుర్లు చెప్పిన వీరయ్య.. ధన్యవాదాలు తెలియచేశారు. కొద్ది రోజుల క్రితం గుండు హనుమంతరావుకు కూడా మెగాస్టార్ చిరంజీవి 2 లక్షల రూపాయల సాయం చేసిన సంగతి తెలిసిందే.

డ్యూయల్ సిమ్ ప్యాకేజ్

సంక్రాంతి సందడికి సమయం ముంచుకు వస్తోంది. ఎప్పటి లాగే టాలీవుడ్ బాక్స్ ఆఫీస్ ఈసారి స్టార్ హీరోల బాక్స్ ఆఫీస్ యుద్ధంతో మహా రంజుగా ఉండబోతోంది. చాలా కాలం నుంచి టికెట్ కౌంటర్ల దగ్గర కొట్టుకునేంత రద్దీ ఉన్న సినిమాలు రాక మాస్ మాంచి ఆకలితో ఉంది. దీన్ని గ్రాండ్ గా బ్రేక్ చేయబోతున్నాడు పవన్ కళ్యాణ్. జనవరి 10న విడుదల కానున్న ఈ మూవీతో రేస్ స్టార్ట్ అవుతుంది. దీంతో పాటు రెండు రోజుల గ్యాప్ తో బాలకృష్ణ జైసింహ - సూర్య గ్యాంగ్ కూడా రంగంలోకి దూకబోతున్నాయి. కాని అజ్ఞాతవాసి - గ్యాంగ్ సినిమాల్లో ఒక సిమిలారిటీ సినిమా లవర్స్ ని విశేషంగా ఆకట్టుకుంటోంది. రెండు సినిమాలకు హీరొయిన్ కీర్తి సురేష్ కాగా - మ్యూజిక్ డైరెక్టర్ కూడా ఒక్కడే కావడం ఇక్కడ హై లైట్. అతనే అనిరుద్ రవిచందర్. చాలా క్రేజీ ప్రాజెక్ట్స్ గా రెండు బాషల్లోను భారీ ఎత్తున్న విడుదల కాబోతున్న ఈ సినిమాల రిజల్ట్ వీళ్ళిద్దరికీ చాలా కీలకంగా మారబోతోంది.



పవన్ కళ్యాణ్ తో కీర్తి సురేష్ మొదటిసారి జట్టు కట్టింది. ఇది కనక బ్లాక్ బస్టర్ అయితే నేరుగా స్టార్ హీరొయిన్ లిస్టులో టాప్ కు వెళ్ళిపోతుంది.త్రివిక్రమ్ నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలనే హీరొయిన్లకు డిజైన్ చేస్తాడు కాబట్టి ఆ రకంగా తనకు ఇది మేజర్ బ్రేక్ అవుతుంది అని బలంగా నమ్ముతోంది. ఇక సిబిఐ ముసుగులో దొంగతనాలకు పాల్పడే దొంగల ముఠా కథతో రూపొందిన గ్యాంగ్ సినిమా కూడా తమిళ్ లో తనను సెటిల్ చేస్తుందని కీర్తి నమ్మకం. ఇక అనిరుద్ తెలుగులో మొదటిసారి మ్యూజిక్ ఇచ్చిన అజ్ఞాతవాసి ఆడియో ఇప్పటికే హిట్ అవ్వగా బ్యాక్ గ్రౌండ్ తో ఎలా అదరగొట్టాడో చూడడానికి ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. గ్యాంగ్ కు కూడా అనిరుద్ మ్యూజిక్ ఇస్తుండటంతో రెండు హిట్ అయితే మాత్రం టాలీవుడ్ నుంచి ఆఫర్స్ వరదలా రావడం ఖాయం.

తెలుగు రాష్ట్రాల్లో అజ్ఞాతవాసి సందడి అఫీషియల్ గా స్టార్ట్ అయిపోయింది. ఒంగోలు గోరంట్ల సినిమాస్ లో అడ్వాన్సు టికెట్ బుకింగ్ నిన్నటి నుంచే మొదలు పెట్టారు. 80 - 200 - 300 రూపాయలుగా అధికారికంగానే పే టిఎంలో పెట్టేసారు..

మాకూ కావాలంటున్న మహేష్ ఫ్యాన్స్

ఈ ఏడాది సమ్మర్ కి షెడ్యూల్ చేసిన టాలీవుడ్ మూవీస్ లో.. మహేష్ బాబు నటించిన భరత్ అనే నేను.. అల్లు అర్జున్ మూవీ నా పేరు సూర్య ఉన్నాయి. రిలీజ్ డేట్‌తో సహా ఈ రెండు సినిమాల మధ్య చాలానే పోటీనే నెలకొంది. ఇలాంటి సమయంలో అల్లు అర్జున్ ఫస్ట్ ఇంపాక్ట్ ఇచ్చేశాడు. నా పేరు సూర్య టీజర్ కే కొత్త పేరు పెట్టి మరీ జనవరి 1న విడుదల చేశాడు బన్నీ. మిలిటరీ మ్యాన్ గా అల్లు అర్జున్ నటిస్తుండగా.. కోపిష్టి వ్యక్తిగా యాక్ట్ చేసిన తీరుకు అందరూ ఫిదా అయిపోయారు. దేశభక్తి యాంగిల్ చుట్టూనే సినిమా సాగుతుందనే సంగతి తెలిసిపోతూనే ఉంది. అంతవరకూ బాగానే ఉంది కానీ.. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 27న విడుదల చేస్తామని గతంలో చెప్పారు. అదే డేట్ కు రావాల్సిన మహేష్ బాబు మూవీ భరత్ అనే నేను విషయంలో మాత్రం ఏ సంగతులు తెలియడం లేదు. కొరటాల శివ దర్శకత్వం కావడం తో.. ఎక్స్ పెక్టేషన్స్ ఎక్కువగానే ఉన్నా.. ఇప్పటివరకూ కనీసం ఫస్ట్ లుక్ కూడా ఇవ్వలేదు. మరోవైపు బన్నీ సినిమాకు మాత్రం బజ్ పెరిగిపోతోంది. అందుకే మహేష్ బాబు కూడా త్వరగా టీజర్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
బుధవారం 3-1-2018

అల్లూరి పార్కు నైట్ వాచ్‌మెన్‌పై దాడి

కే.డి.పేట, న్యూస్‌లీడర్: పార్కుకు కాపలాకాస్తున్న వ్యక్తిపై ఆకతాయి దాడిచేసి గాయపరచిన సంఘటన ఇది. వివరాలిలా వున్నాయి. గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట అల్లూరి పార్కులో స్థానికుడైన లగుడు చినబాబులు రెండేళ్లగా అల్లూరి పార్కుకు కాపలాదారునిగా వ్యవహరిస్తున్నాడు. అనారోగ్యం కారణంగా రాత్రి తన కుమారుడిని పార్కుకు కాపలాగా పంపించాడు. సుమారు రాత్రి 10 గంటల సమయంలో ఓ వ్యక్తి తాళం వేసియున్న గేటుపై నుండి దూకి పార్కులోకి ప్రవేశించాడు. దీంతో కావలాదారుడు ఎవరుమీరు ఈ సమయంలో ఎందుకు వచ్చారని ప్రశ్నించడంతో గొడవకు దిగాడు. వెనువెంటనే వచ్చిన ఆయనపై కూడా ఆ వ్యక్తి దాడిచేసి గాయపర్చాడు.

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే జన్మభూమి

ఎంపీ ముత్తంశెట్టి


జన్మభూమి సభలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీ ముత్తంశెట్టి, ఎమ్మెల్యే పీలా, పార్టీ నాయకులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

ప్రజలకు, అధికారులకు వారధిగా పనిచేయడమే తమ ధ్యేయమని పార్లమెంటు సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఉదయం విజయరామరాజుపేట మాధవ సదన్ వద్ద ఐదవ విడత జన్మభూమి - మావూరు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సామాన్యుల కష్టాలు, సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. గత ప్రభుత్వాల వలే లంఛాలు తీసుకొని పథకాలు మంజూరు చేసే పార్టీ తమది కాదని ఆయన అన్నారు. నీతి నిజాయితీ కలిగిన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి ఉన్నారన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో కట్టనివారు ఎవరున్నా ఎమ్మెల్యే పీలా, తాను సొంత నిధులతో భీమా చేయిస్తామని, అర్హులైనవారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీ శ్రీనివాసరావు అన్నారు. అనంతరం శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ కల్పించాలన్నదే తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. అనకాపల్లి జీవీఎంసీకి అమృత స్కీంలో త్రాగునీరు సదుపాయాన్ని మెరుగుపరిచేందుకు 120కోట్లు రూపాయలు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో ప్రతీ ఇంటికి 2018నాటికి ఫిల్టర్ వాటర్‌ను అందజేయడం జరుగుతుందన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా మార్చి 31నాటికి ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డు ఉండాలన్నారు. రాబోయే రోజులలో విద్యుత్ ఛార్జీలను పెంచేదిలేదని, 24గంటలూ విద్యుత్‌ను అందజేస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనన్నారు. పట్టణ పేదరిక నిర్మూలనలో భాగంగా జీవీఎంసీ పరిధిలో గల మహిళలకు ఉచితంగా కుట్టుశిక్షణలో తర్ఫీదునిచ్చి మిషన్లను అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పీలా అన్నారు. అనంతరం జన్మభూమి ప్రతిజ్ఞ చేయించి ఎమ్మెల్యే పీలా, ఎంపీ ముత్తంశెట్టి చేతులమీదుగా సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో


పిల్లలను అభినందిస్తున్న ఎమ్మెల్యే పీలా

జీవీఎంసీ జోనల్ కమిషనర్ షేక్ సుభాని, ఏసీపీ అప్పాజీ రావు, జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, ఎంపీ సోదరుడు ముత్తంశెట్టి మహేష్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ పలకా సత్యనారాయణ, అర్బన్ జిల్లా తెలుగు దేశంపార్టీ ఉపాధ్యక్షుడు మళ్ల సురేంద్ర, గుత్తా ప్రభాకరచౌదరి, బొలిశెట్టి శ్రీనివాసరావు, బీఎస్ఎంకే జోగినాయుడు, కొణతాల వెంకటరావు, కొణతాల రత్నకుమారి, తాడి రామకృష్ణ, పోల్నాటి అప్పారావు, దాడి జగన్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులను నిలదీసిన ప్రజలు..

మండలంలోని భట్లపూడి, అక్కిరెడ్డి పాలెం, గోపాలపురంలో జరిగిన జన్మభూమి - మావూరి సభలో తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో బీవీ రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన పథకాలను ప్రజలకు వివరించారు. గత జన్మభూమిలో పింఛన్లకు దరఖాస్తు చేసుకున్నవారికి ఇప్పటికీ అందజేయలేదని, అదే విధంగా రేషన్‌కార్డులు మంజూరుకు దరఖాస్తులు చేశామని, ఇప్పటికీ మంజూరు కాలేదని అధికారులను నిలదీశారు. ఉగాది నాటికి అర్హులైన వారందరికి పింఛన్లు అందిస్తామని టీడీపీ నాయకులు, వైస్ఎంపీపీ అప్పలరాజు, అక్కిరెడ్డి రమణబాబులు అన్నారు. వికలాంగులైన గొర్లి త్రివేణి, జెర్రిపోతుల ద్రాసుప్రియ ఇద్దరికి మూడు జన్మభూమి భూముల్లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటికీ పింఛను మంజూరు కాలేదని అధికారులను గొర్లి సూరిబాబు, ఉప సర్పంచ్‌లు అప్పలరాజులు ప్రశ్నించారు. అర్హులైన వారందరికి ఇళ్లు, ఇళ్ల స్థలాలను అందజేయడం జరుగుతుందని


భట్లపూడిలో అధికారులను నిలదీస్తున్న నాయకులు

డిప్యూటీ తహశీల్దార్ శ్రీరామ్మూర్తి అన్నారు. భట్లపూడి గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని తక్షణమే ఈ సమస్య పరిష్కరించాలని సభలో ప్రజలు ఏకరువు పెట్టారు. త్వరలో ఇంటింటికి కొళాయిలు అందిస్తామని, మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయలక్ష్మి అన్నారు. సమావేశంలో నారపిన్ని రమణ, సాలాపు ఈశ్వరరావు, మంగరత్నం, అప్పారావు తదతరులు పాల్గొన్నారు.

పరవాడలో...

మండలంలో గల పెదముషిడి, ఈ.బోనంగి గ్రామాలలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాలపై చర్చించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ ఈ జన్మభూమి కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు రెండు టీములగా ఉండి, ఈ సభలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ రాయితీలు, సదుపాయం కల్పన, ఉపాధి వంటి కార్యక్రమాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. జన్మభూమి గ్రామసభలు నిర్వహించే రోజులలో ఆయా గ్రామాలకు వెళ్లిన అధికారులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆయా గ్రామాలలో పర్యటించి ఆర్థికంగా ముడిపడినవి కాకుండా సామాజిక అంశాలకు చెందిన అంశాలైతే వెంటనే సంబంధిత శాఖల అధికారులు వాటికి అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మానవరపు అప్పలనాయుడు, జెడ్పీటీసీ పైలా జగన్నాథరావు తదితర నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

కశింకోటలో...

ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా జి.భీమవరం గ్రామానికి 47 ఇళ్లు, 50పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఉదయం మండంలోని జి.భీమవరం ఐదవ విడత జన్మభూమి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ఏడాది నుంచి పేద, మధ్య తరగతులకు చెందిన ఆడపిల్లల వివాహ ఖర్చులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. బీసీలకు 30వేల రూపాయలు, ఎస్సీలకు 40వేల రూపాయలు, ఎస్టీలకు 50వేల రూపాయలు ఆడపిల్లల పెళ్లి ఖర్చుల నిమిత్తం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మండలంలో నీరు -మీరు, చెట్టు కార్యక్రమాలలో భాగంగా పలు చెరువుల్లో పూడికతీత పనులను చేపట్టడం జరిగిందన్నారు. పిల్లలను ప్రతీ ఒక్కరిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని పిలుపునిచ్చారు. గ్రామానికి రెండు అంగన్వాడీ భవనాలను మంజూరు చేశామని ఎమ్మెల్యే పీలా అన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, జెడ్పీటీసీ మలసాల ధనమ్మ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాయల మురళీ, పార్టీ అధ్యక్షుడు మలసాల రమణరావు, సిదిరెడ్డి శ్రీనివాసరావు, పంచదార్ల సూరిబాబు, నిమ్మదాల త్రినాధరావు, ఆడారి నర్సింగరావు, మండల ప్రత్యేక అధికారి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

మునగపాకలో ...

అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడమే ధ్యేయమని మాజీ ఎంపీపీ ఆడారి మంజు అన్నారు. మునకపాక మండలంలోని వెంకటాపురం, టి.సిరసపల్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంజు మాట్లాడుతూ సమస్యలను తెలుసుకొని వాటిని తక్షణమే పరిష్కరించేందుకే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో శ్రీనివాస్, ఎంపీడీవో డి.శాంతలక్ష్మి, తహసీల్దార్ రాంబాబు, సర్పంచ్‌లు సుందరపు కనకఅప్పారావు, మద్దాల ధనలక్ష్మి, పాల సంఘం అధ్యక్షుడు సుందరపు తాతాజీ, ఎంపీటీసీ యల్లపు జగదీశ్వరి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


వెంకటాపురం జన్మభూమిలో మాట్లాడుతున్న ఎంపీపీ మంజు

మాడుగులలో సమస్యలతో వేడెక్కిన జన్మభూమి కార్యక్రమం

మాడుగుల మండలం ఎం.కోడూరు, ఇ.గొటివాడ, తాటిపర్తి, శంకరం గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ కె.శైలజ ఆధ్వర్యంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలురకాల సమస్యలు గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎం.కోడూరు గ్రామానికి చెందిన పడాల అప్పలనర్సింహం విశాఖ గ్రామీణ బ్యాంకులో


మాట్లాడుతున్న ఎస్‌వో కె.శైలజ

మహిళలకు ప్రభుత్వం మంజూరుచేసిన పలువు కుంకాల డబ్బులు ఇవ్వడంలేదని బ్యాంకు అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. అలాగే ఎం.కోడూరు గ్రామంలో కోతులబెడద ఎక్కువగా ఉందని, వాటిని వెంటనే అరికట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మంచినీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, మరోక మంచినీటి ట్యాంకు ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన పడాల కొండలరావు అధికారులను కోరారు. మజ్జి విశ్వనాథ్ మాట్లాడుతూ మెయిన్‌రోడ్డుపై స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయడంలేదని దీని కారణంగా తరుచూ ప్రమాదాలు ఎదురవుతున్నాయని, స్పీడు బ్రేకర్లు వెంటనే ఏర్పాటు చేయకపోతే రోడ్డును తవ్వేస్తామని హెచ్చరించారు. తహసీల్దార్ రామారావు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నోరకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, ప్రతీ విద్యార్థికి స్కాలర్‌షిప్ అందిస్తుందన్నారు. స్పెషల్ ఆఫీసర్ శైలజ మాట్లాడుతూ క్రైస్తవ సోదరులు జేరూసలేం వెళ్లడానికి ప్రభుత్వం 40వేల రూపాయలు అందిస్తుందని, అలాగే క్రైస్తవులు కమ్యూనిటీ భవనం నిర్మించుకొనేందుకు 10 లక్షల నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మజ్జి రామారావు, వైస్ ఎంపీపీ పేరుమాళ్ల వెంకటరావు, సర్పంచ్ మైచర్ల సురేష్‌కుమార్, టీడీపీ నాయకులు సందారపు సన్యాసిరావు, ఈవోపీఆర్‌డీ కె.అప్పారావుతోపాటు ఆర్‌డబ్లూఎస్, ఎన్ఆర్‌జీఎస్, ఇరిగేషన్, హౌసింగ్, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే పంచకర్ల

అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. ఎలమంచలిలోని ఏటికొప్పాకలో జన్మభూమి కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు, బీసీ రుణాలు ఎన్టీఆర్ గృహ మంజూరు పత్రాలు అందిజేశారు. ఇంకా ఎవరికైన సంక్షేమ పథకాలు అందకపోతే జన్మభూమిలో దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే పంచకర్ల కోరారు. అదేవిధంగా మున్సిపాల్టీ పరిధిలోని కొత్తపాలెంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి జన్మభూమిని ప్రారంభించారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేశారు. అలాగే గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి కుళాయిలను స్విచ్ ఆన్‌చేసి ఆడారి ఆనందకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.వెంకటపద్మావతి, సర్పంచ్ కె.చిరంజీవి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

డిజిటల్ బ్యాంకింగ్‌పై అవగాహన అవసరం

అనకాపల్లి, న్యూస్‌లీడర్:

డిజిటల్ లావాదేవీల పట్ల బ్యాంకు వినియోగదారులు అవగాహన పెంపొందించుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవరపాలెం బ్రాంచి మేనేజర్ కె.రవీంద్రకుమార్ పేర్కొన్నారు. శ్రీ గౌరి గ్రంథాలయంలో మంగళవారం జరిగిన 'డిజిటల్ బ్యాంకింగ్-సేవలు-రుణాలు' అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నకిలీ నోట్ల ప్రమాదముందని, లావాదేవీలు సురక్షితం, సులభతరమన్నారు. డిజిటల్ లావాదేవీల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. జీడీపీ వృద్ధి రేటు పెరుగుదలకు డిజిటల్ లావాదేవీలు దోహదపడతాయని, గతేడాదితో పోల్చితే డిజిటల్ ఆర్థిక లావాదేవీలు పెరిగాయన్నారు. దేశంలో పెరుగుతున్న స్మార్ట్ ఫోన్ అమ్మకాలు, ప్రభుత్వం చేపట్టిన భారత్ నెట్, ఇంటర్నెట్ సేవలు విస్తృతం కావడంతో డిజిటల్ చెల్లింపుల లావాదేవాలు మరింత



మాట్లాడుతున్న కె.రవీంద్రకుమార్

పెరుగుతాయని, అప్పుడే ఆర్థికవ్యవస్థలో నగదు వాడకాన్ని తగ్గించడం సాధ్యమవుతుందన్నారు. డెబిట్, క్రెడిట్ కార్డులు వినియోగం, డిజిటల్ బ్యాంకింగ్, నగదు రహిత లావాదేవీలపై వినియోగదారులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. డిజిటల్ బ్యాంకింగ్ వల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అందిస్తున్న సేవలు, ప్రధాన మంత్రి అవాజ్ యోజన, బీమా పథకాలు, రుణ పథకాలు, ఖాతాదారుల శ్రేయస్సు కోసం తీసుకుంటున్న చర్యలు గురించి మేనేజర్ రవీంద్రకుమార్ సమగ్రంగా వివరించారు. ప్రతి ఒక్కరూ పొదుపును అలవరచుకోవాలని సూచించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీల వల్ల కొనుగోళ్లకు వ్యాపార సంస్థలు ఇచ్చే రాయితీలు పొందవచ్చన్నారు. తొలిసారి డిజిటల్ లావా దేవీల్లోకి అడుగుపెట్టే వినియోగదారుడు విపరీతమైన గందరగోళంలో పడుతున్నారని, అవగాహన పెంచుకున్నట్లైతే సమయం, వ్యయం వృధా కాబోదన్నారు. సమావేశంలో గ్రంథాలయ మాజీ అధ్యక్షుడు శరకడం శ్రీరామకృష్ణ, సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ). కాండ్రేగుల జగ్గారావు, మళ్ల బాపునాయుడు, బొడ్డేడ జగ్గ అప్పారావు, బి.అప్పలనరసయ్య, టి.ఆర్.ఎస్. అప్పల స్వామినాయుడు, ఖాతాదారులు పాల్గొన్నారు.

సురభి నాటకాలకు 132 ఏళ్ల ఘన చరిత్ర


సురభి నాటక పర్యవేక్షకులు ఆర్.నాగేశ్వరరావు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

మునగపాక, న్యూస్‌లీడర్:

ప్రఖ్యాతిగాంచిన సురభి నాటకాలకు 132 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉందని సురభి నాటకాల ముఖ్య పర్యవేక్షకులు, నిర్వాహకులు ఆర్.నాగేశ్వరరావు(సురబి బాబ్జి)తెలిపారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన సందర్భంగా ఆయన అభిమానులు మునగపాకలో ప్రసిద్ధిచెందిన సురభిన నాటకాలను ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ మా పెద్దల సహకారంతో 1885వ సంవత్సరంలో ఈ సురభి నాటక సంస్థ ప్రారంభమైందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు దేశంలో అనేక వోట్ల వేలాది ప్రదర్శనలు నిర్వహించామన్నారు. మా నాటకాలు ఒక దృశ్య కావ్యంలా ఉంటాయని, అందుకే తాము ఎక్కడ ప్రదర్శనలు ఇచ్చిన తగిన గుర్తింపు, ఆదరణ లభిస్తుందన్నారు. అలాగే ఫ్రాన్స్ దేశంలోకూడా మా ప్రదర్శనలు ఇచ్చామన్నారు. సురబి అనేది ఒక కుటుంబ సంస్థ అన్నారు. కేంద్ర, తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలుకూడా తమకు మంచి ప్రోత్సాహం అందిస్తున్నాయన్నారు. ప్రస్తుతం మునగపాకలో 2న శ్రీకృష్ణలీలు, 3న జై పాతాళ భైరవి, 4న మాయాబజార్ నాటకాల ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ నాటకాల్లో 60 మంది కళాకారులు ఉంటారని, భారీ సెట్టింగ్‌లు, ట్రిక్స్‌తో ఈ నాటకాల ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనలు సుమారు 2 గంటల నుంచి 2గంటల15నిముషాల వరకు ఉంటాయన్నారు. ప్రతీ రోజు రాత్రి 7 గంటల నుంచి నాటక ప్రదర్శన ప్రారంభమవుతుందన్నారు. ఈ ప్రదర్శనలను తిలకించి మంచి అనుభూతులు పొందాలని కొణతాల అభిమానులు కోరారు. ఈ సమావేశంలో పెంటకోట రమణబాబు, ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, కాండ్రేగుల చందు, నేమాల పూర్ణ శంకరరావు, కేఎం నాయుడు, సురబి కళాకారులు, కొణతాల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బాలికోన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్


స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు, విద్యార్థులు


అనకాపల్లి, న్యూస్‌లీడర్:

పట్టణంలోని గవరపాలెం బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్ 325వ కార్యక్రమాన్ని నరేంద్రమోదీ పిలుపుమేరకు మంగళ వారం పట్టణ బీజేపీ నాయకులు ఆధ్వర్యం లో నిర్వహించారు. ప్రతీ రోజు విద్యార్థులందరూ ఐదు నిముషాలు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఇంటిలోను, పాఠశాలలోను, వీధులలోను నిర్వహించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చ జాతీయ నాయకులు, స్వచ్ఛభారత్ మెంబరు ఆడారి కిషోర్, పట్టణ బీజేపీ అధ్యక్షులు కోలపర్తి శ్రీను, కోరిబిల్లి సోమునాయుడు, యువమోర్చ అధ్యక్షుడు కోరిబిల్లి కుమార్ రాజా, బుద్ద పాండు, కర్రి రామకృష్ణ, స్కూల్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు ఏవీ బ్రహ్మానందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మ ప్రచార రథం ప్రారంభం

అనకాపల్లి, న్యూస్‌లీడర్:

మండలంలోని సత్యనారాయణపురం కళ్యాణగిరిపై వేంచేసి ఉన్న శ్రీకనక దుర్గ ఆలయం నుంచి ధర్మ ప్రచారరథము మంగళవారం ప్రారంభించారు. శ్రీకనకదుర్గమ్మ అన్నదానం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందూ దేవాలయాలు లేని గ్రామాలలో హిందూ ధర్మ ప్రచారరథయాత్ర ద్వారా సేవలందించడానికి ఈ రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ కోరుకొండ సాంబశివరావు, ఆలయ వ్యవస్థాపకులు బోయిన నాగేశ్వరరావు, ప్రచార రథం ఛైర్మన్ శ్రీరాందాసు గోవింద, భక్త భజన బృందాల


ధర్మప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఛైర్మన్ సకల గోవింద, జి.శేషగిరిరావు, డి.శ్రీనివాస రావు, రాయవరపురెడ్డి రామచంద్రరావు, లక్కరాజు అప్పారావు, మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్కూల్ బస్ ప్రమాదంలో విద్యార్థి మృతి

కె.కోటపాడు, న్యూస్‌లీడర్ :


ప్రైవేట్ స్కూల్ బస్‌కిందపడి ఐదేళ్ళ బాలుడు మృతిచెందిన దర్ఘటనకు మండలంలో గుల్లిపల్లి గ్రామంలో జరిగింది. ఈ దుర్ఘటనకు సంబంధించిన వివరాలను కె.కోటపాడు ఎస్.ఐ. ఎస్వీరమణ విలేకరులకు తెలిపారు. గుల్లేపల్లి గ్రామానికి చెందిన చుక్క విశదీప్(5) కె.కోటపాడు శ్రీవేణు విద్యానికేతన్‌లో ఎల్కేజీ చదువుతున్నాడు. ఎప్పటిలాగే సోమ వారం సాయంత్రం విశదీప్ శ్రీవేణువిద్యానికేతన్ నుండి స్కూల్‌బస్‌లో వెళ్ళిసుమారు 5.30గంటలకు గుల్లేపల్లి గ్రామంలో ఇంటిసమీపంలో


మృతుడు చుక్క విశదీప్

దిగినప్పుడు అదే బస్ ప్రమాదానికి గురయ్యాడు. తీవ్రగాయాలపాలైన విశదీప్‌ను వెంటనే కుటుంబ సభ్యులు, ఇరుగు పొరుగు వారు కె.కోటపాడు 30పడకల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఎస్.ఐ. రమణ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. మృతుడు తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్.ఐ. చెప్పారు. విగతుడైన విశదీప్‌ను చూసిన వారందరూ కన్నీరు మున్నీరయ్యారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సబ్బవరం, న్యూస్‌లీడర్:


గండి నాయుడు (ఫైల్‌ఫొటో)

మండలంలోని జోడిగుళ్ళ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే గండి నాయుడు (22) తెల్లవారుజామున పొలం పనులు చూసుకొని జోడిగుళ్ళ వద్ద టీ త్రాగి తిరిగి పనికి వెళ్లేందుకు రోడ్డుపై ఉండగా అనకాపల్లి నుంచి పెందుర్తి వైపు వస్తున్న లారీ జోడిగుళ్ల సమీపంలో వచ్చేసరికి రోడ్డు ప్రక్కనే నిల్చున్న నాయుడిని ఢీకొట్టడంతో లారీ వెనుక చక్రాలు కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. క్రేన్ సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. ఎస్ఐ ఎన్.ప్రభాకరరెడ్డి అందించిన వివరాలు ప్రకారం మృతుడు వ్యవసాయ రైతు అని, తనకు తండ్రి సన్నిబాబు, తల్లి మహాలక్ష్మి, సోదరుడు అప్పలనాయుడులు ఉన్నారని తెలిపారు. మృతుడు మేనమామ కొల్లి గంగునాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టంకు మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించామని ఎస్ఐ తెలిపారు.


మృతుడు గండి నాయుడు

ట్రాక్టర్ బోల్తా యువకుడి మృతి


మృతి చెందిన బాలాజీ

బుచ్చెయ్యపేట,న్యూస్‌లీడర్:

మండలంలోని పెదమదీన శివారు ఉప్పరగూడెం సమీపంలో మంగళవారం ఉదయం ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. అనకాపల్లి మండలం మాకవరం గ్రామానికి చెందిన జమ్ముల శ్రీబాలాజీ (25), ఆయన సోదరుడు డ్రైవర్ జమ్ముల సూకరాజు, మట్టా బోగేష్‌లు ట్రాక్టర్‌తో డ్రిల్లింగ్ మిషన్‌ను రోలుగుంట తీసుకు వెళుతుండగా వెదుళ్లగెడ్డ దాటాక రోడ్డు మలుపులో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో బాలాజీ అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ సూకరాజు, బోగేష్‌లు ట్రాక్టర్‌పైనుండి దూకేయడంతో వారు ఈ ప్రమాదం నుండి బయట పడ్డారు. బాలాజీ మాత్రం ఈ ప్రమాదంలో మృతి చెందాడు. కొంత కాలంగా సింగపూర్‌లో వెల్డర్‌గా పనిచేస్తున్న బాలాజీ ఇటీవల తన సోదరుడి వివాహానికి వచ్చాడు. సంక్రాంతి తర్వాత మళ్లీ సింగపూర్ వెళ్లనున్నాడు. ఇంతలోనే మృత్యువు కాటేసింది. కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు చిన్నకోటి, అప్పలనర్స,ఇతర కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహానికి శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టంకి తరలించారు.